


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



జగన్ పాలనతోనే రాష్ట్రం దివాలా: కొల్లు

9



# ..బీ పాజిటివ్!

## నెగటివ్ వద్దు.. సానుకూల ఆలోచనలతో పనిచేయండి

### మంత్రులు, హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

*ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు సహేతుకం. దేశంలో రాజ్యాంగాన్నే అనేకసార్లు సవరించుకున్నాం. ప్రజలకు మంచి చేయడానికి బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి? ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదు, అనవసర ఫైళ్లు సృష్టించే విధానం మారాలన్నది నా అభిమతం. ప్రతి శాఖ ఎలాంటి పనితనం చూపిస్తుందో నాదగ్గర రికార్డులున్నాయి. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. పాలన సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోండి. సమర్ధ పాలనకు అడ్డుపడే అనవసర నిబంధనలు పక్కనపెట్టండి. శాఖల్లో పూర్తిస్థాయి మార్పులు ఆశిస్తున్నా. టెక్నాలజీ, డేటా లేక్ ద్వారా మరింత సమర్థ పాలన అందించాలి. అధికారులకు ప్రతికూల ఆలోచనలు ఉండకూడదు. ప్రజల మంచికోరి ప్రభుత్వం ఒక ఆదేశమిస్తే.. సానుకూలంగా దాన్ని అమలు చేయాలి. ప్రతి శాఖలో ఆడిటింగ్ జరగాలి. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ... విజన్‌తో ప్రతి అధికారి పని చేయాలన్నదే ముఖ్యమంత్రిగా మీనుంచి నేను కోరుకునేది.*

**- సీఎం చంద్రబాబు నాయుడు**

2



### జనామోద పాలనివ్వాలి

- అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకుందాం
- మాటిచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం
- వినూత్న ఆలోచనలతో ప్రజలకు సేవలు...
- చాలా శాఖలు ఓకే... ఇంకొన్ని గేరప్ కావాలి
- రాష్ట్రం అప్పులన్నీ రీ-షెడ్యూల్ చేస్తున్నాం
- బ్రాండ్ తిరిగి తెచ్చాం... పెట్టుబడులు వచ్చాయి
- సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు

2

### వ్యవసాయ యాంత్రీకరణకు ఎక్విప్‌మెంట్ బ్యాంకు

- వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలు
- హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానం
- పత్తి కొనుగోలులో సీసీఐపై సీఎం అసహనం
- ఉద్యాన పంటల కొనుగోలుదారులతో త్వరలో సమావేశం
- ధాన్యం, పత్తి, మిరప కొనుగోలు సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

4

### ప్రమోషన్ల ఆనందం సేవల్లో కనిపించాలి

- ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
- పీఆర్ ఉద్యోగులతో భేటీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

10





### ల్యాండ్ పూలింగ్‌కు రైతుల సానుకూలం

- ముందుగానే భూమి పత్రాలు ఇస్తున్నారు
- గతంలో ఎదురైన ఇబ్బందులు లేకుండా చూస్తాం: నారాయణ

12

### అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్లతో సెల్‌ఫోన్లు

- ఐసీడీఎస్‌కు రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం
- స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

9





### త్వరితగతిన పర్యాటక ప్రాజెక్టులు గ్రౌండింగ్

- ప్రభుత్వం తరపున సహకారం అందిస్తాం: మంత్రి కందుల
- ఎంవోయూలు కుదుర్చుకున్న వారితో భేటీ

10

# ఏఐ విప్లవంలో అగ్రపథాన ఏపీ



- ప్రతి కుటుంబంలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలనేది సీఎం విజన్
- ఏపీలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థ నాయకత్వముంది
- మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన
- శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి లోకేష్

4

అమెరికా, కెనడా దేశాల్లో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ పెట్టుబడుల పర్యటన కొనసాగుతోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో సమావేశమైన లోకేష్.. ఏపీలో ఆవిష్కరిస్తున్న డ్రోన్ సిటీలోకీ గూగుల్ అడుగుపెట్టాలని, అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం ఇంటెల్ ఐటీ సీటీవో శేష కృష్ణపురతోనూ మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఇంటెల్ ఏటీఎంపీ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఎన్ విడియా ప్రతినిధి రాజ్‌మీర్ పురితో సమావేశమైన లోకేష్.. స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్ట్‌తో ఏపీకి రావాలని కోరారు. అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో భేటీలో.. ఏపీలో అడోబ్ జీసీసీ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. జూమ్ ప్రెసిడెంట్ శంకరలింగంతో సమావేశమై -జూమ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటును కోరారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా ప్రెసిడెంట్ గోల్డీ హైదర్‌తో టొరంటోలో మర్యాదపూర్వకంగా భేటీ అయిన లోకేష్.. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. ఫెయిర్ ఫాక్స్ ఫైనాన్సియల్ హోల్డింగ్స్ లిమిటెడ్ సీఈవో ప్రేమ్ వాత్సాతో సమావేశమైన సందర్భంలో.. కుప్పంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని వేగంగా పూర్తిచేసేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలోని టూరిజం, హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడులకు ఆహ్వానించారు. ఓపెన్ టెక్స్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాన్ రాడ్కోతో సమావేశంలో.. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌వంటి భవిష్యత్ సాంకేతికత రంగాల్లో దూసుకుపోతున్న ఏపీకి పెట్టుబడులతో రావాలని ఆహ్వానించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధుల నుంచి హామీ తీసుకోవడంలో విజయం సాధించారు. అనంతరం -ఏఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో 'ఏఐ విప్లవంలో అగ్రపథాన ఏపీ' ఉండబోతోన్న విషయాన్ని లోకేష్ విశ్వసనీయంగా ప్రకటించారు.

పూర్తి కథనాలు లోపలి పేజీలలో..



చైతన్యరథం

# ప్రజలు మెచ్చే పాలనివ్వాలి

- అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకుందాం
- మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం
- వినూత్న ఆలోచనలతో ప్రజలకు సేవలు... అభివృద్ధి పనులు
- చాలా శాఖలు గాడిన పడ్డాయి... ఇంకొన్ని గేరప్ కావాలి
- రాష్ట్రానికున్న అప్పులన్నింటినీ రీ-షెడ్యూల్ చేస్తున్నాం
- ఏపీ బ్రాండ్ తిరిగి తెచ్చాం... పెట్టుబడులు వచ్చాయి
- మంత్రులు, కార్యదర్శులు, హెచ్వోడీలతో సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రజలు మెచ్చే పాలన అందించే దిశగా ప్రతి విభాగం, ప్రతి అధికారి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించుకోవాలని సూచించారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీల కాన్ఫరెన్సు జరిగింది. సమావేశానికి మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులు హాజరయ్యారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. అలాగే మూడు, నాలుగు త్రైమాసికాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా డ్రివెన్ గవర్నెన్స్ అంశాలపై సూచనలు చేశారు. దీంతోపాటు సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్సు, ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజలనుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారంపై హెచ్ఓడీలకు సీఎం సూచనలు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ఫలితాలపై సమావేశంలో చర్చించారు. సమీక్షలో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ.. '18 నెలల పాలను సమీక్షించుకుని, ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి చర్చించకుని, ఆ దిశగా అందరూ పని చేయాలి. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. ప్రజలు మెచ్చే పాలన అందించాలి. ఫైళ్లు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారంతో డేటా లేక్ వ్యవస్థ సిద్ధమైంది. ఈ సమాచారంతో ఇకపై డేటా డ్రివెన్ గవర్నెన్స్ దిశగా అందరూ పనిచేయాలి. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపీ అడుగులు వేస్తోంది. అందుకే పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. విశాఖలో 1 గిగా వాట్ సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ప్రధానిని మైక్రో సాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కలిశారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమని చెప్పారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చు. ప్రజల అవసరాల కోసం రాజ్యాంగాన్నే చాలాసార్లు సవరణలు చేశారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ ఆఫీసులకు వచ్చే పరిస్థితి ఉండకూడదు. ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరే పరిస్థితి రావాలి. గత పాలకులు పూర్తిగా కేంద్ర ప్రాయోజిత పథకాలను అస్తవ్యస్తం చేశారు. గత ప్రభుత్వం అవలంభించిన విధానాలతో కేంద్ర ప్రభుత్వం ఏకంగా నిబంధనలే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. వీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలి. గత పాలకుల నిర్వాకం వల్ల ఏపీ బ్రాండ్ దెబ్బతింది. దానివల్ల అభివృద్ధి ఆగిపోయింది. ఆదాయం తగ్గింది. క్రెడిట్ రేటింగ్ తగ్గిపోవటం వల్ల వడ్డీల భారం పెరిగింది. ఇప్పుడున్న అప్పును, వడ్డీలను రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి. అన్ని ప్రభుత్వ శాఖలూ, విభాగాలు ఆడిట్ పరిధిలోకి రావాల్సిందే. ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి సుపరిపాలన, అభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ హామీ ఇచ్చాం. ఆ దిశగా పాలన సాగేలా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ పని చేయాలి" అని సీఎం స్పష్టం చేశారు.

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం

'స్వర్ణాంధ్ర విజన్ యూనిట్లను రేషనలైజ్ చేసి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో అవసరమైనట్టుగా విధులు చేపట్టేలా మార్చుకుందాం. ప్రతీ ప్రభుత్వ శాఖ ఓ మంచి ఫలితాల కోసమే పనిచేస్తోంది. ఆ ప్రయోజనాలు ప్రజలకు తెలియాలి. విద్య, విద్యుత్, నీటి భద్రత, వ్యవసాయం, వైద్యం సహా వివిధ శాఖల్లో సంస్కరణలు అమలు చేస్తున్నాం. ప్రజలపై భారం పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే... సంస్కరణల ద్వారా ప్రజలకు మేలు జరిగేలా చూస్తున్నాం. పీపీపీఎలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్‌లో యూనిట్ విద్యుత్‌ను రూ.5.19 చొప్పున కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు దానిని రూ.4.92కు తగ్గించాం. మొత్తంగా రూ.9 వేల కోట్లమేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చింది. కానీ దీనివల్ల ప్రజలపై భారం పడుతుంది. అందువల్ల ఈఆర్సీ సూచనల అమల ఆలోచన చేయడం లేదు. ప్రజలపై భారం వేయకూడదని నిర్ణయించాం. విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లల్లో విద్యుత్ కొనుగోలు ధరను రూ.4కు తగ్గించేలా కృషి చేస్తున్నాం. అందరం కలిసి సూపర్ సిక్సను సూపర్ హిట్ చేశాం. ఒక్క పెన్షన్లలోనే ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లకు పైగా పేదలకు పంపిణీ చేశాం. ఏపీ బ్రాండ్ అనేది చాలా స్ట్రాంగ్ బ్రాండ్. గత పాలకులవల్ల ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ బ్రాండ్ తిరిగి తీసుకురాగలిగాం. విశాఖ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. మన యువతకు ఉద్యోగాలు కూడా వస్తాయి. ఎప్పటికప్పుడు ఎస్ఐపీబీలు పెట్టుకుని పెట్టుబడులకు ఆమోదం తెలుపుతున్నాం. మొదటి త్రైమాసికంలో 12.02 శాతం గ్రోత్ రేట్ వచ్చింది. రెండో త్రైమాసికంలో 11.28 శాతం వృద్ధి నమోదైంది. 8.7 శాతం జాతీయ సగటుకంటే ఎక్కువ ప్రగతి సాధించగలిగాం. ఇక భవిష్యత్ కాలానికి 17.11 శాతం లక్ష్యంగా పెట్టుకున్నాం. నీటి భద్రత విషయంలో ముందు చూపుతో పని చేశాం. సాగు నీటి ప్రాజెక్టుల్లో 944 టీఎంసీ నిల్వ చేసుకున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## అధికారుల ఆలోచనా విధానం మారాలి

"ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచన చేసి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా... అభివృద్ధి పనులు ఆగకుండా చూడాలి. ఈ విధంగా చేయాలంటే అధికారులు వినూత్నంగా ఆలోచన చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాన్ని జోన్లుగా, రీజియన్లుగా, కారిడార్లుగా, క్లస్టర్లుగా హబ్‌లుగా విభజించుకుని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. అన్ని శాఖలు, అన్ని ప్రభుత్వ సేవల్లో ప్రజల్లో సంతృప్తస్థాయిని నమోదు చేస్తున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో చక్కగా వ్యవహరించాలి. టీటీడీ పనితీరు మెరుగవుతోంది. కానీ దేవదాయ శాఖ పని తీరు మెరుగు పడడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలి. జనవరి 15నాటికి అన్ని సేవలూ ఆన్ లైన్లో సేవలందించే పరిస్థితి రావాలి" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## రాజ్యాంగాన్నే సవరించారు...
## బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి?


- ఫైళ్ల క్లియరెన్స్ మరింత వేగవంతం
- అనవసర ఫైళ్లు సృష్టించే విధానం పోవాలి
- 18 నెలల పాలనపై సమీక్షించుకుందాం
- భవిష్యత్‌పై లక్ష్యాలు నిర్దేశించుకుందాం..
- మంత్రులు, హెచ్ఓడీలు, సెక్రటరీలతో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): మంత్రులు, హెచ్‌వోడీలు, కార్యదర్శులతో బుధవారం సచివాలయంలో నిర్వహించిన సదస్సులో సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "దేశంలో రాజ్యాంగాన్నే అనేకసార్లు సవరించుకున్నాం. ప్రజలకు మంచి చేయడానికి బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి?" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదని... అనవసర ఫైళ్లు సృష్టించే విధానం మారాలని స్పష్టం చేశారు. దీనికోసం అవసరమైతే బిజినెస్ రూల్స్‌ను మార్చాలని సీఎం అన్నారు. పాలనను సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని... దీని కోసం అధికారులు అనవసరంగా ఉన్న నిబంధనలను తొలగించాలన్నారు. శాఖల్లో పూర్తిస్థాయి మార్పులు తీసుకురావాలని.. టెక్నాలజీ, డేటాలేక్ ద్వారా మరింత సమర్థంగా పాలన అందించాలన్నారు. ప్రతి శాఖలో ఆడిటింగ్ జరగాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారి, ప్రతిశాఖ పనితీరు ఏవిధంగా ఉందో ప్రభుత్వం వద్ద పూర్తిస్థాయిలో సమాచారం అందుబాటులో ఉందని... దీన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ... విజన్‌తో ప్రతి అధికారి పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# బీ పాజిటివ్!

- నెగటివ్ వద్దు.. సానుకూల ఆలోచనలతో పనిచేయాలి
- ప్రభుత్వ ఆదేశాలు ఎలా అమలు చేయాలో చూడాలి
- పని, ఫలితమే కాదు... అధికారుల వ్యవహార శైలీ బాగుండాలి
- హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): హెచ్‌వోడీలు, కార్యదర్శుల సదస్సులో వారిలో చైతన్యం నింపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. అధికారులకు ప్రతికూల ఆలోచనలు కూడదన్నారు. ఏ పనిచెప్పినా, ఏ కార్యక్రమం తలపెట్టినా కొందరు ప్రతికూల ఆలోచనలు చేస్తున్నారని, ఎలా ఆ పనిచేయకుండా ఉండాలి? అనే విధంగా కొంతమంది ఆలోచిస్తున్నారని చంద్రబాబు అంటూ.. అలాంటి పద్ధతిని విడనాడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒక కార్యక్రమం తలపెట్టినా, ఒక ఆదేశం ఇచ్చినా సానుకూలంగా తీసుకుని దాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వంలో ఏ స్థాయిలో అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలని.. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని హితవు పలికారు. "చాలామంది అధికారులు ఎంతో అద్భుతంగా పనిచేస్తారు. మంచి ఫలితాలు చూపిస్తారు. అయితే వారి వ్యవహార శైలి, అనుసరించే విధానం కూడా బాగుండాలి. ప్రజలు, అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఎంత మంచి ఫలితం సాధించినా... ఆ అధికారి ప్రవర్తన కూడా ముఖ్యమే" అని సీఎం అన్నారు. "ప్రభుత్వంలో అనేక శాఖల్లో 18 నెలల్లో చాలా మార్పులు తెచ్చాం. అయితే దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా




మార్పులు రావాల్సి ఉంది. ఈ రెండు శాఖలు ఇంకా పికప్ అవ్వాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత తిరుమల శ్రీవారి ఆలయంలో అనేక మార్పులు తెచ్చాం. ఆ తరహా మార్పులు దేవాదాయ శాఖలోని ప్రతి దేవాలయంలో రావాలి. ప్రభుత్వ శాఖల్లో ప్రతి సేవ ఆన్‌లైన్‌లో పొందే పరిస్థితి రావాలి. అన్ని సేవలు ఆన్‌లైన్‌లోకి రావడానికి జనవరి 15 డెడ్ లైన్. దానికి అవసరమైన కసరత్తు పూర్తిచేసి.. ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంచాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం




- అప్పులు రీ-షెడ్యూలైతే వడ్డీ భారం తగ్గుతుంది...
- ఏడాదికి రూ.7 వేల కోట్లు ఆదా చేయొచ్చు
- కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి... యూసీలు ఇవ్వండి
- మంత్రులు, అధికారులు ఫైళ్లను పెండింగులో పెట్టొద్దు
- పనితీరు మెరుగు పరుచుకోవాలంటూ సీఎం దిశా నిర్దేశం
- వివిధ శాఖలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాలవల్ల ప్రజాధనం దుర్వినియోగమవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీ-షెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈమేరకు సీఎం వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "గత పాలకుల నిర్లక్ష్యంతో సగటున 12శాతంమేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చినాటికి రూ.1000 కోట్లమేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పొరేషన్లు వివిధ బ్యాంకులనుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈమేరకు ఆదా అయింది. హెచ్ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజాధనం వృధా కాకుండా నిలువరించే అవకాశముంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్లమేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటంవల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పని చేయాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్‌తోపాటు ఆఫీసర్ల వ్యవహారశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజలనుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పనిచేస్తుందని ప్రజలే చెప్పేస్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

"ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాలవల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసులవిషయంలో ప్రణాళికలు చేయండి. ఇ-ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### నిధులను ఖర్చు పెట్టండి... యూసీలివ్వండి

"డిసెంబర్ నెలాఖరులోగా ఖర్చు పెట్టాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ఇప్పటికీ ఖర్చు పెట్టకుండా వివిధ శాఖలు జాప్యం చేస్తున్నాయి. ఇవి సుమారుగా రూ. 1171 కోట్లు ఉంటాయి. ఈ నిధులను డిసెంబరు 20లోగా ఖర్చు చేయాలి. వాటికి యుటిలైజేషన్ సర్టిఫికెట్లనూ కేంద్రానికి పంపాలి. ఈ ఏడాది మరిన్ని ప్రాజెక్టుల ద్వారా అదనపు నిధులు వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది. కేంద్రం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా తక్షణం సద్వినియోగం చేసుకోవాల్సిందే. మంత్రులు ఈ విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. ఈ మేరకు వారి వారి కార్యదర్శుల్ని గైడ్ చేయాలి. ఫైనాన్స్ విభాగం, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్లు ఈ అంశంలో బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలు చేసిన ఖర్చులపై కూడా విశ్లేషణ చేసి వారిని బాధ్యులను చేస్తాం. కేంద్ర ప్రాయోజిత పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖలూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. 2026 మార్చి నాటికల్లా ప్రతీ విభాగం ఆడిట్ పరిధిలోకి రావాలి. ప్రభుత్వ శాఖలు చేసిన వ్యయాన్ని కాగ్‌కు పూర్తిస్థాయిలో వివరించండి. అప్పుడే పారదర్శకంగా నివేదిక ఉంటుంది. తద్వారా క్రెడిబిలిటీ వస్తుంది. రోజుల తరబడి మంత్రులవద్ద ఫైళ్లు ఉండేందుకు వీల్లేదు. వాటిని వేగంగా పరిష్కరించాల్సిందే. ప్రతీ శాఖ మంత్రి, కార్యదర్శులు ఫైళ్ల క్లియరెన్సును సీరియస్సుగా తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

### పనితీరు పెరగాలి... ఫిర్యాదులు తగ్గాలి


"సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రతీ మూడు నెలలకు ఓసారి సమీక్ష చేస్తాం. రైతులు, పంటల ధరలు, రహదారులు, ఉద్యోగాలకల్పన, తాగునీరు, ధరల పెరుగుదల లాంటి అంశాల్లో మెరుగ్గా స్పందించాలి. వేసవిలో తాగునీటి సరఫరా విషయంలో ఇప్పటి నుంచే ప్రభుత్వ శాఖలు సిద్ధం కావాలి. సుపరిపాలనకు అనుగుణంగా బిజినెస్ రూల్స్ సవరించాలి. ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలను విశ్లేషించి వ్యవస్థలో లోపాలను సవరించుకోవాలి. ప్రతి ఒక్క అర్హుడికీ సంక్షేమ పథకాల ప్రయోజనం కలిగేలా కార్యాచరణ చేపట్టాలి. ఫిర్యాదులు తగ్గాలి... అప్పుడే ఆయా శాఖల పనితీరు మెరుగైనట్టుగా భావిస్తాం. రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖల్లో పెద్ద ఎత్తున గ్రీవెన్సులు వస్తున్నాయి. ప్రజాఫిర్యాదులు వెంటనే పరిష్కారం కావాలి. క్షేత్రస్థాయిలో సుపరిపాలన ప్రజలకు చేరేలా అంతా కలిసి పనిచేయాలి. ప్రభుత్వం అందించే పౌర సేవలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తున్నాం. రియల్ టైమ్ లోనే పరిష్కారాలు అందించేలా చర్యలు చేపట్టాలి. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గిరిజన పాఠశాలల్లో ముస్తాబు అనే ఓ చిన్న కార్యక్రమం చేపట్టి విద్యార్థుల్లో మార్పు తెచ్చారు. ఓ చిరు ప్రయత్నం విద్యార్థుల్లో మంచి మార్పు తీసుకువచ్చింది. ఇలాంటి మంచి కార్యక్రమాలను రాష్ట్రం మొత్తం అమలు చేయాలి" అని సీఎం చంద్రబాబు వివరించారు.

---

## రామచంద్రపురం రెవిన్యూ డివిజన్
# యధాతధంగా కొనసాగుతుంది

- మంత్రి సుభాష్‌కు సీఎం చంద్రబాబు హామీ
- ప్రజలు ఆందోళన చెందవద్దన్న మంత్రి సుభాష్

అమరావతి (చైతన్య రథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ఆఫీస్) ఎట్టి పరిస్థితిలో యథాతథంగా రామచంద్రపురం కేంద్రంగా కొనసాగుతుందని సీఎం చంద్రబాబు కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు హామీ ఇచ్చారు. బుధవారం అమరావతిలో సీఎం చంద్రబాబుతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గ పరిస్థితిని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాలు అక్కడే కొనసాగుతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని, యధావిధిగా అక్కడే పరిపాలన కొనసాగుతుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. అనంతరం రైతాంగం సమస్యలపై మాట్లాడుతూ రైతుల అభీష్టంమేరకు ధాన్యం సేకరణ, కొనుగోలు 50 కిలోమీటర్ల వరకూ అవకాశం



కల్పించామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు రైస్ మిల్లర్లు అందరికీ అధికార యంత్రాంగం ద్వారా తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

---

## 87వ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్
# పోస్టర్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
### పోటీల ప్రారంభోత్సవానికి సీఎంను ఆహ్వానించిన క్రీడామంత్రి, శాప్ ఛైర్మన్

అమరావతి(చైతన్యరథం): యోనెక్స్-సన్‌రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025 పోస్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈనెల 24నుంచి 28వరకు విజయవాడలో జరిగేఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవకార్యక్రమానికి ముఖ్యమంత్రిని రాష్ట్ర క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోస్టర్ సీఎం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్ విజయ వంతంగా నిర్వహించేందుకు క్రీడా శాఖ, మున్సిపాలిటీ, శాప్ విభాగాలు ఏర్పాట్లు చేస్తున్నాయని సీఎంకు వివరించారు. ఏపీలో పదేళ్ల తర్వాత మళ్లీ ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు సంబంధిం చిన పాల్గొనే జాతీయ స్థాయి క్రీడాకారుల వివరాలు, నిర్వహణకు చేపట్టిన చర్యలను సీఎంకు తెలిపారు. ఈ టోర్నమెంటను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సీఎం సూచించారు. సీఎంను కలిసిన వారిలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ అంకమ్మ చౌదరి ఉన్నారు.



చైతన్యరథం

## వ్యవసాయ యాంత్రీకరణకు

# అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్



- సాగువ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలు
- హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానం
- పత్తి కొనుగోలులో ఇబ్బందులపై సీసీఐపై సీఎం అసహనం
- ఉద్యాన పంటల కొనుగోలుదారులతో త్వరలో సమావేశం
- ధాన్యం, పత్తి, మిరప కొనుగోలు సమీక్షించిన ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్య రథం): వ్యవసాయానికి అవసరమైన ఆధునిక సాగు యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సాగు వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖకు సీఎం దిశానిర్దేశం చేశారు. బుధవారం సచివాలయంలో ధాన్యం, పత్తి, మిర్చి సహా వివిధ వాణిజ్య పంటల కొనుగోళ్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. శాస్త్రీయ విధానంలో పంటల సాగు ప్రణాళిక, వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించాలని తద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా వెబ్ సైట్‌ను ప్రారంభించి పరికరాల వివరాలు తెలిపేలా సమాచారం ఉంచాలన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతోపాటు వివిధ పంటల కొనుగోళ్లు, మార్కెటింగ్‌పై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు, వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టిపెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని.. 7.39 కోట్ల గోనె సంచులు కూడా రైతులకు అందుబాటులో ఉంచినట్టు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రూ.4,085 కోట్ల మేర రైతులకు చెల్లింపులు చేసినట్టు సీఎంకు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 32 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగినట్టు తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎన్డీఏ ప్రజాప్రతినిధులు అంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. రబీ సీజన్ లో ప్రజలు తినే వెరైటీ వరి సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రాగులు, జొన్న, సజ్జ లాంటి చిరు ధాన్యాల పంటలను సేకరించి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు.

### పత్తి కొనుగోలుపై కేంద్రానికి లేఖ

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన స్లాట్లు కేటాయింపు, ఇతర సాంకేతిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లలో సమస్యల్ని సృష్టించొద్దని సీసీఐకి సూచించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మిర్చి లాంటి పంటలకు మార్కెట్ కల్పించే విషయంలో వివిధ విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. సాగులో శాస్త్రీయ విధానాలు అవలంబించటం ద్వారా నాణ్యమైన పంట రైతులకు అందివస్తుందని వీటిపై వారికి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సుబాబుల్ సాగైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌కు అనుగుణంగా సుబాబుల్ రైతులకు ధర దక్కేలా చూడాలని సీఎం సూచనలు జారీ చేశారు. అరటి, నిమ్మ లాంటి ఉద్యాన పంటలకు సంబంధించి కొనుగోలు దారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.

### ధరలు పడిపోకుండా హార్వెస్టింగ్ రేషనలైజేషన్

కనీస మద్దతు ధర దక్కేలా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానాన్ని పాటించాలని.. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు రవాణా ఖర్చులు తగ్గించి అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను అనుసంధానించాలని సీఎం సూచించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో పండే పంటలకు సంబంధించి ప్రొడక్ట్ క్లస్టర్ల ద్వారా పంట ఉత్పత్తి, మార్కెటింగ్ లను సమన్వయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలుచేసిన ఉల్లి పంటకు నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఏఐ విప్లవంలో అగ్రపథాన ఏపీ

- ప్రతి కుటుంబంలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలనేది సీఎం విజన్
- ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే..
- ఏపీలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థ నాయకత్వముంది
- మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన
- శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి లోకేష్



శాన్ ఫ్రాన్సిస్కో (చైతన్య రథం): దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలుపుతామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఏఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై (Aligning skills, Trust and Sectoral Transformation in the AI Era) శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. "దేశంలోనే యువ రాష్ట్రాలలో ఏపీ ఒకటి. ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉంది. భవిష్యత్‌లో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానంలో ముందుకెళ్తున్నాం. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సీబీజీ, ఓట్స్, ఆక్వా, ఏఐవంటి దాదాపు 20 రంగాలను గుర్తించాం. ఆయా రంగాలను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తాం. కియా గ్లోబల్ ఉత్పత్తిలో 9 శాతం ఏపీనుంచే వస్తోంది. దేశంలో తయారయ్యే ఏసీల్లో 50 శాతం ఏపీనుంచే తయారవుతున్నాయి. వచ్చే 24 నెలల్లో దీనిని 70శాతానికి తీసుకెళ్తాం" అని పేర్కొన్నారు.

### పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీ

"పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీ నిలుస్తుంది. ఆయా రంగాల్లో ఏపీ నెం.1 లేదా 2వ స్థానంలో ఉండేలా కృషిచేస్తున్నాం. ఏపీలోనే ఎందుకు పెట్టుబడులు పెట్టాలనే వారికి మూడు కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థ నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుభవం కలిగిన నాయకుడు. ఆయనకు సుస్థిర ట్రాక్ రికార్డ్ ఉంది. ఏపీలో ఎన్నికైన ఎమ్మెల్యేల్లో 50శాతంమంది మొదటిసారి గెలిచినవారున్నారు. 25మంది మంత్రుల్లో 17మంది మొదటిసారి మంత్రులు. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఇతర రాష్ట్రాలు ఇవ్వలేని వేగాన్ని నిరంతరంగా మేం అందిస్తాం. ఒక్కసారి మాతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. ప్రతి ఎంవోయూను ట్రాక్ చేస్తాం. నిశితంగా పర్యవేక్షిస్తాం. ఒక నిర్థిష్టస్థాయికంటే ఎక్కువ పెట్టుబడి ఉంటే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఫాలో అప్ చేస్తాం. దాదాపు 30 వాట్సాప్ గ్రూప్‌ల్లో నేను ఉన్నాను" అని మంత్రి లోకేష్ వివరించారు.

### మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

"ఆదిత్య మిట్టల్‌తో నా మొదటి జూమ్ కాల్‌నుంచి 16 నెలల్లోనే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ గ్రౌండ్ బ్రేక్ అవుతోంది. పర్యావరణ అనుమతులు, హియరింగ్స్, భూమి కేటాయింపు, ఆర్ అండ్ ఆర్ అన్నీ పూర్తయ్యాయి. గూగుల్‌తో మా సంభాషణ 13 నెలల్లోనే ముగిసింది. వచ్చే ఏడాది మార్చిలో గూగుల్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. ఈనెల 12న కాగ్నిజెంట్‌కు భూమిపూజ చేస్తున్నాం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాం" అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### ఏఐ విప్లవంలో అగ్రపథాన ఏపీని నిలుపుతాం

"ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే. ఇవాళ గూగుల్ లీడర్ షిప్‌తో రెండు గంటలపాటు చర్చించాం. ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడుండాలనేది సీఎం చంద్రబాబునాయుడి విజన్. విద్య, ఆరోగ్యం.. ఏ రంగమైనా ప్రతి కుటుంబం ఏఐ ఆధారిత యూజ్ కేస్ సృష్టించాలి. ఏపీలో కాన్వర్సేషనల్ ఏఐ ద్వారా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నాం. ఏసీ రిపేర్ టెక్నీషియన్ నుంచి ఏఐ ఇంజనీర్ వరకు స్కిల్ అసెస్ చేస్తాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వివరించారు.

సమావేశంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఏఐ డేటా, ఇన్నోవేషన్ హెడ్ ఆండ్రీ డూయెట్, ఫ్యూజన్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్ డేవిడ్ గెర్‌స్టర్, బెంజిమిన్ లార్సన్ (ఇనీషియేటివ్ లీడ్, ఏఐ సిస్టమ్స్ అండ్ సేఫ్టీ, సెంటర్ ఫర్ ఏఐ ఎక్స్ లెన్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం), పీటర్ లీరో-మునోజ్ (ఎస్ వీపీ ఫర్ టెక్ ఇన్నోవేషన్ అండ్ పాలసీ, బే ఏరియా కౌన్సిల్), లూకే కోవాల్స్కి (ఎస్ వీపీ కార్పోరేట్ ఆర్కిటెక్చర్, ఒరాకిల్), మాక్స్ లోబో (సీఈవో, ఆస్క్ మీడియా), విశాల్ మిశ్రా (జనరల్ పార్టనర్, క్లియన్ స్టోన్ వెంచర్స్), సీన్ రాండాల్ఫ్ (సీనియర్ డైరెక్టర్, బే ఏరియా కౌన్సిల్ ఎకనమిక్ ఇన్ స్టిట్యూట్), వివేక్ వాద్వా (సీఈవో, వియోనిక్స్ బయోసైన్సెస్), సోంగీ యూన్ (మేనేజింగ్ పార్టనర్, ప్రిన్సిపల్ వెంచర్ పార్టనర్స్) తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి గాయని సాధ్యకు

# సీఎం చంద్రబాబు ప్రశంస

- 22 ప్రదర్శనల్లో 22 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు దక్కించుకున్న సాధ్య
- హార్వార్డ్‌వంటి ప్రతిష్టాత్మక యూనివర్శిటీల్లో ప్రదర్శనలు
- గుంటూరు జిల్లాకు చెందిన సాధ్య మరిన్ని విజయాలు సాధించాలన్న సీఎం



అమరావతి (చైతన్య రథం): చిన్నతనంలోనే అంతర్జాతీయ వేదికలపై శ్రావ్యంగా పాటలు పాడుతూ పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న గాయని సాధ్యను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. బుధవారం చిన్నారి సాధ్య, ఆమె తల్లిదండ్రులు స్వైరా, సిరి కృష్ణ సీఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు. చిన్నారి గాయని సాధ్య వివిధ దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి ప్రతిష్టాత్మక అవార్డులు దక్కించుకుందని ఆమె తల్లిదండ్రులు సీఎంకు వివరించారు. సోలో ప్రదర్శనలలో సాధ్య విజయాలు సాధించిందని.. యార్క్ యూనివర్సిటీ, హార్వర్డ్ యూనివర్సిటీ, శాన్‌ఫ్రాన్సిస్కో ఓపెరా హౌస్‌వంటి పలు అంతర్జాతీయ వేదికలపై ఆమె ఏడుసార్లు ప్రథమ స్థానం, ఏడుసార్లు ద్వితీయ స్థానం, రెండుసార్లు తృతీయ స్థానాల్లో విజయం సాధించిందని సీఎంకు తెలిపారు. వీటితోపాటు మూడు గౌరవప్రదమైన బహుమతులు, మూడు ప్రత్యేక బహుమతులు కూడా సొంతం చేసుకుందని చెప్పారు. ఇప్పటివరకు మొత్తం 22 ప్రదేశాల్లో 22 ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ పాటల పోటీల్లో పాల్గొందని... ప్రతిచోటా అవార్డులు సొంతం చేసుకుందని వివరించారు. అలాగే యూరో ఎలైట్ ఇంటర్నేషనల్ మ్యూజిక్ కాంపిటీషన్, కెనడియన్ ఇంటర్నేషనల్ మ్యూజిక్ కాంపిటీషన్, రాయల్ మాస్ ఇంటర్నేషనల్ మ్యూజిక్ కాంపిటీషన్‌వంటి అగ్రశ్రేణి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని సాధ్య తన ప్రతిభను చాటుకుందని సీఎం దృష్టికి ఆమె తల్లిదండ్రులు తీసుకెళ్లారు. చిన్నారి సాధ్యను సంగీతంలో రాణించేలా ప్రోత్సహిస్తున్న ఆమె తల్లిదండ్రులను సీఎం అభినందించారు. కాకుమాను మండలం కొండపాటూరుకు చెందిన కాటూరు మెడికల్ కాలేజీకి, హాస్పటల్ అధినేత మనుమరాలైన సాధ్య మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



## మర్యాదపూర్వకంగా..

అమరావతి సచివాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని గౌరవపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు. రవాణా వ్యవస్థ అభివృద్ధి, సేవల మెరుగుదల, యువతకు అవకాశాల విస్తరణపై సీఎం ప్రత్యేక మద్దతు అందిస్తున్నందుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రివెంట శాప్ చైర్మన్ రవినాయుడు ఉన్నారు.

# ఏపీలో ఇంటెల్ ఏటీఎంపీ

- యూనిట్ ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉంది
- అమరావతిలో ఏఐ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు పరిశీలించండి
- ఇంటెల్ ఐటీ సీటీవో శేష కృష్ణపురకు మంత్రి లోకేష్ ప్రతిపాదన



శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ, చైతన్య రథం): ఇంటెల్ సంస్థ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ శాంటాక్లారాలోని కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సెమీకండక్టర్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ పరిశ్రమ ఏర్పాటుకు బలమైన ఎకో సిస్టమ్ కలిగి ఉంది. విశాఖపట్నం –చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ) పరిధిలో ఈ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలతోపాటు మాకు బలమైన రాజకీయ సంకల్పం ఉంది. ఇది సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ తయారీకి అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. ఇంటెల్ సాంకేతిక నైపుణ్యం, గ్లోబల్ ప్రభావం మా రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ (ఏటీఎంపీ) యూనిట్‌ను ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించండి. ఇంటెల్ స్థాపనతో యాన్సిలరీ సప్లయర్స్, కాంపోనెంట్ తయారీ సంస్థలు రాష్ట్రంలో ఆకర్షితమవుతాయి" అని ప్రతిపాదించారు.

"ఆంధ్రప్రదేశ్ నెక్స్ట్ జెన్ టెక్నాలజీ నాయకత్వం సాధించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఇంటెల్ ఏఐ హార్డ్ వేర్ (ఉదా: హబానా ల్యాబ్స్, గౌడి యాక్సిలేటర్స్), హెచ్‌పీసీ, ఎడ్జ్ కంప్యూటింగ్ రంగాల్లో ప్రపంచ ప్రఖ్యాత సంస్థ. "ఇంటెల్ – అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్"ను శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. ఇంటెల్ ఆధారిత హెచ్‌పీసీ క్లస్టర్లు ఏర్పాటు చేసి విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రభుత్వం చేపట్టే ఆరోగ్య, వ్యవసాయం, వాతావరణ నమూనా పరిశోధనలకు మద్దతు ఇవ్వండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కృషిచేస్తున్న నేపథ్యంలో ఇంటెల్ భవిష్యత్ నైపుణ్య వర్క్ ఫోర్స్ అవసరాన్ని తీర్చేందుకు ప్రపంచ ప్రసిద్ధ శిక్షణ కార్యక్రమాలను చేపట్టండి. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ పాఠ్యప్రణాళికలో ఇంటెల్ శిక్షణా కార్యక్రమాలు (ఉదా: ఇంటెల్ డిజిటల్ రెడీనెస్, ఏఐ ఫర్ యూత్) చేర్చే అంశాన్ని పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్‌లోని వర్శిటీల్లో "ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్" స్థాపించి... వీఎల్ఎస్ఐ డిజైన్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ మూలాలు, ఏఐ, రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించండి. ఆర్ అండ్ డి సంస్కృతిని పెంపొందించడానికి, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లను సంయుక్తంగా నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయండి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. (సెమీ కండక్టర్స్ చిప్, జిపియు, సిపియు డిజైనింగ్, మ్యాన్యుఫ్యాక్చరింగ్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంటెల్ సంస్థ... 180 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగి ఉంది.)




# డ్రోన్ సిటీలో 'గూగుల్' యూనిట్!



- అసెంబ్లీ, కేలిబ్రేషన్, టెస్టింగ్‌పై దృష్టిపెట్టండి
- గూగుల్ సీఈవోతో భేటీలో మంత్రి లోకేష్ ప్రతిపాదన
- ఏఐ డేటా సెంటర్‌తో వస్తున్నందుకు ధన్యవాదాలు
- ప్రాజెక్టు పనుల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష

శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ- చైతన్యరథం): గూగుల్ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విశాఖపట్నంలో ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ పనులను ప్రారంభించడం, అమలుకాలంపై చర్చించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెంటర్- సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించాలని కోరారు. ఏపీలో రాబోయే డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లీ, కేలిబ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ... భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ల విస్తరణతోపాటు "గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్" ద్వారా స్టార్టప్‌లకు మద్దతిస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ ప్రకటించిన 15 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్ అమెరికా వెలుపల అతిపెద్ద ఎఫ్‌డీఐగా పేర్కొన్నారు. ప్రస్తుతం చెన్నైలో ఫాక్స్‌కాన్‌తో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ ద్వారా గూగుల్ డ్రోన్లు "వింగ్స్" తయారవుతున్నాయని తెలిపారు. గూగుల్ ఉత్పత్తులను ప్రతి నెలా 500 మిలియన్లకుపైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సుందర్ పిచాయ్ హామీ ఇచ్చారు. సమావేశంలో బికాష్ కోలే వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ గ్లోబల్ నెట్ వర్కింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, థామస్ కురియన్ సిఈఓ గూగుల్ క్లౌడ్ పాల్గొన్నారు.





# ఏపీకి ఎన్ విడియా స్మార్ట్ ఫ్యాక్టరీ

- పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించాలన్న ఐటీ మంత్రి లోకేష్
- 'ఎన్ విడియా' రాజ్ మిర్ పూరితో భేటీలో ప్రతిపాదన
- భాగస్వామ్య సంస్థలు పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని విజ్ఞప్తి



శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ -చైతన్య రథం): గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపీయు మ్యానుఫ్యాక్చరింగ్‌లో అంతర్జాతీయస్థాయి అగ్రగామి సంస్థ ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ (ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్) రాజ్ మిర్ పూరితో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ శాంటాక్లారాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. ఏపీలో పరిపాలన మరియు వర్క్‌ఫోర్స్ అభివృద్ధికి ఏఐ నైపుణ్యాలు, రియల్ టైమ్ గవర్నెన్స్, ఏఐ చాట్‌బాట్ వ్యవస్థను ప్రారంభించామని వివరించారు. ప్రభుత్వ అధికారులకు ఏఐ శిక్షణ కార్యక్రమాలకు మద్దతివ్వాలని, పౌరసేవా వ్యవస్థల్లో ఏఐ అమలుకు అవసరమైన శిక్షణ, ఏఐ పాఠ్యాంశాల రూపకల్పనకు సహకరించాలని కోరారు. విద్యార్థులు, పరిశోధకులకు క్వాంటమ్ సిమ్యులేటర్లు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలు/ ఆర్ అండ్ డి సంస్థలతో పైలట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు.

"స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమల అభివృద్ధికి సహకారం అందించండి. ఎన్ విడియా భాగస్వామ్య నైపుణ్య వినియోగం (ఉదా:పెగట్రాన్), తయారీ భాగస్వాములు (ఒఎస్ఏటి, ఏటీఎంపి) ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించండి. రాష్ట్రంలో ఏఐ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, విధాన ప్రోత్సాహాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. డిజిటల్ ట్విన్స్ మరియు ఏఐ ఆధారిత పరిశ్రమల ఆప్టిమైజేషన్ కోసం ఎన్ విడియా ఓమ్నివెర్స్, ఇజాక్ సిమ్ వినియోగించేలా రాష్ట్రంలో స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించండి. భారతదేశంలో డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం ఎన్ విడియా 850 మిలియన్ డాలర్లకు పైగా నిధులను ప్రకటించింది. ఏపీలోవున్న డీప్‌టెక్ స్టార్టప్‌ల పెట్టుబడులు/ మెంటారింగ్ కోసం ఆ నిధులను అనుసంధానం చేయండి. గతంలో ఏపీ ప్రభుత్వంతో ఎన్ విడియా చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు చొరవచూపాలి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్ రాజ్ మిర్ పూరి మాట్లాడుతూ... "యూఎస్ వెలుపల అతిపెద్ద పరిశోధన, అభివృద్ధి కేంద్రం భారత్‌లోని బెంగుళూరులో ఎన్ విడియాకు ఉంది. ప్రస్తుతం మేం ఏఐ, గ్రాఫిక్స్, నెట్‌వర్కింగ్‌పై దృష్టి సారించాం. ఏఐ స్వీకరణ కోసం భారతీయ స్టార్టప్‌లు, ఐఎస్‌వీలు, ఎంటర్‌ప్రైజెస్ (ఉదా.టాటా గ్రూప్, రిలయన్స్ జియో)తో భాగస్వామ్యం వహిస్తున్నాం. నైపుణ్య ప్రోత్సాహకాల్లో (ఉదా.ఎన్ విడియా, డీప్ లెర్నింగ్ ఇన్‌స్టిట్యూట్), విద్యా సహకారాల్లో (ఉదా:ఐఐటి, ఐఐఎస్‌సి) పెట్టుబడులు పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. సమావేశంలో విల్ రామే సీనియర్ డైరెక్టర్ పాల్గొన్నారు. (డేటా సెంటర్, గేమింగ్, ఏఐ, ప్రొఫెషనల్ విజువలైజేషన్ విభాగాల ద్వారా గత ఏడాది 110 బిలియన్ డాలర్ల వార్షికాదాయం సాధించిన ఎన్ విడియా సంస్థ... ప్రస్తుతం 4.35 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ప్రపంచంలోనే నెం.1 కంపెనీగా ఉంది.)




# ఏపీకి అడోబ్ జీసీసీ సెంటర్

**సీఈవో శంతను నారాయణన్‌కు మంత్రి లోకేష్ ప్రతిపాదన**

శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ -చైతన్య రథం): అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో అడోబ్ జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్‌ను అమెరికా టెక్ సంస్థలైన ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్‌వంటి వాటితో అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల అభివృద్ధిని ప్రోత్సహించేలా చొరవ చూపాలని కోరారు. "మీరు డైరెక్టర్‌గా ఉన్న ఫైజర్ సంస్థ ఏపీలోని ఔషధ పరిశ్రమ జోన్లలో (విశాఖపట్నం ఏఎంటీజెడ్) వ్యాక్సిన్లు, చిన్న మాలిక్యూల్స్ లేదా బయోలాజిక్స్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. ఆంధ్రప్రదేశ్ పరిశోధనా సంస్థలతో కలిసి క్లినికల్ ట్రయల్స్, వ్యాధి వ్యాప్తి అధ్యయనాలు, డిజిటల్ హెల్త్ పైలట్ ప్రాజెక్టులలో భాగస్వామ్యం వహించేలా ప్రోత్సహించండి. ఆంధ్రప్రదేశ్‌లోని ఫార్మా జోన్లు, ఏఎంటీజెడ్ (ఆంధ్రా మెడ్ టెక్ జోన్) సామర్థ్యాలను వినియోగించుకునేలా చొరవ చూపండి. మీరు డైరెక్టర్‌గా కలిగిన మరో సంస్థ కెకెఆర్ ప్రధానంగా ఆరోగ్యం, ఔషధ పరిశోధన, బయో-ఫార్మాస్యూటికల్స్, ఎనర్జీ పైప్‌లైన్లు మొదలైన రంగాల్లో కీలకమైన ఉనికిని కలిగి ఉంది. (కెకెఆర్ సుమారు 750 యూఎస్ బిలియన్ డాలర్ల విలువైన ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ) ఏపీలోని ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేలా సహకారం అందించండి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అడోబ్ సీఈవో శంతను నారాయణన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఏపీకి డెవలప్‌మెంట్ సెంటర్

**జూమ్ ప్రెసిడెంట్ శంకరలింగంతో భేటీలో మంత్రి లోకేష్ ప్రతిపాదన**



శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ -చైతన్య రథం): జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "అమరావతి లేదా విశాఖపట్నంలో జూమ్ సంస్థ ఆర్ అండ్ డి/ ఇంజనీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి. విశాఖపట్నంలో ఒక జీసీసీ (జీసీసీ) ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించండి. విద్యారంగం రిమోట్ లెర్నింగ్‌లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వేలాది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కలిపి, నాణ్యమైన విద్యను అందించేందుకు వర్చువల్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటుకు సహకారం అందించండి. రాష్ట్రంలో టెలీ మెడిసిన్, ప్రజారోగ్యాన్ని విస్తరించేందుకు జూమ్ వేదిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించండి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ క్లినిక్స్‌లోని రోగులు జిల్లా ఆసుపత్రుల నిపుణ వైద్యులతో వీడియో కన్సల్టేషన్ ద్వారా సంప్రదించేందుకు వీలుగా టెలీ మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సహకారం అందించండి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. జూమ్ ప్రెసిడెంట్ శంకరలింగం మాట్లాడుతూ... "మా సంస్థ బెంగుళూరు, చెన్నైలోని టెక్నాలజీ సెంటర్లతో భారత్ గ్లోబల్ ఆర్ అండ్ డి, ప్రొడక్ట్ ఇంజనీరింగ్‌లో కీలకపాత్ర పోషిస్తూ ఇన్నోవేషన్, సపోర్ట్ హబ్‌గా ఉంది. భారత ఐటి రంగం, హెల్త్ కేర్ సంస్థలు, విద్యాసంస్థలు జూమ్ ఫ్లాట్ ఫాంను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తాం" అని హామీ ఇచ్చారు.



# ఏపీలో పెట్టుబడులకు సహకరించండి

**బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేష్ భేటీ**



టొరంటో (కెనడా-చైతన్య రథం): స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో శరవేగంగా దూసుకెళ్తున్న ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా ప్రెసిడెంట్ గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేష్ టొరంటోలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి సుదీర్ఘ పాలనానుభవంతోపాటు సైబరాబాద్‌వంటి నగరాలను నిర్మించిన చరిత్ర ఉంది. ఆయన నేతృత్వంలో గత 18 నెలల్లో ఏపీకి రూ.20లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. మరికొన్ని పెట్టుబడులు పైప్‌లైన్‌లో ఉన్నాయి. 1053 కి.మీ.ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉంది. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్‌వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. టీసీఎస్ కాగ్నిజెంట్‌వంటి ఐటి కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా గోల్డీ హైదర్ మాట్లాడుతూ... "ఒట్టావా కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్‌స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తుంది. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీవంటి విభిన్న రంగాలనుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారు' అని తెలిపారు. ఈ సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉన్నట్లు చెప్పారు. తాము పన్ను సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పెట్టుబడుల ఆకర్షణ, వాణిజ్యం మరియు అంతర్జాతీయ సంబంధాలు, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పురోగతి, సప్లయ్ చైన్ బలోపేతంపై దృష్టి సారిస్తున్నాం. కృత్రిమ మేధస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సహిస్తున్నాం. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతిస్తున్నాం. ఆర్థిక భాగస్వామ్యాల చేరిక (ఇన్‌క్లూజన్) కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నాం. జి7/బి/20 వంటి అంతర్జాతీయ సమావేశాలు, ప్రపంచ ఆర్థిక వేదికవంటి అంతర్జాతీయ వేదికల్లో కెనడియన్ వ్యాపార ప్రయోజనాలే మా ధ్యేయం. యూఎస్ బిజినెస్ రౌంటేబుల్, బిజినెస్ యూరోప్‌వంటి సమాన సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డీ హైదర్ చెప్పారు.



# పెట్టుబడులతో ఏపీకి రండి

## సీపీపీఐబీ గ్లోబల్ అఫైర్స్ టీమ్ సభ్యుడు టిమ్ డౌనింగ్‌తో మంత్రి లోకేష్ భేటీ



టొరంటో (కెనడా–చైతన్య రథం): కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్టిమెంట్ బోర్డు గ్లోబల్ పబ్లిక్ అఫైర్స్ టీమ్ మెంబర్ టిమ్ డౌనింగ్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ… "ఏపీలో విస్తారమైన సోలార్, విండ్ ఎనర్జీ సామర్థ్యముంది. ఏపీని రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సీపీపీఐబీ ద్వారా ఏపీలో గ్రీన్ ఎనర్జీరంగంలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి. మా రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సీపీపీఐబీకి పోర్టులు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టడం, నిర్వహణలో అనుభవం ఉంది. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మెర్స్క్‌వంటి అంతర్జాతీయ సంస్థలు ముందుకువచ్చాయి. లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి" అని విజ్ఞప్తి చేశారు.

"ఏపీలో రహదారి ప్రాజెక్టులకు పెద్దమొత్తంలో మూలధనం అవసరం. టోల్ రోడ్లు, రవాణా మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టండి. సీపీపీఐబీ మిక్స్‌డ్ యూజ్ ప్రాజెక్టులు, ప్రధాన నగర మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టింది. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతిలో పెట్టుబడులు పెట్టండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంస్థాగత పెట్టుబడులను ఆకర్షించడానికి 'మాస్టర్ ఫండ్'లను ఏర్పాటు చేసింది. సీపీపీఐబీ ఈ ఫండ్‌లో ముఖ్య యాంకర్ ఇన్వెస్టర్‌గా లేదా రాష్ట్రం ప్రోత్సహించే ప్రత్యేక ప్రాజెక్టుల్లో పెట్టుబడి భాగస్వామిగామారి, రాష్ట్రానికి అవసరమైన దీర్ఘకాల మూలధనం అందించండి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

సీపీపీఐబీ గ్లోబల్ ఎఫైర్స్ టీమ్ సభ్యుడు టిమ్ డౌనింగ్ మాట్లాడుతూ… ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థ నిర్వహణలో మొత్తం 700 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆస్తులున్నాయని తెలిపారు. టోరంటో కేంద్రంగా పని చేస్తున్న తమ సంస్థకు హాంకాంగ్, లండన్,లక్సెంబర్గ్, ముంబై, న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, సావోపాలో, సిడ్నీ, టోక్యోలలో కార్యాలయాలున్నా యని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పెట్టుబడులు పెట్టినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టిమ్ డౌనింగ్ హామీ ఇచ్చారు.

# ఏఐ, క్వాంటమ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

## ఓపెన్ టెక్స్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాన్ రాడ్కోతో మంత్రి లోకేష్ భేటీ




టొరంటో (కెనడా– చైతన్య రథం): ఎంటర్‌ప్రైజ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్ మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగాల్లో ప్రపంచస్థాయి పేరెన్నికగన్న ఓపెన్ టెక్స్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాన్ రాడ్కోతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్‌వంటి భవిష్యత్ సాంకేతికత రంగాల్లో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తిచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు ప్రపంచస్థాయి నైపుణ్యాలను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంలో జాన్ రాడ్కో మాట్లాడుతూ… మా సంస్థ డేటా/ కంటెంట్ మేనేజ్‌మెంట్, వ్యాపార ప్రక్రియలు, డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ కోసం క్లౌడ్/ ఏఐ పరిష్కారాలను అందిస్తోంది. భారతదేశంలో కూడా బలమైన ఉనికి ఉంది. ఉత్తమ సాంకేతిక నిపుణులను నియమించు కోవడం, పెద్ద ఎంటర్‌ప్రైజ్‌లకు సేవలందించడం, "ఏఐ–తొలి" వ్యూహాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం. భారత్‌లో ఏఐ, క్లౌడ్ సాంకేతికతలను ఉపయోగించి వివిధ రంగాల్లో సురక్షితమైన, ఆటోమేటెడ్, సమర్థవంతమైన సమాచార నిర్వహణపై దృష్టి సారిస్తున్నాం. టైర్ –2 నగరాలకు మా కార్యకలాపాలు విస్తరించాలని భావిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని జాన్ రాడ్కో హామీ ఇచ్చారు.

# క్యాన్సర్ బాధితుడికి మంత్రి లోకేష్ ఉపశమనం

## సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.12 లక్షల ఆర్థికసాయం అందజేత




అమరావతి (చైతన్య రథం): చదువుకోవాల్సిన వయసులో బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న 12 ఏళ్ల బాలుడికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. క్యాన్సర్ వైద్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.12 లక్షల ఆర్థికసాయం అందజేశారు. అనంతపురం పట్టణం వేణుగోపాల్ నగర్‌కు చెందిన 12 ఏళ్ల కె చిన్నికృష్ణ ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. దీంతో బెంగుళూరులోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్, కీమోథెరపీ కోసం సాయం అందించి బాలుడి ప్రాణం నిలపాలంటూ గత నెల అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బాలుడి వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.12 లక్షల ఎల్‌వోసీ అందజేశారు. మంత్రి లోకేష్ సాయంపట్ల కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

### నల్లమలలో పనామా సిటీ తరహా

# స్టెర్లింగ్ రిసార్ట్స్ ఏర్పాటుచేయండి

## ఫెయిర్ ఫాక్స్ ఫైనాన్సియల్ సీఈవో ప్రేమ్ వాత్సాతో మంత్రి లోకేష్ భేటీ




టొరంటో (కెనడా–చైతన్య రథం): ఫెయిర్ ఫాక్స్ ఫైనాన్సియల్ హోల్డింగ్స్ లిమిటెడ్ సీఈవో ప్రేమ్ వాత్సాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కుప్పంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని వేగంగా పూర్తిచేసేందుకు సహకారం అందించాలని కోరారు. "ఆంధ్రప్రదేశ్‌లోని టూరిజం, హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి. ఫెయిర్ ఫాక్స్ అనుబంధ సంస్థ స్టెర్లింగ్ రిసార్ట్స్ ద్వారా రాష్ట్రంలోని హోటల్, పర్యాటక రంగాల అభివృద్ధికి చేయూతనివ్వండి. ఫ్లోరిడాలోని పనామా సిటీ తరహాలో రాష్ట్రంలోని నల్లమలలో స్టెర్లింగ్ రిసార్ట్స్ ఏర్పాటుకుగల అవకాశాలను పరిశీలించాలి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఫెయిర్ ఫాక్స్ సీఈవో ప్రేమ్ వాత్సా మాట్లాడుతూ… టొరంటో కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ… నార్త్ అమెరికా, లాటిన్ అమెరికా, యూరప్, ఆసియా, ఆఫ్రికాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. భారత్‌లో బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి, సన్మార్ కెమికల్స్‌లో తమ సంస్థ పెట్టుబడులు పెట్టినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ప్రేమ్ వాత్సా హామీ ఇచ్చారు. (ఫెయిర్ ఫాక్స్ సంస్థ 30 బిలియన్ల డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగి ఉంది.)

# ఏఐ, క్లీన్ టెక్, రెన్యూవబుల్ ఎనర్జీ పెట్టుబడులకు సహకరించండి

## టొరంటో కాన్సులేట్ జనరల్, సీఐబీసీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ



టొరంటో (కెనడా–చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగతిశీల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తోంది. ఏఐ, క్లీన్ టెక్, రెన్యూవబుల్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగంలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. టొరంటో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా కపిధ్వజ ప్రతాప్ సింగ్, కెనడా–ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ… "భారత్‌లో పారిశ్రామిక పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అత్యంత అనుకూలమైన ప్రదేశం. అనుభవజ్ఞుడైన విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలతో ఏపీ వేగవంతంగా అభివృద్ధి సాధిస్తోంది. ఏపీలో పెట్టుబడులకు ముందుకువచ్చే పారిశ్రామికవేత్తలకు సింగిల్ విండో విధానంలో కేవలం 21రోజుల్లో అన్ని అనుమతులు ఇస్తున్నాం. రాష్ట్రంలో అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలవల్ల కేవలం 18 నెలల్లోనే రూ.23.5లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. రాబోయే రోజుల్లో మరిన్ని గ్లోబల్ సంస్థలు రాబోతున్నాయి. ఏపీలో పారిశ్రామికాభివృద్ధికి మీంతు సహకారం అందించండి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.



టొరంటో కాన్సులేట్ జనరల్ కపిధ్వజ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ… గత ఏడాది భారత్ –కెనడా నడుమ వాణిజ్యం విలువ 30.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతమవుతున్నాయి. రాబోయే రోజుల్లో ఇరుదేశాల నడుమ ప్రాధాన్యతారంగాల్లో సహకారం మరింతగా పెరిగే అవకాశముంది. భారతదేశపు విధాన లక్ష్యాలకు అనుగుణంగా కెనడా వాణిజ్యాన్ని కేంద్రీకరించింది. ప్రధానంగా వ్యవసాయం, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులు, ఆహారం, సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్, క్లీన్ టెక్నాలజీ, పునరుత్పాదక శక్తి (జీవశక్తి, గాలి, నీరు, సౌరశక్తి) రంగాల్లో కెనడా దృష్టిసారించింది. డిజిటల్ పరిశ్రమలు/ కృత్రిమ మేధస్సు / ఎల్‌వోటీ, మౌలిక వసతులు, రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, పోర్టులు, ఆనకట్టలు, ఇతర రంగాలపై కెనడా ఆసక్తిగా ఉంది" అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని ప్రతాప్ సింగ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## 37ఏళ్లుగా ఎత్తిన పసుపు జెండా దించని సైనికుడ్ని నేను...!

## చంద్రబాబుపై నమ్మకంతోనే

# రాష్ట్రానికి పెట్టుబడుల వరద!



ఆలపాటి రాజేంద్రప్రసాద్
శాసనమండలి సభ్యుడు



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే ఏకైక నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సునామీ సృష్టించిన అన్న ఎన్టీఆర్ సిద్ధాంతాలకు ఆకర్షితుడనై తెలుగుదేశంపార్టీలో చేరానని అంటున్నారు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్. తెనాలి సమీపంలోని యడ్లపల్లిలో సాంప్రదాయ రైతుకుటుంబంలో జన్మించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్... ఏలూరు సిఆర్ రెడ్డి కాలేజిలో న్యాయ విద్యను అభ్యసించి, ఎన్టీఆర్ నుంచి స్ఫూర్తిపొంది రాజకీయాల్లో ప్రవేశించారు. 1994, 1999లో వేమూరు నియోజకవర్గం నుంచి, 2014లో తెనాలి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆలపాటి రాజా ఈ ఏడాది గుంటూరు-కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 82వేల పైచిలుకు భారీ మెజారిటీతో విజయదుందుభి మోగించారు. 1999 అక్టోబర్ నుంచి 2001నవంబర్ వరకు రెండేళ్లపాటు రాష్ట్ర సాంకేతిక విద్య మంత్రిగా పనిచేసిన రాజా ఉమ్మడి గుంటూరుజిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తెలుగుయువత నేతగా రాజకీయాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఉన్నతస్థానానికి చేరుకున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ అంతరంగం ఆయన మాటల్లోనే...

### క్విట్ ఇండియాలో మా నాన్న జైలుకెళ్లారు!

మా నాన్న ఆలపాటి శివరామకృష్ణయ్య గుంటూరు ఎసి కళాశాలలో చదువుకుంటూ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు. ఆయన ఆచార్య ఎన్జీ రంగా గారి శిష్యుడు. ఎన్జీ రంగా గారు కాంగ్రెస్‌తో విభేదించి స్వతంత్ర పార్టీని స్థాపించినపుడు మా నాన్న ఆయన వెంట వెళ్లకుండా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. వ్యవసాయం చేసి మా కుటుంబాన్ని పోషించారు. గుంటూరు ఎసి కళాశాలలో చదివేటప్పటినుంచే నాలో వామపక్ష ఆలోచనలు ఉండేవి. ఏలూరు సిఆర్ రెడ్డి కాలేజిలో లా చదివే సమయంలో రైతుబిడ్డల కోసం గ్రీన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ అనే సంస్థను ప్రారంభించాను. లా పూర్తయ్యాక హైదరాబాద్‌లో సీనియర్ న్యాయవాది మొవ్వా చంద్రశేఖర్ వద్ద ప్రాక్టీస్ ప్రారంభించాను. ఆయన అన్న ఎన్టీఆర్‌కు అత్యంత సన్నిహితుడు.

### ప్రతిపక్షంలోనే యాక్టివ్ అయ్యా

1989లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలై ప్రతిపక్షంలో ఉన్నపుడు నేను రాజకీయాల్లో యాక్టివ్ అయ్యాను. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడిగా పనిచేస్తున్న సమయంలో నా పనితీరు గమనించిన ఎన్టీఆర్ 1994లో వేమూరు అసెంబ్లీస్థానం నుంచి అవకాశం కల్పించారు. మా నాన్నగారు తన చిన్నపాటి ఆస్తిని అమ్మి పార్టీ ప్రచారానికి ఖర్చు పెట్టారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు అప్పటినుంచే మా కుటుంబం ప్రజాసేవలో ఉంది. 1994లో పార్టీ తీవ్రమైన అంతర్గత సంక్షోభంలో ఉన్నప్పుడు పార్టీ నిర్ణయానికే కట్టుబడి నిలబడ్డా. తెలుగుదేశం పార్టీ అంటే ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు. తెలుగుప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. 37ఏళ్లుగా ఎన్ని కష్టాలెదురైనా ఎత్తిన పసుపుజెండా దించకుండా పార్టీకోసం పనిచేస్తున్న సైనికుడ్ని నేను. తుది శ్వాసవరకు తెలుగుదేశంతోనే నా ప్రయాణం కొనసాగుతుంది.






### స్వర్ణాంధ్ర కల సాకారమవుతోంది!

గత ఏడాది చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక 5కోట్ల ఆంధ్రప్రజల స్వర్ణాంధ్రప్రదేశ్ కలల సాకారం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రూ.65వేలకోట్లతో అమరావతి రాజధాని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డిఎస్సీ ప్రకటించి రికార్డు సమయంలో 16,347 టీచర్ పోస్టులు భర్తీచేశారు. తన అనుభవం, ఆలోచనల ద్వారా కేవలం 18 నెలల్లో రూ.23.5లక్షల కోట్ల పెట్టుబడలను ఆకర్షించగలిగారు. కేవలం ఎంఓయులు కుదుర్చుకోవడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ప్రాజెక్టుల గ్రౌండింగ్ కు ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నారు. గత ప్రభుత్వాల్లో టీచర్ల నియామకాల్లో ఎన్నో సమస్యలు ఉండేవి. చంద్రబాబు గారు DSC ద్వారా పారదర్శక నియామకాలకు శ్రీకారం చుట్టారు. నేడు లోకేష్ గారు ఆ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్యవరకు ఒకే గొడుగు కిందకు తెచ్చి, విద్యారంగంలో సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెప్పి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎటువంటి సిఫారసులకు తావులేకుండా టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ ద్వారా పూర్తి పారదర్శకతతో విజయవంతంగా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తిచేశారు.

### నా దృష్టంతా ప్రజా సమస్యలపైనే

నేను ఫుల్ టైమ్ రాజకీయ నాయకుడ్ని. ఏ బాధ్యతల్లో ఉన్నా పూర్తిగా ప్రజాసమస్యలపైనే దృష్టిసారిస్తాను. శాసనసభ్యుడిగా ఉన్నపుడు సాగు, తాగు నీరు వంటి రైతాంగ సమస్యలు, విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ పరిష్కారానికి కృషిచేశాను. పులిచింతల ప్రాజెక్టు విషయంలో మేం చేసిన పోరాటమే ఇందుకు ఉదాహరణ. గత వైసిపి పాలనలో రాష్ట్రంలోని ఉద్యోగులు, డాక్టర్లు, లాయర్ల నుంచి అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి సమస్యను గుర్తించి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నింటికి వెనువెంటనే నిధులు విడుదల చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు 3వేల కోట్లతో రోడ్లను అభివృద్ధి చేయడమే ఇందుకు ఉదాహరణ.

### నమ్మకం ఉంటేనే పెట్టుబడులు వస్తాయి

గత అయిదేళ్లు ఉన్న పరిశ్రమలను పారదోలడం తప్ప రాష్ట్రంలో ఒక్క కొత్త పరిశ్రమ గానీ, ఉద్యోగం గానీ రాలేదు. ఆనాటి పరిస్థితులను చూసి మళ్లీ రాష్ట్రం గాడిన పడాలంటే మరో 30ఏళ్ల సమయం పడుతుందని భావించాం. కానీ, చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చాక ఆయనపై పారిశ్రామికవేత్తల్లో ఉన్న నమ్మకం రాష్ట్రంలో పెట్టుబడుల వరద పారిస్తోంది. పరిశ్రమల రాకవల్ల కేవలం యువతకు ఉద్యోగాలు రావడమేగాక ఆ ప్రాంత ప్రజల జీవన స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు వస్తాయి. ఇందుకు కియా పరిశ్రమ మంచి ఉదాహరణ. కియా వచ్చాక అనంతపురం జిల్లా ప్రజల తలసరి ఆదాయం పెరగడమేగాక జీవనప్రమాణాలు కూడా పెరిగాయి. చంద్రబాబు గారి విజన్ కారణంగా ప్రస్తుతం రాష్ట్రం మళ్లీ పట్టాలెక్కింది. అభివృద్ధి చెందిన రాష్ట్రాల కంటే మిన్నగా ఎపికి పెట్టుబడులు వస్తున్నాయి. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అన్నివిధాలా సహకారం, నిధులు అందుతున్నాయి. వాస్తవానికి గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి, వెంటిలేషన్ పైకి వెళ్లింది. సుదీర్ఘ పాలన అనుభవం కలిగిన చంద్రబాబునాయుడు గారు కేంద్రం సహకారంతో ఆ పరిస్థితులను చక్కదిద్దుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపస్తున్నారు. మేమంతా ఆయన బాటలోనే ముందుకు సాగుతాం.





# అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్లతో సెల్‌ఫోన్లు

- ఐసీడీఎస్‌కు రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సేవలు
- స్త్రీ, శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి





విజయవాడ (చైతన్యరథం): గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5జీ మొబైల్ ఫోన్లను అందిస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 58,204 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్ల వ్యయంతో మొబైల్ ఫోన్లను పంపిణీ చేసామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4జీ ఫోన్‌లు సరిగ్గా పని చేయలేదని, అందుకే కూటమి ప్రభుత్వం 5జీ నెట్‌వర్క్‌తో ఫోన్‌లు అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 55, 204 అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు లక్షా 25వేల మంది సేవలు అందిస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు సచివాలయంలో శాఖల, మంత్రులతో సమీక్షలో వివిధ శాఖల ర్యాంకులు ప్రకటిం చగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయిలో 98 శాతం సేవలతో ఏం కేటగిరితో నాలుగో స్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. దీన్ని నూరు శాతం సాధించే దిశగా ఉద్యోగులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు ముఖ్యమంత్రి చంద్రబాబు కాలంలోనే 3సార్లు రూ.1200 నుంచి రూ.2,200లకు.. తిరిగి రూ.11,500 వరకు పెంచిన ఘనత దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై త్వరలో సానుకూల నిర్ణయం ఉంటుందన్నారు. 7 వేల అంగన్వాడీల్లో 5 వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, మిగిలిన అంగన్వాడీలలో ఉన్న టీచర్లకు 10 తరగతి అర్హత వచ్చిన అనంతరం మెయిన్ అంగన్వా డీలుగా చేస్తామన్నారు. యాప్‌లు తగ్గించమని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో కొత్త యూనిఫాం చీరలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతీ అంగన్వాడీ సెంటర్‌కు మౌలిక వసతుల కల్పనకు లక్ష రూపాయలు అందిస్తు న్నామన్నారు. అంగన్వాడీ ఆయాల జీతాల పెంపుపై కూడా దృష్టి సారించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం కార్యదర్శి ఏ.సూర్యకుమారి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ సంచాలకులు ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ కే.ప్రవీణ, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ఇలక్కియా, ఐసీడీ ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, బ్లాక్ ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఉర్దూ భాషాభివృద్ధిలో నూతన అధ్యాయం



- పాటుపడిన ఏకైక నాయకుడు చంద్రబాబు
- పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు ఉంటుంది
- అకాడమీ 50 ఏళ్ల సందర్భంగా వారోత్సవాలు
- న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్

అమరావతి(చైతన్యరథం): దేశ చరిత్రలోనే ఉర్దూ భాషాభివృద్ధి కోసం పాటుపడిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ ఉద్ఘాటించారు. బుధవారం విజయవాడ షా జాహుర్ ముసఫిర్ ఖానాలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూక్ శుబ్లీ అధ్యక్షత వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భాషకు మతంతో సంబంధం లేదు. ఉర్దూ అకాడమీ చరిత్రలో చంద్రబాబు ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తామని తెలిపారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగుల్లో పనిచేసిన వారికి గుర్తిం పు, చేయని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చైర్మన్ ఫరూక్ శుబ్లీ మాట్లాడుతూ ఉద్యోగులంతా నా కుటుంబసభ్యులు, కష్టపడి పనిచేయాలని సూచించారు. సీఎం చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే అధిక ప్రాధాన్యత రాయలసీమ ప్రాంతానికి ఇస్తామని చెప్పారు. 159 మంది ఉద్యోగుల్లో 14 మంది గైర్హాజరైన వారికి తక్షణమే మెమో జారీ చేయాలని అకాడమీ సెక్రటరీకి ఆదేశించారు. వారోత్సవాలను సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరుతో ఈనెల 16 నుంచి 20 వరకు నిర్వహిస్తామని తెలిపారు. మీరు ఉర్దూ అకాడమీ ఉద్యోగు లు కాదు కల్చరల్ అంబాసిడర్(సాంస్కృతిక రాయబారి) అని స్పష్టం చేశారు. ఉర్దూ భాష, సంస్కృతి ఇది మనందరి భారతదేశ వారసత్వమని తెలిపారు. రానున్న 90 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అకాడమీ లైబ్రరీ సెంటర్లను, కంప్యూటర్ సెంటర్లను స్వయంగా చైర్మన్ సందర్శిస్తారని తెలిపారు. ఈ సమీక్షలో మైనార్టీ ప్రిన్సిపల్ సెక్రటరీ సిహెచ్ శ్రీధర్, ఉర్దూ అకాడమీ సెక్రటరీ గౌస్ పీర్, ఏపీఎంఎస్‌ఎఫ్‌సీ ఎండీ యాకూబ్ బాషా, రాష్ట్రవ్యాప్త ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దివాళా తీయించింది జగన్‌రెడ్డే

- ఆర్థిక నేరస్తుడిని ఆర్థికవేత్తలా బిల్డప్ ఇస్తున్నారు
- ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను సర్వ నాశనం చేశారు
- పేర్ని నానికి చంద్రబాబును విమర్శించే అర్హత లేదు
- ఆయన మాటలు విని ప్రజలు నవ్వుకుంటున్నారు
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకా లుగా జగన్‌రెడ్డి నాశనం చేశాడని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి లాంటి ఆర్థిక నేరస్తుడిని ఆర్థిక వేత్తగా వైసీపీ నేతలు బిల్డప్ ఇస్తు న్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతల వ్యవహార శైలిని తప్పుబ ట్టారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రజల్ని అప్పుల ఊబిలో నెట్టిన దుర్మార్గ పాలన జగన్‌రెడ్డిది. రూ.43 వేల కోట్ల ప్రజల సొమ్ము బొక్కేసిన జగన్ రెడ్డిని 8000 బస్తాల పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని కీర్తించడం హాస్యాస్పదం. మద్యం కుంభకోణంలో జగన్‌రెడ్డి సహా వైసీపీ నేతల పాత్ర బయటపడుతోంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పడుతున్న శ్రమను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఒక్క పెన్షన్ల కోసమే ఇప్పటివరకు రూ.50 వేల కోట్లు ఖర్చు చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేశాం. మరోవైపు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. విశాఖలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో ఏకంగా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించాం. గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి రావడంతో ఏపీలో ఏఐ శకం మొదలైంది. మరిన్ని పెట్టుబడులకు సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్రానికి పెట్టుబడు లు వరదలా వస్తుంటే.. వాటిపై బురద వేయాలని జగన్ రెడ్డి అండ్ కో ప్రయత్నిస్తోంది. ఇండిగో విమానయాన సంస్థ సంక్షోభా న్ని తెలుగుదేశం నాయకులకు ఆపాదించేలా పేర్ని నాని వ్యాఖ్యా నించడం సిగ్గుచేటు. పైలెట్ల ఫ్లయింగ్ టైమ్ తగ్గించడం అనేది ప్రయాణీకుల భద్రత కోసం తీసుకున్న నిర్ణయం. దాన్ని రాజకీ యం చేయడం పేర్ని నాని అజ్ఞానానికి నిదర్శనం.



ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని నిందలేసినా కూటమి ప్రభుత్వం మరో 15 సంవత్సరాలు కొనసాగడం తథ్యమని స్పష్టం చేశారు.

# ప్రమోషన్ల ఆనందం సేవల్లో కనిపించాలి

- ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
- పంచాయతీరాజ్ బలోపేతానికే సంస్కరణలు
- జవాబుదారీతనంతో ఉంటా.. తప్పు చేయొద్దు
- పీఆర్ ఉద్యోగులతో భేటీలో పవన్‌కళ్యాణ్






అమరావతి(చైతన్యరథం): ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచిం చాను. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ తెలి పారు. పదోన్నతులతో ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలని సూచించారు. ప్రజల కు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పెండింగ్ ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. బుధవారం మంగళగిరిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికా రులు, సిబ్బందితో మాటా మంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఔట్ సోర్సింగ్ తో కలిపి సుమారు రెండు లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరికి పదోన్నతులు కల్పించే వ్యవహారంలో కార్యాలయ అధికారులు వెన్నెముకలా నిలిచారని తెలిపారు. 10 వేల మంది పైచిలుకు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పదోన్నతుల వ్యవహారంలో ఇంత భారీ స్థాయిలో సంస్కరణలు అమలు చేయలేదు. ప్రమోషన్ల వ్యవహారంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా అమలు చేయని నిర్ణయాలును మన ప్రభుత్వం అమలు చేస్తుంది. గతంలో జిల్లా పరిషత్ సీఈవో స్థాయిలో ప్రమోషన్లు చాలా తక్కువగా ఉండేవి. ఇప్పుడు ఆ స్థాయి లో కూడా తొలిసారి 70 మందికి ప్రమోషన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో ఇ.ఎన్.సి. స్థాయి అధికారిగా కూడా డిప్యూటీ ఇంజినీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పోస్టుల్లో ఉన్న అధికారులే బాధ్యతలు నిర్వర్తించేవారు. మన ప్రభుత్వం వచ్చాక ఈఎన్‌సీ స్థాయికి కూడా రెగ్యులర్ ప్రమోషన్లు ఇస్తూ పదోన్నతులు కల్పిస్తున్నామని తెలిపారు.

**మహిళా ఉద్యోగులను వేధిస్తే కఠిన చర్యలు**

దీంతోపాటు ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణను వ్యక్తిగ తంగా తీసుకుని ముందుకు తీసుకువెళ్తున్నాం. విధి నిర్వహణలో చిన్నపాటి ఉద్యోగికి ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తాం. మహిళా ఉద్యోగులపై వేధింపులకు పాల్పడే వారిపై బలమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. రాజకీయ పరమైనదాడులను ఉపేక్షిం చం. అలాగే ఉద్యోగుల భద్రత, వారి హక్కుల పరిరక్షణ బాధ్యతను భుజస్కందాలపైకి ఎత్తుకున్నాం. ఉమ్మడి కడప జిల్లా, గాలివీడు ఎంపీడీఓ ఆల్రెడ్ జవహర్‌బాబుపై ఓ పార్టీ వారు దాడి చేసిన పుడు స్వయంగా వెళ్లి అండగా నిలిచాం. మా పర్యవేక్షణలో ఉన్న శాఖల ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తోడుగా ఉంటాం. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఉద్యోగులంతా ఒక వ్యవస్థగా పనిచేయాలని సూచించారు.

# త్వరితగతిన పర్యాటక ప్రాజెక్టులు గ్రౌండింగ్



- ప్రభుత్వం తరపున సహకారం అందిస్తాం
- మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- ఎంవోయూలు కుదుర్చుకున్న వారితో భేటీ

అమరావతి (చైతన్యరథం): త్వరితగతిన ప్రాజెక్టులు గ్రౌండ్ చేస్తే ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని, కలిసి పనిచేసి పర్యాటకరంగ పురోగతికి పాటుపడదామని విశాఖ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్న టూరిజం ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. సీఎం చంద్రబాబు సూచన ల మేరకు బుధవారం వెలగపూడి సచివాలయం 5వ బ్లాక్‌లో ఇటీవల సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్‌లో ఎంవోయూ అయిన ఇన్వెస్టర్లతో భేటీ అయ్యారు. పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి, టూరిజం అధికారుల బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్వెస్టర్లు లేవనెత్తిన పలు సందేహాలను పర్యాటక శాఖ బృందం నివృత్తి చేసింది. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఎంవోయూ కుదుర్చుకున్న ప్రాజెక్ట్‌లకు అవసరమైన సమాచారం, ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఇతర శాఖలతో సమస్యలు ఉంటే తాము చర్చించి పరిష్కరిస్తామని ఇన్వెస్టర్లకు భరోసా ఇచ్చారు. త్వరితగతిన ఆర్థికపరమైన భద్రతను సమకూర్చుకోవాలని, బ్రాం డింగ్ కంపెనీలతో టైఅప్ అవ్వాలని, త్వరితగతిన ల్యాండ్ పార్సిల్ కి అనుగుణంగా డీపీఆర్‌లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ల్యాండ్ అందుబాటులో లేని పక్షంలో ప్రైవేట్ ల్యాండ్ అయినా కొని ప్రాజెక్టులు ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పర్యాటక వృద్ధి తమ అంతిమ లక్ష్యం. కేబినెట్‌లో అనుమతులు పొందిన అనం తరం ప్రాజెక్టులు వేగవంతం చేయాలని సూచించారు.

# భూమి స్వాధీనం చేయకుండా బెదిరిస్తున్నారు

## అగ్రిమెంట్ చేసుకుని డబ్బు కట్టా - వైసీపీ నాయకుడిపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏపీ కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి అర్జీలు స్వీకరించారు. కృష్ణా జిల్లా బాపుల పాడు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శివకుమారి అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.136/3లోని భూమి (య.0.04 సెంట్లు)ను 26.01.2022న రూ.8,80,000 లకు వైసీపీ నాయకుడు నాగరాజు నుంచి అగ్రిమెంట్ చేసుకుని మొత్తం రూ.5,50,000 చెల్లించాం. కోర్టు కేసులు పూర్తయ్యాక శేషం రూ.3,30,000 చెల్లించిన వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తానని రాత పూర్వక అగ్రిమెంట్ ఇచ్చాడు. కానీ కోర్టు వ్యవహారాలు ముగిసినా భూమి ఇవ్వబోనని తన కుమారుల కోసం ఇళ్లు కడతానని, అగ్రిమెంట్‌ను మరలా రాయబోనని చెప్పి దుర్భాషలాడాడు. రాజ కీయ అండతో బెదిరింపులకు పాల్పడ్డాడు. వీరవల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. భూమి సమస్యను పరిష్క రించాలని కోరారు.

**భూమిని ఆక్రమించారు**

నంద్యాల జిల్లా నందవరం గ్రామానికి చెందిన నాగలక్ష్మి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.318-3ఏ య.3.30 సెంట్లు, 579-580 భూమిని ఆక్రమించుకున్నారు. 378-3ఏ సర్వే నెంబర్‌లోని భూమిని వైసీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి, 579- 580 భూమిని తమ మరిది నాగశేషారెడ్డి, అతని కుమారు డు నిరంజన్‌రెడ్డి ఆక్రమించుకున్నారు. తన భర్త మరణానంతరం పాస్‌బుక్‌లో 378-3 సర్వే నెంబరులో 2 ఎకరాలు 22 సెంట్లు ఉన్నట్లు నిర్ధారించినప్పటికీ భూమిని సర్వే చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టలేదు. భూమి మాత్రమే కాక ఇంటి స్థలం కూడా ఆక్రమించారు. దీనిపై పోలీసులకు, రెవెన్యూ అధికా రులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**డూప్లికేట్ డాక్యుమెంట్లతో అక్రమంగా సాగు**

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన అంకమ్మరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో పూర్వీకుల నుంచి వచ్చిన 3 ఎకరాలు 40 సెంట్ల భూమి ఉంది. అయితే పుల్లా సాగర్, పుల్లా జ్యోతి, పుల్లా ఇన్నయ్య, పుల్లా పద్మావతి, కూరపాటి రమాదేవి కొంతమంది వ్యక్తులు డూప్లికేట్ డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి అక్రమంగా సాగు చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమ స్యను పరిష్కరించాలని కోరారు.

**పాఠశాల క్రీడా మైదానం ఆక్రమణ యత్నం**

చిత్తూరు జిల్లా పెద్ద పంజాణి మండలం అప్పినపల్లి గ్రామానికి చెందిన మర్కొండరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.92-3, 93-2లో 3.00 సెంట్ల స్థలంలో ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానం ఉంది. 320 విద్యార్థులు ఆ పాఠశాలలో విద్యనాభ్యసిస్తున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన పురుషోత్తంరెడ్డి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. పాఠశాల పిల్లల చదువుకు ఆటంకం కలగకుండా ఆ స్థలం ప్రభుత్వ పాఠశాలకే సంబంధించినదని ధృవీకరించి దానిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# సివిల్స్ కోచింగ్‌కు 100 మంది ఎంపిక

- రేపు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన
- 14 నుంచి హైదరాబాద్‌లో శిక్షణ ప్రారంభం
- బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత



అమరావతి (చైతన్యరథం): బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిల్స్ కోచింగ్‌కు 100 మంది ఎంపిక అయినట్లు బీసీ, ఈడ బ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత జౌళి మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షకు హాజయ్యేందుకు 864 మంది ధరఖాస్తు చేస్తు కోగా, 723 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని, వారిలో మెరిట్ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన 100 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ నెల 12న గొల్ల పూడి లోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించడం జరుగుతుందని, 14వ తేదీ నుంచి హైదరాబాద్‌కు చెందిన లా-ఎక్సెలెన్స్ ఐఏఎస్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మీడియా సమావేశంలో ఎం పికైన అభ్యర్థుల జాబితాను మంత్రి విడుదల చేశారు. బీసీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని తెలిపారు. 2025-26 ఏడాదికి సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ఈ నెల 7న రాష్ట్రంలోని ఏడు జిల్లా కేంద్రాల్లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరైన 723 మంది అభ్యర్థులలో మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన వంద మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. అదే విధంగా మహిళా అభ్య ర్థులకు 33 శాతం రిజర్వేషన్ కూడా కల్పించడం జరిగిందన్నారు. బీసీ స్టడీ సర్కిల్స్‌కు ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.141 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆదరణ 3పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విశాఖ జిల్లాలోని సింహా చలంలో బాలురకు, శ్రీ సత్యసాయి జిల్లా టేకులోడు ఎంజేపీ స్కూల్‌లో బాలికలకు ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు ఇంటర్ విద్యార్థులకు శిక్షణ నివ్వనున్నట్లు ఆమె తెలిపారు. కాగా బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్ ఎంపికైన అభ్యర్థుల్లో మొదటి మూడు స్థానాల్లో పురుష అభ్యర్థుల్లో డి.శ్రీనాథ్ (బీసీ -డీ, నెల్లూరు) 94 మార్కులతో మొదటి ర్యాంకు సాధించారు. ఎ.వెంకటదుర్గ గణేష్(బీసీ-డీ, కృష్ణా) 91 మార్కులతో రెండో ర్యాంకు, 90 మార్కులు సాధించిన ఎం.ఏడుకొండలు(బీసీ-డీ, ప్రకాశం), ఎస్.తాతయ్య(బీసీ-ఏ, పశ్చిమ గోదావరి), వై.వేణు గోపాల్(బీసీ-ఏ, కర్నూలు), జి.కోటేశ్వరరావు(బీసీ-ఏ, ప్రకాశం) మూడో ర్యాంకు సాధించారు. మహిళా అభ్యర్థుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన 89 మార్కులతో కేజీ శాంతమ్మ(బీసీ-ఏ) మొదటి ర్యాంకు, 85 మార్కులతో తూర్పుగోదావరికి చెందిన కే.జ్యోతి (శ్రీబీసీ-) రెండో ర్యాంకు, 84 మార్కులు సాధించిన కీర్తిసాయి (బీసీ-ఏ, సత్యసాయి జిల్లా), అనంతపురం జిల్లాకు చెందిన లలితజ్యోతి(బీసీ-బీ), జి.పూజ(బీసీ-డీ, ప్రకాశం) మూడో ర్యాంకు సాధించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అదనపు సంచాలకులు చంద్రశేఖర్‌రాజు, జాయింట్ డైరెక్టర్ తనూజరాణి పాల్గొన్నారు.

# పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్

- చంద్రబాబు, యువనేత లోకేష్ కృషి సఫలం
- 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు
- రెన్యూవబుల్ హబ్‌గా రాయలసీమ మారనుంది
- జగన్ అసమర్థతతో 24 శాతానికి పెరిగిన నిరుద్యోగం
- పారిశ్రామికాభివృద్ధితో 8.2 శాతానికి తగ్గించిన ప్రభుత్వం
- విషం చిమ్మే పద్ధతిని వైసీపీ నేతలు మార్చుకోవాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత పెట్టుబడిదారులకు రాష్ట్రంపై నమ్మకం పెరిగిందని, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు అందుతున్నాయని, రాయ లసీమ పారిశ్రామికవేత్తలతో బిజీగా ఉంటుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన పెట్టుబడులపై మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు వరద లా వస్తున్నాయి. దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడు లు పెట్టటానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్‌ల చొరవతో రాష్ట్రం స్వర్గధామంగా మారబోతోంది. వెనుక బడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పెట్టుబడులు దోహదపడ తాయి. ఈ ఏడాదిన్నర కాలంలో దాదాపు 25 లక్షల కోట్ల రూపా యలకు అంగీకారం కుదుర్చుకోవడం, ఎంఓయూలు చేసుకోవడం జరిగింది. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారం భించడం జరిగింది. ఈ పెట్టుబడుల వల్ల 26 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విశాఖ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అవుతున్నాయి. దేశ విదేశాల్లో పర్యటించి దిగ్గజ పరిశ్రమ లను రాబట్టేందుకు యువనేత లోకేష్ కృషి చేస్తున్నారు. పారిశ్రా మికవేత్తల్లో నమ్మకాన్ని కల్పించి వారిలో భరోసా కల్పించడంలో యువనేత సఫలీకృతులయ్యారు. వాటి ఫలితంగా 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు. జగన్ అసమర్ధ పాలన వలన నిరుద్యోగ శాతం 24కు పెరిగింది. కూటమి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధితో 8.2 శాతానికి తగ్గిం చిందని తెలిపారు.

**రెన్యూవబుల్ హబ్‌గా వెలిగిపోతున్న రాయలసీమ**

"ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ రాలేదు. నేడు రెన్యూ, చింతా వంటి పరిశ్రమల రాకతో రెన్యూ వబుల్ హబ్‌గా రాయలసీమ వెలిగిపోతుంది. పెట్టుబడులు రావ డం ఇష్టం లేకే వైసీపీ నాయకులు కంపెనీలకు రాయితీలు, భూ కేటాయింపులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మం డిపడ్డారు. జగన్ పాలనలో ఉద్యోగాలు రాక, ఉపాధి అవకాశాలు లేక దాదాపు 4 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు సీఎం అయ్యారు. పెట్టుబడులను ఆకర్షించారు. రాష్ట్రానికి దిగ్గజ సంస్థలను తీసుకొచ్చారు. పారిశ్రా మికవేత్తల్లో భరోసాని నింపారని పేర్కొన్నారు. చంద్రబాబు రాయలసీమను ఉజ్వల భవిష్యత్తు వైపు తీసుకెళు న్నారు. కడప, కర్నూలు జిల్లాల్లో ఒకవైపు కొప్పర్తి ఇండస్ట్రియల్ పనులు ప్రారం భమయ్యాయి. మరోవైపు ఓర్వకల్లు పారిశ్రామికవాడ పనులు ప్రారంభమయ్యాయి. రూ.4,900 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రెండు పారిశ్రామికవాడల్లో ఖర్చుచేస్తున్నారు. ఆయా పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇప్ప టికైనా వైసీపీ ప్రాయశ్చితం వైపు అడుగులు వేయాలి. పాత పద్ధతి లోనే విష ప్రచారానికి పాల్పడితే జగన్‌ను, ఆయన పార్టీని రాష్ట్రం లో అడ్రస్ లేకుండా చేస్తారని హెచ్చరించారు. పెట్టుబడులపై విషం చిమ్మే పద్ధతిని వైసీపీ మార్చుకోవాలని హితవుపలికారు. రాష్ట్రం పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తుంది. దీన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.

# పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం

- కలకత్తా, హైదరాబాద్‌లలో రోడ్డు షోలు
- ప్రపంచానికి ఏపీ టూరిజాన్ని పరిచయం చేద్దాం
- కమిటీ భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): ఈవెంట్లు, ఉత్సవాలు, అడ్వర్టైజ్ మెంట్‌ల ద్వారా పర్యాటక రంగానికి మరింత ప్రచారం కల్పించా ల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధ వారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని పేషీలో మంత్రి పర్యాటక ప్రమోషన్, మార్కెటింగ్, ఈవెంట్స్, పండుగలు, ప్రకట నల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి భేటీ జరిగింది. సమావేశంలో దాదాపు 25కు పైగా అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మెగా ఈవెంట్లు, డిస్ట్రిక్ట్ ఈవెంట్లు, జాతీయ, అంతర్జాతీయ రోడ్డు షోలు, ఫెయిర్స్, సోషల్ మీడియా, బ్రాండింగ్ పార్ట్ నర్, హోర్డింగ్స్, డిజిటల్ అడ్వర్టైజ్ మెంట్, బ్రోచర్లు, వీడియోలు, డిజిటల్ కంటెంట్ తదితర రూపా ల్లో రాష్ట్ర పర్యాటక రంగానికి, రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాం తాలకు విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించా రు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన అరకు చలి ఉత్సవ్, బెలూన్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, విజయవాడ ఉత్సవ్, కృష్ణవేణి సంగీత నీరాజనం తదితర అంశాలను గుర్తుచేశారు. అంతర్జాతీయ పర్యాటకులకు చేరువయ్యేలా ఉత్సవాల నిర్వహణ ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలకత్తా, హైదరాబాద్ లలో రోడ్డు షోలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లలో స్టాళ్ల నిర్వహణ మరింత సృజనా త్మకంగా, పర్యాటకులను, ఇన్వెస్టర్లను ఆకర్షించే విధంగా తీర్చిది ద్దాలని సూచించారు. మరిన్ని రూపాల్లో ప్రచారం చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఏపీకి రప్పించేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. రాబోయే రోజుల్లో భారీగా ఈవెంట్లు నిర్వ హిద్దామని ఏపీ పర్యాటక రంగాన్ని ప్రపంచానికి మరింతగా పరిచ యం చేద్దామన్నారు. ఈ సమావేశంలో టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాసులు, ఆర్థిక శాఖ అసిస్టెంట్ సెక్రటరీ నాగమణి, ఐఅండ్ పీఆర్ డైరెక్టర్ విశ్వనాథన్, కమ్యూనికేషన్ అధికారి పద్మారాణి తదితరులు సూచనలు అందించారు. ప్రచారానికి కావాల్సిన బడ్జెట్‌పై చర్చించారు.

# ల్యాండ్ పూలింగ్‌కు రైతుల సానుకూలం

**ముందుగానే భూమి పత్రాలు ఇస్తున్నారు**

**గతంలో ఎదురైన ఇబ్బందులు లేకుండా చూస్తాం**

**పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

అమరావతి(చైతన్యరథం): రాజధాని కోసం భూమిలిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పురపాలక మంత్రి పొంగూరు నారాయణ మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని తెలిపారు. అమరావతి పరిధిలోని తుళ్లూరు మండ లం వడ్డమాను గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ్ తేజతో కలిసి మంత్రి పర్యటించారు. గ్రామంలోని రైతులతో సమావేశమయ్యారు. రాజ ధానిలో రైల్వే ట్రాక్,రైల్వే స్టేషన్, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ,ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం వడ్డమాను గ్రామంలో ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేయనుంది...దీనికి సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు మంత్రి నారాయణ రైతులతో సమావేశం ఏర్పాటుచేసారు..ఈ సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలను మంత్రి నారాయణకు విన్నవించారు. ల్యాండ్ పూలింగ్‌కు రైతు లంతా అనుకూలంగా ఉన్నారని తెలిపారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల భూముల విలువ పెరగాలంటే ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, స్మార్ట్ ఇండస్ట్రీలు వస్తేనే అభివృద్ధి



చెందుతుంది. సీఎం చంద్రబాబు అపార అనుభ వంతో ఆయా ప్రాజెక్టుల కోసం భూసమీకరణ చేయాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. ఆయా ప్రాజెక్టుల కోసం 16,666 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించాలని నిర్ణయించామని తెలిపా రు. రైతులతో సమావేశంలో వారి అభిప్రాయాలు తీసుకున్నా మన్నారు. ల్యాండ్ పూలింగ్‌కు రైతులంతా అనుకూలంగా ఉన్నా రని.. ఎవరూ వ్యతిరేకంగా లేరని అన్నారు. గత ల్యాండ్ పూలింగ్ ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. రైతుల వినతులను ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌తో కలిసి పరిష్కరిస్తానని.. కొన్ని సమస్య లను సీఎం చంద్రబాబుతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని తెలిపారు.

**రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు చేపడతాం**

ల్యాండ్ పూలింగ్‌కు భూములిచ్చే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను త్వరితగతిన కేటాయించడమే కాకుండా మౌళిక వసతుల కల్పన కూడా వేగంగా చేస్తామని చెప్పారు. వడ్డమాను గ్రామం లోకి వెళ్లే అప్రోచ్ రోడ్డును వెంటనే నిర్మించాలని అధికారులను ఆదేశిం చారు. ప్రస్తుతం రాజధానిలోని 29 గ్రామాల్లో మౌళిక వసతుల కోసం డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని.. వాటితో పాటే వడ్డమాను అభివృద్ధికి డీపీఆర్ రూపొందించి అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టబోమని..గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల వచ్చిన సమస్యలతో పాటు వర్షాలు ఎక్కువగా ఉండటంతో నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయన్నారు.

**ముందే భూములిచ్చిన ముగ్గురు రైతులు**

రైతులతో సమావేశంలో వడ్డమానుకు చెందిన ముగ్గురు రైతు లు తమ భూముల దస్తావేజులను ల్యాండ్ పూలింగ్ కోసం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అందజేశారు. మైనేని సత్య నారాయణ 5 ఎకరాలు, పిన్నక తరుణ్‌సాయి 2 ఎకరాలు, నిడదవోలు శివపార్వతి 4 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలను మంత్రికి అందజేశారు.

## వైసీపీది విధ్వంసం..

# టీడీపీది అభివృద్ధి వికాసం

- **జగన్ జమానాలో రాష్ట్రం తిరోగమనం**
- **సకల వ్యవస్థలూ సర్వనాశం**
- **పడిపోయిన ఆదాయం**
- **వాస్తవాలు దాచేస్తూ.. బుగ్గన అసత్యాలు**
- **నిస్సిగ్గుగా సర్కారుపై బురదజల్లే యత్నం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికస్థితిపై వైసీపీ మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవి. అవి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంగానే కనిపిస్తున్నాయి. జూలై 2024లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం, రాష్ట్ర ఆర్థిక శాఖ డేటా, కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. శ్వేతపత్రం రాష్ట్ర ఆర్థికస్థితిని పారదర్శకంగా వివరిస్తుంది. వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అవినీతి, అప్పులు, అభివృద్ధి నిరోధాన్ని అది బయటపెడుతుంది.

**అసలు వాస్తవాలను కాదని..**

ఏపీ సీఎం చంద్రబాబు లెక్కలు “పిచ్చి లెక్కలు, కాకి లెక్కలు” అని వ్యాఖ్యానించారు బుగ్గన. కానీ, శ్వేతపత్రం ప్రకారం 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర జీఎస్‌డీపీ సగటు వృద్ధి రేటు 13.49 శాతంగా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధికం. దాంతో అభివృద్ధిపరంగా నెంబర్-1 రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఇక 2019-2024 మధ్య జగన్ హయాంలో ఇది 10.93శాతానికి దిగజారింది. జగన్ తిరోగమన విధానాలవల్ల రాష్ట్రానికి రూ.6.94 లక్షల కోట్ల ఆదాయ నష్టం వాటిల్లింది. బుగ్గన మాత్రం ఇదంతా ప్రజలు నమ్మరు అంటున్నారు. కానీ కాగ్, రాష్ట్ర ఆర్థిక శాఖ రికార్డులు ఇదే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. వైసీపీ పాలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన తీరును అవి కళ్ళకు కడుతున్నాయి.

**భారీగా ఆదాయ నష్టం**

2019-2024లో స్థూలఉత్పత్తి 10.2శాతం. ఆదాయం 9శాతం పెరిగినట్టు బుగ్గన చెబుతున్నారు. ఇది పూర్తిగా అసత్యం. అధికారిక డేటా ప్రకారం, వైసీపీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి రేటు సగటున 10.93శాతం మాత్రమే, కానీ కోవిడ్ సమయంలో -2.58 నెగటివ్ గ్రోత్ చవిచూసింది. వ్యవసాయ రంగం వృద్ధి 16శాతంనుంచి 11.9 శాతానికి, సేవల రంగం 11.9 శాతంనుంచి 9.9శాతానికి పడిపోయింది. దీనివల్ల రాష్ట్రం రూ.76,195 కోట్ల అదనపు ఆదాయం కోల్పోయింది. టీడీపీ హయాంలో మాదిరిగా 13.5శాతం గ్రోత్ కొనసాగివుంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేది. తలసరి ఆదాయం విషయంలో కూడా 2014లో ఏపీ- తెలంగాణ మధ్య 35శాతం తేడాఉండగా, టీడీపీ హయాంలో అది 27.5 శాతానికి తగ్గింది. వైసీపీ హయాంలో అది 44శాతం కనిపించింది. దీనివల్ల తెలంగాణతో పోలిస్తే ఏపీ ఆదాయం చాలా దిగువకు పడిపోయింది. ఇవన్నీ కాగ్, శ్వేత పత్రం లెక్కలే. వైసీపీ అసమర్థతకు ఇవి తార్కాణాలు.

**జగన్ పన్నుల బాదుడు**

కూటమి హయాంలో 12శాతం స్థూల ఉత్పత్తి పెరిగితే ఆదాయం 3శాతం మాత్రమే ఎందుకుంది? మీరు ధనికులయ్యారు కానీ ఆదాయం లేదని బుగ్గన అంటున్నారు. ఇది వాస్తవాలను వక్రీకరించడమే! టీడీపీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి 14శాతం (సగటు 13.49శాతం) ఉండగా, ఆదాయ పెరుగుదల కూడా రెండంకెల్లోనే ఉంది. వైసీపీ హయాంలో తలసరి ఆదాయ వృద్ధి సింగిల్ డిజిట్ (1.03శాతం)కు పడిపోయింది. ధనికులు ఎలా అయ్యారని ఎద్దేవా చేస్తున్న బుగ్గనకు తెలియాల్సిన విషయం ఏంటంటే.. టీడీపీ హయాంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34శాతం ఖర్చు చేశారు. వృద్ధాప్య పెన్షన్ రూ.200 నుంచి రూ.2,000కు పెంచారు, 20 లక్షల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చారు. ఇదంతా ప్రజల కోసమే. కానీ జగన్ హయాంలో అప్పులుచేసి ప్రజలపై చార్జీలు, పన్నులు మోపారు. విద్యుత్, ఆర్టీసీ, ఇసుక, చెత్తపై కూడా పన్నులు వేశారు.

**ఏపీని అప్పులకుప్పగా మార్చిన జగన్**

టీడీపీ ప్రభుత్వం దిగిపోయేటప్పుడు 3 లక్షల కోట్లకుపైగా అప్పు ఉంటే, తమ హయాంలో 3.32 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేశామని బుగ్గన చిలక పలుకులు పలుకుతున్నారు. కానీ, 2019లో టీడీపీ హయాంలో రాష్ట్ర అప్పు రూ.2.57 లక్షల కోట్లు (పబ్లిక్ డెట్ సహా). జగన్ హయాంలో ఇది రూ.9.74 లక్షల కోట్లకు చేరింది. ఇందులో ప్రభుత్వ అప్పు రూ.4.38 లక్షల కోట్లు, కార్పొరేషన్ల అప్పు రూ.2.48 లక్షల కోట్లు, బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు సహా. ఆఫ్-బడ్జెట్ బారోయింగ్స్ (ఏపీఎస్‌డీసీ వంటివి) ద్వారా వైసీపీ ప్రభుత్వం రూ.25 వేల కోట్లు అప్పులు చేసి, బడ్జెట్ పుస్తకాల్లో చూపకుండా దారి మళ్లించింది. ఇది రాజ్యాంగం ఆర్టికల్ 293(3), 266(1)కు విరుద్ధం. తలసరి అప్పు టీడీపీ హయాంలో రూ.74,790 ఉంటే, వైసీపీ హయాంలో రూ.1,44,336కు పెరిగింది. విద్యుత్ రంగంలోనే రూ.1.29 లక్షల కోట్ల నష్టాలు, రూ.12,250 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపారు. ఈ అప్పుల డేటా కాగ్, శ్వేతపత్రం చూస్తే తెలుస్తుంది.

**కేంద్రం నిధుల దారిమళ్లింపు**

కేంద్ర నిధులు తాము వాడుకోలేదని, టీడీపీ గత ఏలుబడిలో పోలవరం కోసం రూ.2,348 కోట్లు అడ్వాన్స్ తీసుకుని దారి మళ్లించారని బుగ్గన నిస్సిగ్గుగా బొంకుతున్నారు.. వాస్తవానికి వారి హయాంలోనే కేంద్ర నిధులను దారి మళ్లించారు. విపత్తు నిధులు, పోలవరం, గ్రామపంచాయతీలు సహా రూ.40,000 కోట్ల ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారు. పోలవరం విషయంలో టీడీపీ హయాంలో రూ.15,364 కోట్లు ఖర్చు చేసి పనులు ముందుకు తీసుకెళ్లారు. వైసీపీ రివర్స్ టెండరింగ్, అసమర్థత వల్ల రూ.45,000 కోట్ల నష్టం వాటిల్లింది. రూ.4,900 కోట్ల మరమ్మతులు, రూ.3,000 కోట్ల హైడల్ విద్యుత్ నష్టం జరిగింది. కేంద్ర జలవనరుల శాఖ హెచ్చరికలు వారి హయాంలోనూ వచ్చాయి. కానీ ప్రాజెక్టును 10 సంవత్సరాలు ఆలస్యం చేశారు. రాష్ట్ర వాటా రూ.6,600 కోట్లు సహా కేంద్ర నిధులు విడుదల కాలేదు వారి నిర్వాకం వల్ల.

**సిగ్గులేదా బుగ్గనా బొంకడానికి?**

ఏపీకి తాము చేసిన నష్టాన్ని వదిలిపెట్టి కూటమిది అసమర్థ, విధ్వంస పాలన అని వదరుతున్నారు బుగ్గన. అసలు విధ్వంసం వారి హయాంలోనే జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం ఆపేయడం వల్ల రూ.2 లక్షల కోట్ల సంపద సృష్టి అవకాశం, 7 లక్షల ఉద్యోగాలు కోల్పోయాం. అక్రమ ఇసుక తవ్వకాలతో రూ.7,000 కోట్ల నష్టం. ఖనిజ దోపిడీతో రూ.9,750 కోట్ల నష్టం. మడ అడవుల విధ్వంసంతో రూ.5 కోట్ల జరిమానా. ఇలా అంతా విధ్వంసమే. 33 సంస్థలనుంచి రూ.4,738 కోట్ల నిధులు దారి మళ్లించారు. స్త్రీనిధి (రూ.750 కోట్లు), మారిటైం బోర్డు (రూ.1,200 కోట్లు) మొదలైనవి. ఇది వైసీపీ అసమర్థత, లూటీకి నిదర్శనం. ఈ విధ్వంసకర పాలన శ్వేతపత్రం ద్వారా బయటపడింది. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపణలు వింటే కోపం రాకుండా ఉండదు. వాస్తవాలు దాచిపెట్టి ప్రజల ముందు అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడం అలవాటైంది. కూటమి చూపిస్తున్నవి కాగ్ లెక్కలు, ఆర్థిక శాఖ రిపోర్టులు. అవి అర్థం కాకపోతే అడగాలి, కానీ “పిచ్చి లెక్కలు” అనడం ఆయన అసమర్థతకు నిదర్శనం.

**టీడీపీ హయాంలో అభివృద్ధి వేగవంతం**

టీడీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే వేగంగా ఎదిగింది. వైసీపీ వచ్చిన తర్వాత రాష్ట్రం ఆగిపోయింది. ప్రగతి పడిపోయింది. ఇది వాస్తవం. 2019-24లో వృద్ధి అద్భుతమని వైసీపీ నేతలు చెప్పుకుంటారు. కానీ వారి పాలనలోనే రాష్ట్రం నెగటివ్ గ్రోత్ నమోదు చేసింది. టీడీపీ వేసిన పునాదుల మీదే రాష్ట్రం నడిచింది. వైసీపీ ఐదేళ్ల పాలన ఆ వ్యవస్థను గందరగోళంలోకి నెట్టింది. వైసీపీ హయాంలో “గ్రోత్ వచ్చింది” అనడం పూర్తిగా తప్పుదోవ పట్టించడం. జగన్ పాలనలో తలసరి ఆదాయం తగ్గింది, ప్రజల చేతిలో డబ్బు లేదు. కానీ పన్నులు మాత్రం భారీగా పెంచారు. కరెంట్, ఇసుక, ఆర్టీసీ, మున్సిపల్ చెత్త.. ఇలా ఏది చూసినా ప్రజలపై భారమే పడింది. అలాంటి చరిత్ర కలిగిన వైసీపీ నేతలు టీడీపీని ప్రశ్నించడం విడ్డూరం. వైసీపీ నేతలు “మేం తక్కువ అప్పులు చేశాం” అనడం పెద్ద అబద్ధం. పోలవరం గురించి మాట్లాడే హక్కే వైసీపీకి లేదు. టీడీపీ వేగంగా సాగించిన ప్రాజెక్ట్‌ను ప్రతీకారంతో రివర్స్ టెండరింగ్ చేసి నిలిపేశారు. ఆ నిర్ణయంతో ఖర్చులు పెరిగాయి, నష్టాలు పెరిగాయి. కేంద్రం కూడా నిధుల విషయంలో వెనక్కి తగ్గింది. ఇది రాష్ట్రానికి వైసీపీ చేసిన అతిపెద్ద ద్రోహం.

**అమరావతికి గ్రహణం**

అమరావతి విషయంలోనూ ఇదే జరిగింది. రాజధాని పనులు పూర్తిగా ఆపి రాష్ట్ర భవిష్యత్తుకే అడ్డుకట్ట వేశారు. అంతర్జాతీయ ప్రమాణాల నగరాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పాడుచేశారు. ఉద్యోగాలు పోయాయి, పెట్టుబడులు పోయాయి, అభివృద్ధి దెబ్బతింది. ఇవన్నీ వైసీపీ పాలనవల్లే. ఇంత నష్టం చేసి ఇప్పుడు వచ్చి టీడీపీని విమర్శించడం సిగ్గు లేనితనమే. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లింది టీడీపీ.. వెనక్కి నెట్టింది వైసీపీ. బుగ్గన ముందు మీ ప్రభుత్వ ఐదేళ్ల పనితీరును చూసుకుని మాట్లాడాలి. టీడీపీ ప్రభుత్వం గత వైసీపీ విధ్వంసాన్ని సరిచేస్తూ, పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. అది గ్రహించాలి.

**- శాంతి జలసూత్రం,**
**టీడీపీ అనలిస్ట్, నాలెడ్జ్ సెంటర్**

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యంగా సాగుదాం

- విద్య, వైద్యంలో చిత్తూరు అగ్రగామిగా నిలవాలి
- పథకాలు అర్హులైన నిరుపేదలకు అందజేయాలి
- 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్



చిత్తూరు (చైతన్యరథం): భారత ప్రధాని నరేంద్రమోదీ సంక ల్పం వికసిత్ భారత్-2047, ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగుదామని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. బుధ వారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్తూరు నగర మేయర్ అముదలతో కలిసి వైద్య ఆరోగ్యం, విద్యకు సంబంధించిన పథకాలు, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్‌జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్‌లపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలపై ఇదివరకే వివిధ జిల్లాలలో సమీక్ష నిర్వహించాం. చిత్తూరు జిల్లాకు రావడం ఇది రెండో సారి. ఈ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించడం మన లక్ష్యమ న్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ సంకల్పంతో మన దేశ అభివృద్ధికి కృషిచేస్తున్నారని, మన రాష్ట్రం లో ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో అగ్రగామి రాష్ట్రంగా అన్నీ రంగాల్లో ముందుండే విధంగా తయారు చేసేందుకు విజన్-2047 కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. విద్య, వైద్య స్వర్ణాం ధ్ర లక్ష్య సాధనలో చిత్తూరు జిల్లా అగ్రగామిగా నిలవాలి. స్వర్ణాం ధ్ర, వికసిత్ భారత్ సంకల్పానికి అనుగుణంగా విద్య, వైద్య రంగం లో చిత్తూరు జిల్లా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవతో ఆరోగ్య చిత్తూరు జిల్లా ముందు వరుసలో ఉండే విధంగా అధికారులు పనిచేయా లని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణం గా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టిసారిస్తుందని, మాతా శిశు మరణాల రేటును తగ్గించడంపై అధికారులకు సూచనలు చేసినట్లు వెల్లడించారు. సీజనల్ వ్యాధు లకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాసులు, జిల్లా వైద్య శాఖ అధికారి సుధారాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీఈవో వరలక్ష్మి, సర్వశిక్షా అభియాన్ అధికారి వెంకటరమణ, డ్వామా పీడీ, రవికుమార్, విద్యుత్ అధికారి ఇస్మాయిల్, వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, హౌసింగ్ పీడీ సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.

# దొంగ చేతికి తాళం.. పరకామణి కేసే నిదర్శనం

**జగన్‌రెడ్డికి చిన్న చోరీగా కనిపించడం సిగ్గుచేటు**
**హిందూ మతంపై ఉన్న ద్వేషాన్ని స్పష్టం చేస్తోంది**
**టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



మంగళగిరి (చైతన్యరథం): దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమి జరుగుతుందో పరకామణి కేసే నిదర్శనమని టీటీడీ బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మండిపడ్డారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి పరకామణి కేసును చిన్న దొంగతనంగా అభివర్ణించిన ఆయన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకామణి వ్యవహారం భక్తుల విశ్వాసానికి సంబంధించిన అత్యంత పవిత్రమైన విషయం. దానిపై జగన్ చేసిన వ్యాఖ్యలు హిందూ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. టీటీడీలో డబ్బులు లెక్కిం చేందుకు వెళ్లిన వ్యక్తులు వందల కోట్లు దోచుకుంటే దాన్ని చిన్న దొంగతనం అని చెప్పడం జగన్ హిందూ మతంపై ఉన్న ద్వేషాన్ని బయటపెడుతోందని వ్యాఖ్యానించారు. తాను నమ్మే మతంలో ఇలాంటి సంఘటన జరిగితే జగన్ ఇదే వ్యాఖ్యలు చేసేవారా? అని ప్రశ్నించారు. పరకామణి కేసులో జగన్‌తో పాటు సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరుల పాత్ర కూడా ఉన్నట్లు స్పష్టం అవు తోంది. ఫిర్యాదుదారుడిని హతమార్చడం, బోర్డు సభ్యులు, బీజేపీ నేతలను బెదిరించడం వంటి పరిస్థితులు బయటపడుతున్నాయి. నిజాలు చెప్పే వారిని వేధించడం, బెదిరించడం వైసీపీకి పరిపాటి గా మారిందని ధ్వజమెత్తారు. ఇలాంటి నికృష్ట కార్యక్రమాలు చేసే వారు ప్రజాసేవకులుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి అవ మానమన్నారు. హిందూ సంప్రదాయాలపై జగన్‌కు విశ్వాసం లేదన్న ఆయన.. సీఎంగా ఉన్న సమయంలో కూడా తిరుమలకు ఉత్సవాలకు ఒంటరిగా వెళ్లడం దానికి ఉదాహరణ అని పేర్కొ న్నారు. పరకామణి కేసులో జరిగిన రాజీ కూడా పెద్ద కుట్రలో భాగమేనని, దొంగతనంలో పాలుపంచుకున్న వారిని రక్షించేందుకే ఈ నాటకం జరిగిందని విమర్శించారు. రూ.16 వేల జీతం పొందే ఉద్యోగి వందల కోట్లు ఎలా సంపాదించాడన్న దానిపై గత ప్రభుత్వ పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేవుడికి రూ.14 కోట్లను ఒక్కసారిగా దానం చేయాలని ఒత్తిడి తెచ్చి, విషయాన్ని మసకబార్చేందుకు ప్రయత్నించారని ఆరోపించా రు. కేసులో నిందితుడు రవి ఇచ్చిన ప్రకటన కూడా అను మానాస్పదమని, అతనిపై ఒత్తిడి తీసుకువచ్చి మరొకరిని రక్షించేం దుకు అలా మాట్లాడించారా అన్న సందేహం కలుగుతుందన్నారు. పరకామణి విషయంలో జగన్ తప్పకుండా హిందువులకు క్షమా పణ చెప్పాలని, ఈ కేసులో అసలు నిజాలు వెలుగు చూడాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. దొంగలు దొంగతనం చేసి పంచుకున్న పెద్ద కుట్ర ఇది. వెంకటేశ్వర స్వామి దీనిని చూస్తు న్నాడు. ఆలస్యమైనా శిక్ష తప్పదని హెచ్చరించారు.

# తుది దశలో పోలవరం నిర్మాణం

**17 నెలల్లో 12 శాతం పనులు పూర్తి - మొత్తంగా 88 శాతం చేసిన కూటమి ప్రభుత్వం - జగన్‌రెడ్డి హయాంలో 3.6 శాతమే పనులు**

ఆంధ్రుల జీవనాడిగా పిలవబడే పోలవరం ప్రాజెక్ట్ కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో మరోసారి పునరుజ్జీవం పోసుకుంది. 2019-2024 మధ్యకాలంలో అప్పటి అసమర్థ ప్రభుత్వం చేతకానితనం వల్ల పోలవరం ప్రాజెక్టును వరదల్లో ముంచేశారు. ఐదేళ్లల్లో ఒక్క అడుగు కూడా ముందుకుపడలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు, సాంకేతిక లోపాల వంటి సమస్యల గుర్తించి పరిష్కరిస్తూ ఈ 17 నెలల్లోనే ప్రాజెక్ట్ పనులను 88 శాతానికి తీసుకెళ్లి పూర్తి చేసింది. రూ.1900 కోట్లు ఆదివాసీ గిరిజనులకు వారి ఖాతాల్లో జమ చేసింది. 2024లో సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే పోలవరం, సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఏడాదిలోమూడు సార్లు ప్రాజెక్ట్‌నుక్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రతి విభాగంపై లోతుగా సమీక్ష నిర్వహించారు. స్పష్టమైనటైమ్‌లైన్, పనుల వారీగా షెడ్యూల్ విడుదల చేశారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తిచేయాలని డెడ్‌లైన్ పెట్టారు.

2014-2019 మధ్య రికార్డ్ స్థాయిలో పనులు

2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వంలో శరవేగంగా సాగిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దాదాపు 72 శాతం పనులు పూర్తి చేసుకుంది. రూ.11,762.47 కోట్లు అప్పటి చంద్రబాబు ప్రభు త్వం ఖర్చు చేసింది. ముంపు కాలనీల కోసం ఆర్ అండ్ ఆర్‌కు రూ.4,144 కోట్లు ఖర్చు చేసింది. 50 లక్షల క్యూసెక్కుల ప్రవా హాల నదిని డైవర్ట్ చేసే ప్రాజెక్ట్ నిర్మించారు. 100 మీటర్ల డెప్త్ ఉండే డయా ఫ్రమ్ వాల్ నిర్మించారు. 20 మీటర్ల ఎత్తు, 15 మీటర్ల వెడల్పు ఉన్న అతి భారీ గేట్లు అమర్చారు. 354 కిలోమీ టర్ల పొడవున్న కుడి, ఎడమ కాలువల నిర్మాణ పనులు శరవేగం గా జరుగుతున్నాయి. కుడి కాలువ పనులు పూర్తి అయ్యాయి. ఎడ మ కాలువ పనులు దశల వారీగా జరుగుతున్నాయి. 24 గంటల్లో 32,315 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసి గిన్నిస్ రికార్డ్ సాధించారు. ఏ ప్రాజెక్టులోనూ నిర్వహించని కాంక్రీట్ పనులు పోలవరంలో చేపట్టారు.

**పోలవరానికి ఆది నుంచి అడ్డుపడుతున్న వైఎస్, జగన్**

జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టులను వైఎస్ ధన యజ్ఞం లా మార్చారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 2004లో స్పిల్ వేకు మధుకాన్, శీనయ్య కంపెనీలు టెండర్లు దక్కించుకున్నాయి. కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా 2009లో మధుకాన్ సంస్థకు అప్పగించిన పనులు రద్దు చేశారు. హెడ్ వర్క్స్‌ను నిర్లక్ష్యం చేసి కమీషన్లు వచ్చే కాలువల పనులపై దృష్టి పెట్టారు. వైఎస్ఆర్ హయాంలో ఖర్చు చేసింది రూ.423 కోట్లు మాత్రమే. 2004 నుంచి 2014 వరకు పనుల్లో 5 శాతం పురోగతి మాత్రమే సాధించింది. రైతులకు పరిహారం ఇవ్వలేదు. అలాగే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ కొత్త కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల 15 నెలలకు పైగా పనులు నిలిచిపోయాయి. ప్రమాణ స్వీకారం చేసిన రోజే పనులు నిలిపివేశాడు. కాంట్రాక్టర్‌ను వెళ్లగొట్టాడు. కాఫర్ డ్యాంలలో గ్యాప్‌లు పూర్తి చేయకపోవడం వల్ల 2020 సెప్టెంబర్‌లో వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతింది. నీతి ఆయోగ్ నియమించిన ఐఐటీ హైదరాబాద్ కూడా జగన్ తప్పిదం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందని స్పష్టం చేసింది. జగన్ అసమర్థ త కారణంగా గైడ్‌బండ్ కుంగిపోయింది. రూ.80 కోట్లతో నిర్మించి న ఈ గైడ్‌బండ్ నిరుపయోగంగా మారింది. 2014లో ముంపున కు గురయ్యే ఏడు మండలాలను కలిపాకే సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. అదే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేదని చేతులు దులుపుకున్నారు.

**నిధులు దారిమళ్లించిన జగన్**

ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చిన రూ.3,385 కోట్లనూ జగన్ దారి మళ్లించారు. నిర్వాసితులకు ఇస్తానని ఎకరాకు రూ.15 లక్షలు, అదనంగా చెల్లిస్తానన్న రూ.5 లక్షలు కూడా చెల్లించలేదు. రివర్స్ టెండర్ విధానంలో రూ.600 కోట్లకు పైగా ఆదా చేశామన్న జగన్... ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి రూ.25 వేల కోట్ల మేర నష్టాన్ని తీసుకొచ్చారు. నదుల అనుసంధానానికి పోలవరం గుండెలాంటి ది. అలాంటి ప్రాజెక్టుకు జగన్ శాపంలా మారారు. పోలవరం నిర్మాణంలో జాప్యం కారణంగా రైతులకు రూ.45,000 కోట్ల మేర పంట నష్టం వాటిల్లింది. సవరించిన రూ.55,548 కోట్ల అంచనా వ్యయం మరో 33 శాతం పెరిగింది. దీనికంతటికి జగన్ దోపిడీ విధానం, అసమర్థతలే కారణం.

**పోలవరం కల సాకారం దిశగా..**

2027 గోదావరి పుష్కరాల నాటికి మొత్తం పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. పోల వరం కుడి, ఎడమ కాలువల పనులతో పాటు నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం, పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావాస కాలనీల నిర్మాణం వంటి పనులు చకచకా సాగుతున్నా యి. ఏపీ బడ్జెట్‌లో పోలవరంకు రూ.6,705 కోట్లు కేటాయించి పనులు చేస్తున్నాం. ఆదివాసీ నిర్వాసిత గిరిజనులకు సహాయ పునరావా సం, భూసేకరణ పనులు 2019 నాటికి 18.66 శాతం జరగ్గా.. జగన్ ఐదేళ్ల పాలనలో 3.6 శాతమే జరిగింది. ఇప్పుడు చంద్రబా బు సర్కారు వచ్చిన 17 నెలల కాలంలోనే.. 2.56 శాతం మేర భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాల పనులు 25.11 శాతానికి చేరాయి. రూ.990 కోట్ల వ్యయంతో 1.396 కిలోమీటర్ల పొడవైన కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం 2025 జనవరిలో ప్రారంభమైంది. ఇప్పటికే 70 శాతం పనులు పూర్తయ్యాయి. గైడ్ వాల్ కాంక్రీట్ పనులు 2024 నవంబర్లో మొదలయ్యాయి. ఎగు వ, దిగువ కాఫర్ డ్యామ్‌ల నిర్మాణం వేగవంతమైంది. సీపేజీ నివారణకు బట్రెస్ డ్యామ్ నిర్మాణానికి కేంద్ర జలసంఘం 2025 ఏప్రిల్లో ఆమోదం తెలిపింది. ఐదేళ్ల విరామం తర్వాత, ఎడమ కాలువ పనులు 2025లో ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. సుమారు రూ.1200 కోట్లతో 8 దశలో పనులు జరుగుతున్నాయి. చంద్రబాబు కేంద్రంతో సమన్వయం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,157 కోట్ల అడ్వాన్స్ నిధులను సమకూ ర్చారు. 2025 మార్చి నాటికి రూ.5,512 కోట్లు విడుదలయ్యా యి. ఇది ఒక ఆర్థిక సంవత్సరంలో అత్యధికం. రూ. 30,436. 95 కోట్లతో కొత్త డీపీఆర్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.6,270 కోట్లతో ఆదివాసి గిరిజన నిర్వాసితులకు పునరావా స ప్యాకేజీలు విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నా యి. గత జనవరిలో రూ.900 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతా ల్లో ప్రభుత్వం జమ చేసింది. తాజాగా రూ.1000 కోట్లు ఆది వాసి గిరిజనుల ఖాతాల్లోనే నేరుగా జమ చేసింది. ఇలా ఇప్పటివరకు కేవలం రూ.2,600 కోట్లు ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన ఆదివాసి గిరిజన కుటుంబాలకు అందజేశా రు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 2.91 లక్షల హెక్టార్లలో పంట సాగు, 540 గ్రామాలకు తాగునీరు, 28.5 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది. సీఎం చంద్రబాబు దృష్టిలో పోలవరం కేవలం ఒక సాగునీటి ప్రాజెక్ట్ కాదు.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలిచే ఒక జీవనాడి. ప్రాజెక్టు పూర్త యితే 194 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చవచ్చు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే దిశలో ఒక భగీరథ యత్నంగా పోలవరం నిలుస్తోంది.

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్

## వేద పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తా : అయ్యన్నపాత్రుడు



అనపర్తి (చైతన్యరథం): సీఎంను ఒప్పించి జిల్లాకు వేద పాఠశాలను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని రాష్ట్ర శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపర్తిలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు కూడా వేద పండితులను తయారు చేయాలని తెలిపారు. జిల్లాకు వేద పాఠశాలను నడిపే విధంగా వేద పండితులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజినీర్లు, డాక్టర్లు ఉన్నట్టే వేద పండితులను కూడా తయారు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. హిందూ సంప్రదాయాలను ప్రతిబింబించాల్సిన అవసరం తమపై ఉందని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆయన వెంట అనపర్తి మండపేట, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యేలు రామకృష్ణారెడ్డి, జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్సీ వీర్రాజు, గోదావరి తూర్పు డెల్టా కమిటీ చైర్మన్ ఎం. సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.


## రెవిన్యూ సేవలు ప్రజలకు చేరువ చేస్తున్న ప్రభుత్వం

- ●భూ వివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
- ●రూ.100కే వారసత్వ భూమి రిజిస్ట్రేషన్ కల్పించిన కూటమి ప్రభుత్వం
- ●నియోజకవర్గంలో అగ్రహారం, ఇనామ్ భూ సమస్యను పరిష్కరించాలి
- ●రెవిన్యూ అధికారులను ఆదేశించిన చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలోని చిన్న సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగే విధంగా 10 లక్షలు లోపు వారసత్వ ఆస్తి రిజిస్ట్రేషన్ కేవలం రూ.100 కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఆర్డీవో కే మధులత అధ్యక్షతన మంగళవారం జరిగిన రెవిన్యూ సమీక్ష సమావేశానికి చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఏపీని భూ వివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. రెవిన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువచేసే దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తుందన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీ సర్వే పూర్తిచేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజవర్గంలో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. నిషేధిత భూముల జాబితా 22(ఏ) లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని, గ్రీవెన్స్ లో ప్రజల నుండి వచ్చిన భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఉన్న అగ్రహారం, ఇనాం భూములను వెంటనే సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఇనాం భూముల సమస్యలను 2026 జనవరి నుండి మార్చి లోపు పరిష్కరిస్తామని అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం పని చేసి ఆయా రైతులకు హక్కులు కల్పించాలని తెలిపారు. భూములు రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే జాప్యం లేకుండా ఆటోమేటిక్గా ముటేషన్ పూర్తి చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర సేవలకు ప్రజలను కార్యాలు చుట్టూ తిప్పుకోకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా రెవెన్యూ అధికారులు భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం నిబంధన అతిక్రమించిన అక్రమాలకు పాల్పడిన అటువంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, తాసిల్దార్ లు, కూటమి నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పెరుగుతున్న స్క్రబ్ టైఫస్ కేసులు




ఆంధ్రప్రదేశ్లో ఆందోళన కలిగిస్తోన్న 'స్క్రబ్ టైఫస్'పై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. వ్యాధి నియంత్రణే లక్ష్యంగా సమగ్ర అధ్యయనం కోసం జాతీయస్థాయి నిపుణులతో టాస్క్ఫోర్స్ ఏర్పాటు చేస్తోంది. 'స్క్రబ్ టైఫస్'పై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు.. వైద్యారోగ్యశాఖకు కీలక సూచనలు చేశారు. అపరిశుభ్రతే అసలు జబ్బన్నారు. ఈ అపరిశుభ్రతే అనేక వ్యాధులను మూలకారణమని.. పరిశుభ్రతపై ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవేర్నెస్ వచ్చినప్పుడే.. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

స్క్రబ్ టైఫస్' వ్యాధిని తేలిగ్గా తీసుకోవద్దని అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు చంద్రబాబు. తక్షణమే జాతీయ-అంతర్జాతీయ నిపుణులతో చర్చించి.. పరిష్కార మార్గాన్ని కనుక్కోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, వ్యాధి వ్యాప్తికి గల కారణాలేంటో విశ్లేషించి.. నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. ప్రత్యేక టాస్క్ఫోర్స్ ఇచ్చే నివేదిక ఆధారంగా వ్యాధి నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలుచేయాలని దిశానిర్దేశం చేశారు చంద్రబాబు.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1592 'స్క్రబ్ టైఫస్' కేసులు రికార్డైనట్టు సీఎంకి నివేదించారు అధికారులు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు నమోదైనట్టు చెప్పారు. అయితే, 'స్క్రబ్ టైఫస్'తో మరణించినట్టు ఎక్కడా నిర్ధారణ కాలేదన్నారు. అనుమానిత మరణాలుగా నమోదైన 9 కేసులను పరిశీలించగా.. అవన్నీ తీవ్ర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగానే జరిగినట్టు తేలిందన్నారు. 'స్క్రబ్ టైఫస్'పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యబృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పుకొచ్చారు.

గతేడాదితో పోలిస్తే.. సీజన్ వ్యాధులు 48శాతం తగ్గాయి. అయితే, పరిశుభ్రతను పెంచడం ద్వారా సీజనల్ వ్యాధుల్ని సున్నా స్థాయికి తీసుకురావాలని లక్ష్యాన్ని విధించారు చంద్రబాబు. అపరిశుభ్రతే.. సమాజంలో అతిపెద్ద జబ్బని.. దానిపై యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు సీఎం. ఏదేమైనా, చాపకింద నీరూగా, తలగడ లోపల నల్లిలా.. విస్తరిస్తోన్న స్క్రబ్ టైఫస్పై జాగ్రత్త తప్పనిసరి.

ఆంధ్రప్రదేశ్లో స్క్రబ్ టైఫస్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ ఏడాది రాష్ట్రంలో ఇప్పటివరకు 1,566 కేసులు నమోదయ్యాయి. ఈ వ్యాధి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 9 అనుమానిత మరణాలు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రభుత్వం చేస్తున్న మంచిని చెప్పండి

**●ప్రజలకు జరుగుతున్న మేలుని వివరించండి : గిడ్డి ఈశ్వరి**



అరకు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి నేటి వరకు ప్రజల సంక్షేమం, గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి జరిగిన మంచి గురించి వివరించి వారి మనసుల్లో స్థానాలను పరిచయం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి చెప్పారు. కొయ్యూరులో బుధవారం కొయ్యూరులో ఆ మండల తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాబోయే స్థానిక ఎన్నికలపై సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రేణులకు పలు సూచనలు చేశారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలియజేసిన అభిప్రాయాలను విన్న అనంతరం ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఆదివాసీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని చెప్పారు. ఎప్పుడూ లేని విధంగా కుటుంబానికి ఆసరాగా నిలిచే వృద్ధులకు రూ.4000 వికలాంగులకు రూ.6000 దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10,000 నుంచి 15,000 సామాజిక పెన్షన్ ఇస్తూ పెద్దన్నగా నిలుస్తుందన్నారు. ఇవి మాత్రమే కాకుండా కుటుంబంలో ఎంతమంది చదువుతూ ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదన్నారు. ఈరోజు పాఠశాలల్లోని సంస్కరణ తీసుకొచ్చారని వారి సమస్యలు నేరుగా పరిష్కరించే ప్రజా పాలన లాంటి వ్యవస్థలు చంద్రబాబునాయుడు స్థాపించారని గిరిజన పల్లెల్లో రహదారులు లేని ప్రతి ఊరికి రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు తల్లికి బాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఊరికి రోడ్లు నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

## సీఎంఆర్ఎఫ్ అందజేసిన ఎమ్మెల్యే బి.అశోక్



ఇచ్ఛాపురం (చైతన్యరథం): ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామానికి చెందిన కనిరెడ్డి హరికి రూ.4,77,247 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే బెందాళం అశోక్ లబ్ధిదారుడుకి అందజేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును కనిరెడ్డి హరికి అందజేశారు. సీఎంఆర్ఎఫ్ పేదలపాలిట అండగా నిలుస్తుందని, అనారోగ్య సమస్యలు ఉన్నవారు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు సీఎం చంద్రబాబునాయుడు సీఎంఆర్ఎఫ్ పెద్దఎత్తున అందజేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి



వీరఘట్టం (చైతన్యరథం): మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో చేపట్టిన సైకిల్ ర్యాలీలో భాగంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం అంధకారమవుతుందని, సమాజంలో గౌరవం పోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి. కళాధర్, ఈగల్ ఏఎస్ఐ కృష్ణ మోహన్, ఈగల్ బృంద నాయకుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి మరో వందే భారత్ ట్రైన్

అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రజలకు రైల్వేశాఖ గుడ్న్యూస్ తెలిపింది. విజయవాడ-చెన్నై వందే భారత్ ఎక్స్ప్రెస్ సర్వీసుల్లో పలు మార్పులు చేస్తోంది. ఈ ట్రైన్ ఇప్పటివరకు విజయవాడ నుంచి చెన్నై వరకు మాత్రమే సర్వీసులు అందిస్తుండగా.. ఇప్పుడు దానికి పొడిగించారు. ఇది నర్సాపురం నుంచి చెన్నై వరకు సేవలు అందించనుంది. డిసెంబర్ 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనికి తగ్గట్లు రైల్వేశాఖ కొత్త షెడ్యూల్ను విడుదల చేసింది. నర్సాపురం ఎంపీ, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరావు వివరాలు ట్వీట్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో దురదృష్టకర సంఘటన

- గర్భిణీ స్త్రీ మృతి చెందడం అత్యంత బాధాకరం : ఎమ్మెల్యే వాసు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కొన్ని రోజులక్రితం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక గర్భిణీ ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం కారణంగా మరణించడం దురదృష్టకర సంఘటన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఈ విషయం నన్ను ఎంతగానో కలిచివేసిందని, తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వాసుపత్రి గైనిక్ వార్డ్‌ను ఎమ్మెల్యే వాసు బుధవారం ఉదయం సందర్శించి, రోగుల ఆరోగ్య పరిస్థితులపై విచారణ చేసారు. వైద్య సేవలు, సదుపాయా లపై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ... గర్భిణీ మరణించిన సంఘటన గురించి తెలియగానే, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆ ప్రసూతి వార్డు పరిస్థితి, ఇలాంటివి ఎన్ని జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయి అనే వివరాలు తెలుసుకున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం గెలిచినప్పటి నుండి ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, 'ఆరోగ్య రాజమండ్రి' నినాదంతో ముందుకు వెళ్తున్నామని ఇందులో భాగంగా, ఆసుపత్రి అభివృద్ధి కోసం చేస్తున్న పనుల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియాలని మీడియా ద్వారా చెబుతున్నానని ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. ఇప్పుడు ఆసుపత్రిని సందర్శించి, డాక్టర్లు ఇచ్చిన నివేదికలను పరిశీలించాక, ఆ అధిక రక్తస్రావంతో మరణించడం వంటి కేసులు చాలా అరుదుగా జరుగుతాయని వారు చెప్పారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ఔట్-పేషెంట్ (ఓపి) సంఖ్యతో పోలిస్తే, ప్రస్తుత ప్రభుత్వంలో ఎంతో వ్యత్యాసం ఉందని, సంఖ్య గణనీయంగా పెరిగిందని ఈ విషయాలను 2023, 2024, 2025 సంవత్సరాలలో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా గైనకాలజీ వార్డులో వచ్చి చూయించుకుంటున్న గర్భిణీల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న చికిత్స, అందిస్తున్న సేవల కారణంగా రాజమండ్రి ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం పెంచగలిగామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ట్రీట్ చేసే విధానాన్ని బట్టే సగం జబ్బు నయమవుతుంది. చికిత్స విషయంలో ఎలాంటి తేడాలు చేసినా, ఏ చిన్న అవకతవకలు జరిగినా, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయడంతో వారు కూడా అర్థం చేసుకున్నారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. కేవలం ఈ సమస్యలపై విచారణతోనే ఆగిపోవడం లేదని, ఆసుపత్రిలో సదుపాయాలు పెంచడానికి, మంచి వైద్య పరికరాలు తీసుకురావడానికి కష్టపడుతున్నామని, పేదవాడికి కూడా ప్రైవేట్ ఆసుపత్రిలో లాంటి వైద్యం ఉచితంగా అందాలనేది కూటమి ప్రభుత్వ సంకల్పం అని ఆయన స్పష్టంచేసారు.

మాజీ ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యల గురించి ఎమ్మెల్యే వాసు ప్రస్తావించారు. రాజకీయాల్లో గెలవడం, ఓడడం అనేది సర్వసాధారణమని, దాని గురించి అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అయితే మొన్నటి వరకు ఈవీఎంలు అన్నాడు. ఈవీఎంల గురించి 'మీకేమైనా అనుమానాలు ఉంటే మోదీ గారిని అడగండి' అని మేము చెప్పగానే, ఈవీఎంలు అనడం మానేశాడని గుర్తుచేశారు. ఇప్పుడేమో 'డబ్బులు పంచి నెగ్గాం' అని అంటున్నాడు. నేను డబ్బులు పంచి నెగ్గితే, మరి గతంలో జగన్ ఎలా నెగ్గారని ఆయన ప్రశ్నించారు. భరత్ ఏదేదో మాట్లాడుతున్నారని, ఆయనే కాదు, ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, నేను పట్టించుకోనని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న కూటమి ప్రభుత్వానికి, నాకు ప్రజా సేవ తప్ప వేరే ధ్యాస లేదు. నా పూర్తి దృష్టి రాజమండ్రి అభివృద్ధిపై, ప్రజల సమస్యల పరిష్కారంపైనే ఉంటుందని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు.

## వైద్య రంగానికి అగ్ర తాంబూలం : నసీర్

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అగ్ర తాంబూలమిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో రూ.1.58 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గుంటూర తూర్పు నియోజకవర్గానికి చెందిన మేకా శాంతకుమారి, తమన్నా సుజాత, గుంటి సంధ్యారాణి అనారోగ్యానికి గురై ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందారు. వీరు నిరుపేదలు కావడంతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.7 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ అందించామని తెలిపారు. ఏ ఒక్కరికీ వైద్య సేవలు దూరం కాకూడదనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. వైద్య రంగానికి వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సంజీవనిగా ఉన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో అన్ని విభాగాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం దాతల సాయంతో ఆధునిక పరికాలను సమకూర్చామని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు.

## సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై చింతమనేని సమీక్ష



దెందులూరు (చైతన్యరథం): ఏలూరు రూరల్ మండలాల విస్తృత స్థాయి సమీక్ష సమావేశం బుధవారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును చింతమనేని ప్రభాకర్ వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులతో చర్చించి సమీక్షించారు. పెదపాడు మండలం పెదపాడు నుంచి వట్లూరు 6.79 కిలోమీటర్లు రహదారి నిర్మాణానికి రూ.3.74 కోట్లతో మంజూరు చేశామని, పెదవేగి మండలం విజయరాయి పెదవేగి ఆర్ అండ్ బి రోడ్డు టు సూర్యారావుపేట ఒక కిలోమీటర్ రోడ్డును రూ.55 లక్షలు, పెదవేగి మండలం దుగ్గిరాల నుండి చుట్టగుంటకు 3.65 కిలోమీటర్ల రహదారి రూ.2 కోట్ల నిధులతో మంజూరు చేశామని, ఏలూరు రూరల్ కాట్లంపూడి విలేజ్ రోడ్ 2.04 కిలోమీటర్లుకి గాను రూ.1.13 కోట్లతో రహదారి నిర్మాణం, ఏలూరు రూరల్ కొమడవోలు ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ అప్రోచ్ రోడ్ 1.32 కిలోమీటర్లు గాను రూ.73 లక్షలు మంజూరు చేశామని, దెందులూరు మండలం చల్ల చింతలపూడి నుంచి కండ్రిగ నరసింహపురం వయా తిమ్మన్నగూడెం 2.5 కిలోమీటర్లు రహదారి రూ.1.38 కోట్లు, దెందులూరు మండలం నేషనల్ హైవే నుంచి ఉండ్రాజవరం 77/16 కిలోమీటర్ల ఎన్ హెచ్ ఫైవ్ 2.13 కిలోమీటర్లు రహదారికి రూ.1.17 కోట్ల తో మంజూరు చేశామని టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని త్వరలోనే రహదారుల నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దీపం2 పథకం ద్వారా రావలసిన డబ్బులు అందని లబ్ధిదారులు స్థానిక సచివాలయంలో తమ సమస్య నమోదు చేయాలని, తద్వారా అధికారులు పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. అలాగే గుంతలు పడిన రహదారులు వెంటనే పూడ్చేల అధికారులకు ఆదేశాలు జారీచేశామని, ఈ ప్రక్రియ ఆల్రెడీ మొదలైందన్నారు.

## రోగులకు త్వరితగతిన సేవలు అందించాలి : ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రోగులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరితగతిన సేవలు అందించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కడియం ప్రభుత్వ హాస్పటల్ సిహెచ్‌సి సెంటర్‌ను ఎమ్మెల్యే గోరంట్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బారులు తీరి నిరీక్షిస్తున్న రోగులకు సత్వరమే వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. హాస్పటల్లో సిబ్బంది కొరత ఉందని తెలుపగా హాస్పటల్ సిబ్బందిపై నివేదిక అందించాలని సూచించారు. ఆ క్రమంలో అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి హాస్పటల్ నందు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం హాస్పిటల్ సూపరెండెంట్ జి.రత్నమాధురితో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో వైద్య సదుపాయం బాధితులకు సత్వరమే అందాలని ఆ రీతిగా వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. స్క్రబ్ టైఫాస్ వంటి వ్యాధులకు పరీక్షలు చేసేందుకు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాలను ఆరా తీశారు. వారితోపాటు ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం తదితరులు ఉన్నారు.

## ఏలూరు పార్లమెంట్ అభివృద్ధి పైనే దృష్టి : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు/ఢిల్లీ (చైతన్యరథం): ఏలూరు పార్లమెంటు పరిధిలో కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న పనుల సాధనకు, కొత్త అభివృద్ధి పనుల మంజూరుకు పార్లమెంటు శీతాకాల సమావేశాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చక్కగా ఉపయోగించుకుంటున్నారు. పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటూనే సమయం దొరికినప్పుడల్లా వివిధ శాఖల మంత్రులను కలుస్తూ ఏలూరు పరిధిలోని పెండింగ్ పనులను, అర్జీలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత పదిరోజులుగా ఢిల్లీలో పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొంటూ ఏలూరు పార్లమెంట్ కు సంబంధించిన వివిధ పెండింగ్ పనులను, కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన విషయాలను వివరించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఏలూరు- జంగారెడ్డిగూడెం రోడ్డు జాతీయ రహదారిగా విస్తరించాల్సిన అవసరాన్ని గట్టిగా చెప్పినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలియజేసారు. ఈ రహదారిపై ప్రధానమంత్రికి కూడా లేఖ రాసినట్లు, త్వరలో ప్రధాని అపాయింట్మెంట్ తీసుకుని కలిసి ఏలూరు- జంగారెడ్డిగూడెం రహదారిపై మాట్లాడానున్నట్లు ఎంపీ వెల్లడించారు. అదేవిధంగా కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ డీపీఆర్ ఆమోదించి త్వరగా పనులు మొదలు పెట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేయగా, వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ రైల్వే లైన్‌పై నిర్ణయం తీసుకోనున్నట్లు కేంద్రమంత్రి తెలియచేసినట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో ఎక్కువగా సాగు చేస్తున్న పామాయిల్ రైతుల ప్రయోజనార్థం ముడి పామాయిల్‌పై ఇంపోర్ట్ డ్యూటీని మరో 10 శాతం పెంచాల్సిందిగా కేంద్ర వాణిజ్య మంత్రిని కోరినట్లు తెలిపారు. మూతపడిన ఏలూరు, కొత్తూరులోని జ్యూట్ మిల్లు ఉద్యోగులు ఇటీవల తనని కలిసి ఈఎస్ఐ నుంచి రావాల్సిన ప్రయోజనాలు కోసం ఇచ్చిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి తీసుకెళ్లగా మంత్రికి సానుకూలంగా స్పందించారని త్వరలోనే వారి బకాయిలు విడుదల అవకాశం ఉందని ఎంపీ తెలిపారు.

## ప్రజాహితమే తన అభిమతం : ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): ప్రజాహితమే తన అభిమతమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే ప్రజలకు మరిన్ని మేళ్ళుచేకూర్చేందుకు కంకణం కట్టుకున్నామని ఆయన వెల్లడించారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన... తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం వారినుండి వినతులు స్వీకరించి, సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. దానిలో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. అలాగే ప్రజాసమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

## ఆలయాల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సౌమ్య



నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం పరిశీలించారు. సీజీఎఫ్ నిధులు రూ.1.30 కోట్లతో చేపట్టిన నాలుగు ఉప ఆలయాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులు అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటూనే పనులను త్వరగా పూర్తి చేయాలని ఈవో సురేశ్కు సూచించారు. కోనేరు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. శివాలయానికి చెందిన మారేడు వనాన్ని ఆమె పరిశీలించారు. దేవాలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీ రాఘవ కుమార్, టీడీపీ నాయకులు ఆమెతో ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యార్థినిలకు వైద్య చికిత్సలు



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు వసతి గృహాలలోని బాలికలకు వైద్య చికిత్సలు అందించారు. మంగళవారం రాత్రి దావాజీగూడెం గ్రామంలోని ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాలను ఎమ్మెల్యే వెంకట్రావు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని కొందరు బాలికలు చర్మ సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్నట్లు ఎమ్మెల్యేకు తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేసి బాలికలకు సరైన వైద్యం అందించాలని ఆదేశించారు. గన్నవరం సామాజిక వైద్యశాలలో చర్మవ్యాధుల నిపుణులు లేకపోవడంతో గుడివాడ ఏరియా వైద్యశాల నుంచి డాక్టర్ సుగుణావతిని డిప్యూటేషన్పై పిలిపించి బుధవారం ఉదయం రెండు హాస్టల్స్లోను వైద్య శిబిరం నిర్వహించారు. నేడు ఎస్సీ హాస్టల్లో 18 మంది బాలికలకు చర్మ సంబంధ వ్యాధులతో బాధపడుతుండగా వారికి చికిత్స చేసి మందులు అందజేశారు. బీసీ బాలికల వసతి గృహంలో మొత్తం 120 మందిలో 31 మందికి వైద్య చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ షహనాజ్, ఎంపీడీవో స్వర్ణలత, ఈవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించి తమకు వైద్య సాయం అందించిన ఎమ్మెల్యే వెంకట్రావుకు బాలికల కృతజ్ఞతలు తెలిపారు.

## గుడివాడలో ఘనంగా ఐక్య క్రిస్మస్ ఉత్సవ మిలాప్ 2025

● వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా

గుడివాడ (చైతన్యరథం): గుడివాడ పట్టణం ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్లో మాదిగ ఉద్యోగులు మరియు బంధువులు ఉపకులాల ఆధ్వర్యంలో... 16వ ఐక్య క్రిస్మస్ ఉత్సవ మిలాప్ 2025 వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్, గుడివాడ, పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏపీ ఎమ్ఆర్పీఎస్ అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సంఘ పెద్దలతో కలిసి జవహర్, ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజా క్రిస్మస్ క్యాండిల్ సర్వీస్ చేస్తూ, సెమీ క్రిస్మస్ కేక్కట్ చేసి విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ మాట్లాడుతూ... ఐక్యంగా ముందుకు సాగుతూ, కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గుడివాడలో ఘనంగా జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. పిల్లల చదువులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టి, వారి బంగారు భవితకు బాటలు వేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ... ప్రేమను పంచుతూ మనకున్న దాంట్లో పొరుగు వారికి సాయం చేయడమే క్రిస్మస్ నిర్వచనం అన్నారు. పరిశుద్ధ గ్రంథం చూపిన మార్గంలో పయనించే వారే నిజమైన క్రైస్తవుడని, వారి మనసుల్లో క్రీస్తు ఉంటాడని కుమార్ రాజా అన్నారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ ముందే వచ్చిందా అన్నట్లు నేడు జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గుడివాడలో ఎప్పుడూ చూడని అభివృద్ధి మనం చూస్తున్నామంటే అది దేవదేవుడి దీవెనల ఫలితమేనన్నారు. వేడుకల్లో భాగంగా క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నారా లోకేష్ అమెరికా పర్యటనతో ఏపీకి వేల కోట్ల పెట్టుబడులు : మన్నవ మోహనకృష్ణ

● అమెరికా పర్యటనలో లోకేష్తో కలిసి పాల్గొన్న ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనే దార్శనిక లక్ష్యంతో ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన అమెరికా పర్యటనలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి లోకేష్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని అన్నారు. అమెరికాలో జెట్ లాగ్ను సైతం లెక్కచేయకుండా మంత్రి నారా లోకేష్ ఉదయం నుంచి రాత్రి దాకా దిగ్గజ కంపెనీల సీఈవోలతో బ్యాక్ టూ బ్యాక్ వరుస మీటింగ్లు జరిపి ఆంధ్రప్రదేశ్కి పెట్టుబడులు రప్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. అత్యున్నత స్థాయి కలిగిన గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ లాంటి వారిని కలిసి ఏపీలో ఏర్పాటు చేయబోతున్న డేటా సెంటర్ గురించి, టెక్నాలజీ విస్తరణ గురించి చర్చించారు. లోకేష్ దూరదృష్టితో క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు, డీప్టెక్ వంటి అత్యంత కీలకమైన, భవిష్యత్తును మార్చే రంగాలలో పెట్టుబడులు తీసుకురావడానికి లోకేష్ శ్రమిస్తున్నారని అన్నారు. Celesta VC (వెంచర్ క్యాపిటల్) వంటి సంస్థలను ఒప్పించి, మన యువతకు రేపటి టెక్నాలజీని అందించడానికి పునాది వేశారు. Google, Intel, zoom, NVIDIA, OpenAI, Adobe వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరిపి ఆంధ్రప్రదేశ్లో కంపెనీలు స్థాపించాలని లోకేష్ కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీలోకి యువతకి 20 లక్షల ఉద్యోగాలు అందించేలా నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యాటనలో పాల్గొనడం, పర్యటన దిగ్విజయంగా జరగటం చాలా సంతోషంగా ఉందని మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు.

## భూ.... బకాసురుడు... బొల్లా..? బెదిరించి నా భూమి అక్రమించాడు... న్యాయం చేయండి

◆ న్యాయం చేయాలంటూ వినుకొండ తాహసిల్దార్కు ఫిర్యాదు చేసిన దళిత దివ్యాంగురాలు



వినుకొండ (చైతన్యరథం): "వినుకొండ పట్టణం కారంపూడి రోడ్డు చెక్క వాగు సమీపంలోని సర్వే నెంబర్ 309/1-3బీ రెండు ఎకరాల భూమిని నా తల్లి గాదైన బొప్పూడి మేరాయమ్మ 1962 లో కొనుగోలు చేశారు. ఆమె తదానంతరం వారసత్వ హక్కుగా నాకు లభించింది. అప్పటినుండి 2022 వరకు భూమి మా ఆధీనంలో ఉంది. అప్పటి వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మా భూమి ప్రక్కన నాలుగు ఎకరాలు కొనుగోలు చేసి అక్రమంగా అధికారం అడ్డుపెట్టుకొని మా రెండు ఎకరాలు కూడా తప్పుడు రికార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మా భూమిని ఆక్రమించడంపై అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును కలసి విన్నవించుకోగా పోలీసులతో బెదిరించారు. చేసేది ఏమీ లేక బలహీనులైన మేము ఇప్పుడు న్యాయ పోరాటం చేస్తున్నాను... నాకు న్యాయం చేయండి." అని దివ్యాంగురాలైన దళిత మహిళ బుధవారం స్థానిక తాహసిల్దార్కు ఫిర్యాదు చేశారు. ఇటీవల మా రెండు ఎకరాలతో పాటు నాలుగు ఎకరాలు మొత్తం కలిపి 6 ఎకరాల భూమిని బొల్లా బ్రహ్మనాయుడు విక్రయించగా సదరు కొనుగోలుదారులు భూమిని చదును చేస్తుండగా తాము అడ్డుకున్నామని, మా భూమిని మాకు ఇప్పటికైనా ప్రభుత్వం ఇప్పించాలని, తనవద్ద ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్తో న్యాయం చేయాలని కోరారు. బొల్లా బ్రహ్మనాయుడు ఆక్రమణ చెరలో ఉన్న మా భూమిని ఇప్పించాలని సదరు మహిళ కోరారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కేశినేని ఫౌండేషన్



విజయవాడ (చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వతంత్రతే కుటుంబం, సమాజం ,రాష్ట్ర అభివృద్ధికి పునాది. ఎస్.హెచ్.జి మహిళలు స్వయం సమృద్ధి వైపు ధైర్యంగా అడుగులు వేయాలి. ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను వినియోగించుకుని జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని కేశినేని ఫౌండేషన్ చైర్మన్, ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ ఆకాంక్షించారు. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో శిక్షణ తీసుకుంటున్న ఎన్టీఆర్ జిల్లా ఎస్.హెచ్.జికి చెందిన 61 మంది మహిళలను కేశినేని జానకి లక్ష్మీ బుధవారం కలిశారు. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో గత మూడు రోజులుగా ఎస్.హెచ్.జి మహిళలు పొందుతున్న శిక్షణ వివరాలను జానకీ లక్ష్మీ వారిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రజాసమస్యలపై తక్షణ చర్యలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి "కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు డివిజన్ల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు మహిళా గ్రీవెన్స్కు వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అరండల్పేట, నగరంపాలెం సీఐలకు సూచిస్తూ, గ్రీవెన్స్కు వచ్చిన సంబంధిత అర్జీలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బృందావన్ గార్డెన్స్, గెలాక్సీ బార్ రోడ్లలో విస్తరణ పనులు చేపడుతున్నప్పుడు ప్రజల ఆస్తులకు ఎక్కువ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 43వ వార్డు మెయిన్ డ్రైన్ విస్తరణ, వేళాంగిణీ నగర్ 1వ లైన్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, అలాగే 36వ డివిజన్లోని చాకలికుంటను ఆక్రమణల నుంచి రక్షించేందుకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సిటీ ప్లానర్ రాంబాబును ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# గంజాయి ముష్కరులపై ఉక్కుపాదం

## ఆర్డీటీ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): గతంలో చెప్పిన మాటకు కట్టుబడి ఆర్డీటీ కాలనీ అభివృద్ధి పనులకుతో శంకుస్థాపన చేశామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. 2 నెలల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. పెంచలయ్య గుర్తుగా ఉత్తర క్రియల రోజు 50 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. పెంచలయ్య కుటుంబానికి సీపీఎం పార్టీతో కలసి అన్నిరకాలుగా అండగా ఉంటామన్నారు. పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శించి, సంతాప సభలో పాల్గొన్నారు. గతంలో చెప్పిన మాట ప్రకారం ఆర్డీటీ కాలనీ అభివృద్ధికి 50 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తామని చెప్పా. చెప్పిన మాటకు కట్టుబడి 50 లక్షల రూపాయలు నిధులతో డ్రైన్‌లు, కల్వర్టులకు సీపీఎం పార్టీ నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. గంజాయి మూకలను ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. కలిసొచ్చే అన్నీ రాజకీయ పార్టీలను కలుపుకొని, పార్టీలకు అతీతంగా గంజాయి కి వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గంజాయికి వ్యతిరేకంగా రాష్ట్రమంతటా ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. గంజాయి మూకలకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. పై కార్యక్రమంలో సీపీఎం పార్టీ నేత మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు అరవ శ్రీనివాసులు, బీజేపీ నాయకులు యరబోలు రాజేష్, జనసేన నాయకులు గునుకుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారి సన్నిధిలో మంత్రాలయ పీఠాధిపతి

### స్వాగతం పలికిన టీటీడీ ఈవో సింఘాల్

మంత్రాలయం: కర్నూలు జిల్లా మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులు ఇచ్చారు. తొలుత తిరుమలకు చేరుకున్న పీఠాధిపతికి ఆలయ ఈవో అనిల్ సింఘాల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం తిరుమలలో ప్రత్యేక దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఆయన వెంట వచ్చిన సుమారు 1000 నుంచి 15000 మంది భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ ఈవోకు పీఠాధిపతి శాలువా, ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున శ్రీమఠం పీఠాధిపతికి శ్రీవారి శేషవస్త్రము, తీర్థప్రసాదాలను ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# కలంకారి కళలో సాక్షాత్కరించిన ఇతిహాసాలు



శ్రీకాళహస్తి, (చైతన్యరథం): హస్తకళలకు నిలయంగా శ్రీకాళహస్తి ఘన కీర్తిని పొందుతోంది. ఇక్కడి కళాకారులు జాతీయ స్థాయి అవార్డులతో కళకు మరింత ఖ్యాతిని తీసుకువస్తున్నారు. కేంద్ర జౌళిశాఖ, హస్తకళాభివ ృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన పోటీల్లో శ్రీకాళహస్తిలో పుట్టి పెరిగిన విజయలక్ష్మి అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం వెంకటగిరికి చెందిన జగన్నాథంను వివాహం చేసుకుని అక్కడే ఉంటున్నారు. ఈమె కుంచె నుంచి జాలువారిన సంపూర్ణ రామాయణం హస్తకళా చిత్రానికి భారత ప్రభుత్వం జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. ఢిల్లీలో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కలంకారీ కళలో విజయలక్ష్మి సోదరి మునిరత్నమ్మ 2008లో జాతీయ అవార్డును అందుకున్నారు. సోదరి ఎలాగైనా జాతీయ స్థాయి అవార్డును అందుకోవాలన్న పట్టుదలతో ఆమె చేత సంపూర్ణ రామాయణం కలంకారీ చిత్రానికి జీవం పోయించింది. అవార్డు అందుకునేలోపు అనారోగ్యానికి గురైన మునిరత్నమ్మ వీరి కుటుంబానికి దూరమయ్యారు. అక్క ఇచ్చిన స్ఫూర్తితోనే ఈ అవార్డును దక్కించుకోగల్గినట్లు ఆమె భావోద్వేగానికి గురయ్యారు. విజయలక్ష్మి తండ్రి మునిరెడ్డి కలంకారీ కళను నమ్ముకున్నారు. ఈ వస్త్రాలకు ఆదరణలేని సమయంలోనే తమిళనాడు, హైదరాబాదు, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి వ్యాపారం చేస్తూ, కుటుంబాన్ని పోషించారు. తండ్రి వారసత్వాన్ని కుమార్తెలతో పాటు కుమారుడు అదే రంగంలో తమకంటూ గుర్తింపును పొందారు. రామాయణ, మహాభారత, భాగవతాది ఇతిహాస ఘట్టాలకు కలంకారీ వస్త్రంపై చిత్రరూపంతో జీవం పోయడంతోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.

# ప్రగతిపథంలో పల్లె సీమలు

చిత్తూరు, (చైతన్యరథం): వైకాపా సర్కార్ పల్లెల ప్రగతి గాలికొదిలేసింది. ఆర్థిక సంఘ నిధులనూ దారి మళ్లించింది.. చివరకు గ్రామాల్లో బ్లీచింగ్ క్కూ చిల్లిగవ్వ లేని దుస్థితి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు గాడిలో పెట్టింది.. ఆర్థిక సంఘ నిధులు సమర్థంగా వినియోగిస్తూనే గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధికి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన(పీఎంఏజీవై) కింద ఇస్తున్న నిధులు గరిష' స్థాయిలో ఖర్చు చేస్తోంది.. తదనుగుణంగా పల్లె ప్రగతి పరుగిడుతోంది. 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల జనాభా ఉన్న గ్రామాల్లో పీఎం ఏజీవై నిధులు వెచ్చిస్తున్నారు. ఒక్కో పల్లెకు రూ. 20 లక్షలు కేటాయించారు. ఇవి చాలకుంటే పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, జడ్పీ నిధుల నుంచీ విడుదల చేస్తున్నారు. సీసీరోడ్లు. తాగునీటి పైప్లైన్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పంచాయతీ భవనాల నిర్మాణం, విద్యుదీపాలు, ఆర్వో ప్లాంట్లు, శ్మశానవాటికల ఏర్పాటు, పాఠశాల, అంగన్వాడీలకు ప్రహరీలు నిర్మిస్తున్నారు.



రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో అమరావతిలో భేటీ అయిన సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ని ముత్తుకూరు, కోడూరు గురుకుల పాఠశాలలతో పాటు అన్ని మండలాల్లోని వసతి గృహాలకు అదనపు భవనాల నిర్మాణం, మరమ్మతులు, వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

# వచ్చే నెలలో ప్రత్యేక దర్శనాలు రద్దు

తిరుమల, (చైతన్యరథం): వచ్చే ఏడాది జనవరిలో తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న పలు పర్వదినాల నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఆయా రోజుల్లో రద్దు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ప్రకటించింది. శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23న (కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం), 29న (వైకుంఠ ఏకాదశి ముందు రోజు), డిసెంబరు 30 నుంచి జనవరి 8 వరకు (వైకుంఠ ద్వార దర్శనాలు), జనవరి 25 (రథ సప్తమి) కారణంగా ఈ పర్వదినాల్లో ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్లు తితిదే ప్రకటనలో పేర్కొంది. పర్వదినాలకు ముందురోజు వీఐపీ దర్శనాలకు సంబంధించి ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసింది. ఈ విషయాలను ద ృష్టిలో ఉంచుకుని శ్రీవారి భక్తులు దేవస్థానం సిబ్బందికి సహకరించాలని కోరింది.



# ఆమంచర్లలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయండి

## మంత్రి టీజీని కోరిన టీడీపీ నేత కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): అమరావతిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం శాఖ మంత్రి టీజీ భరత్‌ను టీడీపీ నెల్లూరు రూరల్ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెస్ఎంఈ పార్క్ ను మంజూరు చేసినందుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆమంచర్లలో ఉన్న 500 ఎకరాలలో ఇండస్ట్రియల్ హబ్‌ను మంజూరు చేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించాలని కోరారు.

# దర్శి రహదారులకు మహర్దశ

దర్శి, (చైతన్యరథం): పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా దర్శి నియోజకవర్గానికి పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ నిధుల కింద దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కృషి వలన నియోజకవర్గంలో 10.17 కోట్ల రూపాయలతో 20.92కిలో మీటర్ల మేర పంచాయతీ రాజ్ రోడ్లు మంజూరయ్యాయి. మారెళ్ల బట్లపల్లి వయా నూజల్లపల్లి రోడ్డుకు రూ. 4.14కోట్లు, పెద్ద ఉల్లగళ్ళు సింగన్న పాలెం రోడ్డుకు రూ. 4.3 కోట్లు, దొనకొండ, గజ్జలకొండ వయా ఇండ్లచెరువు రోడ్డుకు రూ. 1.98 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.





# కడప ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్

### ఆర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి



కడప, (చైతన్యరథం): నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి వినతినీ స్వయంగా పరిశీలించిన మాధవి రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. తక్షణమే స్పందిస్తూ, ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందేలా అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రజలకు సంబంధించిన సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కారం కావాలని అధికారులకు స్పష్టంగా సూచించారు. అవసరమైన చోట ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలను పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# టీడీపీలోకి కౌన్సిలర్ గౌతమీ సోమశేఖర్

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, (చైతన్యరథం): ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సారథ్యంలో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం పార్టీలోకి చేరామని కళ్యాణదుర్గం మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ టీ గౌతమి సోమశేఖర్ తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవాలని కేవలం కుల రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకులకు బుద్ధి చెప్పాలనే ఉద్దేశ్యంతోనే తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు గౌతమి సోమశేఖర్ పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ టీ గౌతమిసోమశేఖంకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ అభివృద్ధికి సహకరించే ప్రతి ఒక్కరు తమ వెంట నడుస్తారని, కేవలం కుల రాజకీయాలతో తమ పదవులు కాపాడుకోవాలనే వారు కాదని అన్నారు. గత రెండు రోజులుగా మా కౌన్సిలర్లను సైతం కులం పేరు చెప్పి రాజకీయ లబ్ధికి వాడుకోవాలని చూసారని, మా నాయకులను కూడా వైసీపీ మండల మండల పార్టీ కన్వీనర్లు బెదిరింపులు చేస్తుండటం సోషల్ మీడియాలో చూస్తున్నామని ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని మండిపడ్డారు. అభివృద్ధి చేయడం తెలియక కులాలను అడ్డుపెట్టికుని వైసీపీ నాయకులు తమ ఉనికిని చాటుకుంటున్నారని ఇలాంటివి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా సహించరని, ఇప్పటికైనా మానుకోవాలని తెలిపారు.

## మంత్రి సవితను కలిసిన కార్యదర్శి

### సివిల్స్ ఉచిత కోచింగ్ ఫలితాలపై సమీక్ష

పెనుకొండ, (చైతన్యరథం): ఉచిత సివిల్స్ కోచింగ్ స్క్రీనింగ్ పరీక్ష ఫలితాలు విడుదల సందర్భంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి చాంబర్లో కలిసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, జేడీ తనూజా రాణి. ఉచిత సివిల్స్ కోచింగ్ నిర్వహణకు పలు సూచనలు చేసిన మంత్రి సవిత



# ఖనిజ నిక్షేపాల జమానా జమ్మలమడుగు



జమ్మలమడుగు, (చైతన్యరథం): జమ్మలమడుగు నియోజకవర్గంలో అపారమైన ఖనిజ సంపద నిక్షిప్తమై ఉంది. నాపరాయి(కడప స్లాబ్)ని గృహోపకరణాలకు, సున్నపు రాయి సిమెంట్ పరిశ్రమలకు ఉపయోగిస్తున్నారు. ఎర్రగుంట్ల మండలంలో మూడు, మైలవరం మండలంలో ఒకటి సిమెంటు పరిశ్రమ ఉన్నా. మరో నాలుగైదు పరిశ్రమలకు సరిపడా సున్నపు రాయి నిక్షేపాలు ఈ ప్రాంతంలో ఉండడం గమనార్హం. సద్వినియోగం చేసుకుంటే పరిశ్రమల ఏర్పాటుతో వేల మందికి ఉపాధి లభిస్తుంది.ఒక్క ఎర్రగుంట్ల ప్రాంతంలోనే సుమారు 150 వరకు నాపరాయి గనులున్నాయి. నిడిజివ్వి, కదిరేవారిపల్లె, చిలంకూరు తదితర ప్రాంతాల్లోనూ విస్తరించాయి. జమ్మలమడుగు ప్రాంతంలో లభించే నాపరాయికి తమిళనాడులో గిరాకీ ఎక్కువ. స్థానికంగా కడప బండలు అని పిలుచుకునే పాలిష్ చేసిన వాటిని ఆ రాష్ట్రంలోని సేలం, ఈరోడ్, చెన్నై, చెంగల్పట్టు, పుదుచ్చేరి ప్రాంతాలకు తరలిస్తుంటారు. పాలిష్ చేసిన బండలు ప్రతి రోజూ 10 నుంచి 20 లోడ్ల వరకు తరలి వెళ్తుంటాయి.తమిళనాడు తర్వాత నెల్లూరు జిల్లాకు ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. ఒక చదరపు అడుగు తమిళనాడులో రూ.30, మన ప్రాంతంలో అయితే రూ.20కు విక్రయిస్తున్నారు. ఇల్లు కట్టేందుకు, చప్పట, ప్రహరీ, పాలిష్ చేసిన వాటిని కిచెన్, అల్మారాలకు ఎక్కువగా వినియోగిస్తుంటారు. జమ్మలమడుగు మండలంలోని పెన్నా పరివాహక ప్రాంతంలో సున్నపురాయి నిక్షేపాలున్నాయి. లైమ్ స్టోన్ సుమారు మూడు వేల ఎకరాల్లో ఉన్నట్లు అంచనా.మైలవరంలోని గొల్లపల్లె, మాధవాపురం, నవాబుపేట, చిన్నకొమ్మెర్ల పెద్ద కొమ్మెర్ల. జి. ఉప్పలపాడు, పెద్దముడియం మండలం చిన్న పసుపుల తదితర గ్రామాల్లో మూడు వేల ఎకరాలకు పైగా నాపరాయి. సున్నపురాయి నిల్వలు ఉన్నట్లు గుర్తించారు.. ఇంతవరకు కేవలం పది శాతం మాత్రమే నాపరాయిని వెలికి తీసి ఉంటారని మైనింగ్ అధికారుల అంచనా.



# పుట్టపర్తి ఖ్యాతిని మరింత పెంచుదాం

### ఎమ్మెల్యే పల్లె సిందూర పిలుపు

పుట్టపర్తి, (చైతన్యరథం): సాయి ఆరామంలో మున్సిపాలిటీ పరిధిలోని ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డీఎస్పీ విజయ్ కుమార్, ఆర్డీఓ సువర్ణ తదితరులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తిలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఆటో డ్రైవర్లు ప్రతిఒక్కరు క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పుట్టపర్తి ఖ్యాతిని మరింత పెంచుదామని పిలుపునిచ్చారు.

### మంత్రి లోకేశ్ కృషితో

# మారుతున్న పాఠశాలల రూపురేఖలు

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్



అమరావతి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో తీసుకుంటున్న చైతన్యవంతమైన నిర?యాలు, అమలు చేస్తున్న విస్త ృత కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్ తరాల నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ప్రశంసించారు. నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలు నూతనోత్సాహంతో పునరుజ్జీవం పొందుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'మోడల్ స్కూల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కొత్త భవనాలు, శౌచాలయాలు, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయాలు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, ఫర్నిచర్, బెంచీలు, భద్రతా చర్యలు వంటి సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను సైతం కార్పొరేట్ స్థాయిలో అభివ ృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ మార్పులు కేవలం భవనాలు, మౌలిక సదుపాయాలలో మాత్రమే కాకుండా విద్యార్థుల ఆత్మవిశ్వాసం, విద్యపై వారి ఆసక్తిని కూడా పెంచుతున్నాయని అన్నారు. గత వైసీపీ పాలనలో 'నాడు, నేడు' పేరుతో నిధులను దుర్వినియోగం చేసి, తమకు అనుబంధమైన జేబు కంపెనీలకు టెండర్లు కేటాయించి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. పాఠశాలలకు రంగులు, ముగ్గులు వేసినంత మాత్రాన విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందా? అంటూ వైసీపీని ప్రశ్నించారు. జగన్ జమానాలో ప్రభుత్వ విద్యా ప్రమాణాలు పూర్తిగా అడుగంటిపోయాయని, నాయకత్వం ఎలా ఉండాలో లోకేశ్‌ను చూసి జగన్ నేర్చుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో ఇస్తున్న సలహాలతో లోకేశ్ డిజిటల్ ఎడ్యుకేషన్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ముందంజలో నిలబెట్టేందుకు తీసుకుంటున్న చర్యలు చారిత్రకమని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, డిజిటల్ లెర్నింగ్ మెటీరియల్ అందించడం ద్వారా గ్రామీణ విద్యార్థులు కూడా నగరాల పిల్లలతో సమానంగా చదివే అవకాశం కల్పించారని తెలిపారు. ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్, డిజిటల్ లైబ్రరీలు, ఆన్లైన్ ప్రోగ్రెస్ ట్రాకింగ్ సిస్టమ్, డిజిటల్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాములతో విద్యను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్కాలర్‌షిప్‌లు పెంపు, ఫీజుల రీయింబర్స్‌మెంట్ వేగవంతం వంటి చర్యలు వేలాది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో పారదర్శకత దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.




**అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలో ఇంద్రధనస్సు పేరుతో ముఖ్యమంత్రి 7 వరాలు ప్రకటించడంపై నంద్యాల కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ నారాయణస్వామిపాలాభిషేకం చేశారు.**

# కేంద్ర సంస్థల్లో చిక్కుకున్న రూ. లక్ష కోట్ల పొదుపు సొమ్ము




క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్టిన్' ఖాతాలో ఓపోస్టుపెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' ఉద్యమంలో

## మీ సొమ్ము మీ హక్కుతో దక్కించుకోవాలని ప్రధాని పిలుపు


పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.8వేల కోట్లు, డివిడెండ్లు రూ.8వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. "మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి.

ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయి" అని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు , బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ యువర్ రైట్ కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్బీఐ, సెబ్లో, ఐఆర్ డీఏఐ, పీఎస్ఆర్డీఏ, ఐఈపీఎస్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్బీఐ 'ఉద్గమ్', 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

## భాజపా చేతి సాయుధం ఈసీ

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అసహనం

కేంద్ర సమాచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి కీలకమైన సెంట్రల్ ప్యానళ్ల చీఫ్‌ల ఎంపికలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీతో విభేదించారు. పారదర్శక సంస్థలకు నియామకాలను ఖరారు చేయడానికి బుధవారం ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన ఉన్నత స్థాయి



సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత హోదాలో రాహుల్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం అత్యున్నత పదవులకు ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్లు పేర్కొన్నారు. లిఖితపూర్వక అసమ్మతి నోట్‌ను అందజేశారు. అయితే సెంట్రల్ ప్యానళ్ల చీఫ్‌ల వివరాలు వెల్లడించలేదు. మంగళవారం లోక్‌సభ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఈసీని భాజపా వాడుకుంటోందని ఆరోపించిన విషయం తెలిసిందే. తన ప్రసంగానికి సంబంధించిన వీడియోను రాహుల్ బుధవారం సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎన్నికల్లో అవకతవకలపై లోక్‌సభలో తాను కేంద్రాన్ని అడిగిన మూడు ప్రశ్నలకు సమాధానం ఒకటేనని పేర్కొన్నారు. అది ఓట్ల చోరీకి భాజపా ఎన్నికల కమిషన్‌ను సాధనంగా వాడుకోవడమేనని రాసుకొచ్చారు.

## సమగ్ర డేటాతో హాజరవ్వండి

### ఇండిగో సీఈవోకు డీజీసీఏ ఆదేశం




ఇండిగో విమాన కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయాలతో ఇటీవల లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సంస్థ సర్వీసుల్లో 10 శాతం కోత విధిస్తూ కేంద్రం ఇప్పటికే చర్యలు తీసుకుంది. ఈ క్రమంలోనే ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తమ ముందు హాజరుకావాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇటీవలి పరిణామాలకు సంబంధించిన పూర్తి డేటాతో ఈ నెల 11న డీజీసీఏ కార్యాలయానికి రావాలని ఓ ప్రకటనలో తెలిపింది. "ఇండిగో సీఈవో, సంబంధిత విభాగాల సీనియర్ అధికారులు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డీజీసీఏ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు కావాలి. ఇటీవలి అంతరాయాలకు సంబంధించిన సమగ్ర డేటా, అప్డేడేట్లు పూర్తి నివేదికతో రావాలి" అని డీజీసీఏ ఆదేశించింది. విమాన సర్వీసుల పునరుద్ధరణ, పైలట్లు, సిబ్బంది నియామకాల ప్రణాళిక పైలట్లు, క్యాబిన్ సిబ్బంది సంఖ్య వివరాలు, రద్దయిన విమానాల సంఖ్య రీఫండ్లు తదితర పూర్తి సమాచారాన్ని అందజేయాలని సూచించింది. ఇండిగో వ్యవహారంపై దర్యాప్తు కోసం డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలి అంతరాయాలకు దారితీసిన కారణాలను గుర్తించడంతోపాటు 'భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. కమిటీ నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ ఇప్పటికే వెల్లడించింది. డీజీసీఏ ఇప్పటికే ఓసారి ఇండిగో సీఈవోకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకుంది. కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు మరికొంత సమయం కావాలని విమానయాన సంస్థ కోరింది.

## దీపావళికి అంతర్జాతీయ గౌరవం

### ఎర్రకోట సమావేశంలో యునెస్కో ప్రకటన

భారతీయులు ఎంతగానో ఇష్టపడే ఈ దీపాల పండగకు అంతర్జాతీయంగా అరుదైన గౌరవం దక్కింది. యునెస్కో ఇన్‌స్క్రైబ్‌డ్ కల్చరల్ హెరిటేజ్ ఎర్రకోట వద్ద నిర్వహించిన సమావేశంలో యునెస్కో ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో భారత్‌కు చెందిన 15 అంశాలు యునెస్కో వారసత్వ గుర్తింపు పొందాయి. వీటిలో కుంభమేళా, కోల్కతా దుర్గాపూజ, గర్బా నృత్యం,యోగా, వేదపఠన సంప్రదాయం, రామాయణ గాధను ప్రదర్శించే రామ్‌లీల మొదలైనవి ఉన్నాయి. వీటిని రక్షించుకోవాల్సి ఉందని యునెస్కో ప్రతినిధులు వెల్లడించారు. యునెస్కో 20వ సదస్సు ఈనెల 13 వరకూ ఢిల్లీలోని ఎర్రకోటలో జరుగుతోంది. యునెస్కో ఇన్టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ సమావేశం భారత్లో జరగడం ఇదే తొలిసారి. యునెస్కో గుర్తింపు కోసం 80 దేశాలు 67 ప్రతిపాదనలు సమర్పించాయి. ఈ సదస్సులో పాల్గొనేందుకు వందల మంది ప్రతినిధులు వచ్చారు.

## పరుగుల రాణి.. నేల నెమలి!

### అమరావతిలో ప్రత్యక్షమైన అంతర్జాతీయ పక్షి

చారల తోక కలిగిన బార్ టెయిల్డ్ గాడ్విట్ (నేల నెమలి) పక్షి, మహారాష్ట్ర అమరావతిలో తొలిసారి కనిపించింది. వన్యప్రాణి ఫొటోగ్రాపర్ తుషార్ అంబేద్కర్, మరో ముగ్గురు పక్షి వీక్షకులు జిల్లాలోని బోర్ డ్యామ్ వద్ద దీన్ని గుర్తించారు. సైబీరియా, అలస్కా, ఉత్తర ఆసియా ప్రాంతాలకు చెందిన ఈ పక్షి విదర్భ పాంతంలో కనిపించడం ఇదే తొలిసారి. ఈ పక్షి ముక్కుతో మట్టిని తవ్వి కీటకాలను తింటుంది. అక్టోబర్, మార్చి మధ్య కాలంలో భారత్‌లోని తీర ప్రాంతాల్లో విహరించే ఈ వలస పక్షి 10 రోజుల వ్యవధిలో సుమారు 12 వేల కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.

# అవస్థల్లో ప్రయాణికులు.. ఆకాశంలో టికెట్ ధరలు!

## ఇండిగో సంక్షోభంపై కేంద్రాన్ని నిలదీసిన ఢిల్లీ హైకోర్టు



ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. అసలు ఈ సంక్షోభం ఎందుకు తలెత్తిందని కేంద్రాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇలాంటి సమయంలో విమాన టికెట్ ధరలు అమాంతం ఎందుకు పెరిగాయని అడిగింది. "ఒకవైపు సంక్షోభం కొనసాగుతుంటే. దాని నుంచి ప్రయోజనం పొందేందుకు ఇతర విమానయాన సంస్థలకు అనుమతి ఎలా లభించింది. టికెట్ ధర రూ. 40వేల వరకు ఎలా వెళ్లింది..? ఇదంతా ఎలా జరిగింది" అని కోర్టు ప్రశ్నించింది. ఇండిగో వందల సంఖ్యలో సర్వీసుల్ని రద్దు చేయడంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఆ ఎఫెక్ట్ ఇతర విమానయాన సంస్థల్లో టికెట్ ధరలు ఆకాశాన్నంటాయి. సాధారణ రోజులతో పోలిస్తే టికెట్ ధరలు దాదాపు రెండు, మూడు రెట్లు పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన ముంబయి-ఢిల్లీ మధ్య విమాన సర్వీసుల టికెట్ ధరలు అమాంతం పెరిగాయి. ఒక ఎకానమీ టికెట్కు రూ.35వేలు వసూలు చేసినట్లు ప్రయాణికులు వెల్లడించారు. సాధారణంగా మార్గంలో ప్రయాణించేందుకు చివరి నిమిషంలో బుక్ చేసినా.. విమానంలో. వెళ్లిరావడానికి రూ.20వేలు ఖర్చవుతాయని పేర్కొన్నారు. ఈ ధరల పెరుగుదలపై కేంద్రం పరిమితులు విధించింది. అయితే ఈ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమైందని హైకోర్టు పేర్కొంది. "ఇండిగో సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలను అభినందిస్తున్నాం. అయితే ఇక్కడ మా ప్రశ్న ఏంటంటే.. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. దీనికి ఎవరు కారణం..? ఇక్కడ ప్రయాణికులు చిక్కుకుపోవడంతో పాటు ఆర్థిక వ్యవస్థకు నష్టం జరిగింది. చిక్కుకుపోయిన ప్రయాణికుల కోసం ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఏంటి..!" అని న్యాయస్థానం ప్రశ్నించింది. దాంతో ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి ఆడిషనల్ సొలిసిటర్ జనరల్ కోర్టుకు వెల్లడించారు. ఆ సమాధానంతో న్యాయస్థానం సంతృప్తి చెందలేదు. "సంక్షోభం వచ్చాక మీరు ఆ చర్యలు తీసుకున్నారు. మా ప్రశ్న అదికాదు. అసలు ఆ సమస్య ఎందుకు వచ్చింది..? అప్పటివరకు మీరు ఏ చేస్తున్నారు..? అలాగే పైలట్లు ఎందుకు ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తుంది..? ఆ సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు..!" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇండిగో తగినంతమంది పైలట్లను నియమించుకోవాలని, ఎఫ్డీటీఎల్ నిబంధనలను పాటించాలని ఆదేశించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో 10 శాతం కోత విధిస్తున్నామని పౌర విమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. దీనివల్ల ఆ సంస్థ సర్వీసులను స్థిరీకరించవచ్చని, రద్దులను తగ్గించవచ్చని తెలిపారు. ఇది ఇండిగోకు భారీ ఎదురుదెబ్బ అవుతుందని తెలుస్తోంది. ఆ పదిశాతం ఆకాశస్పైస్ జెట్ మొత్తం వాటాకు సమానం కావడం గమనార్హం. ఇండిగో సంక్షోభంతో మార్కెట్లో ఏర్పడిన డిమాండును అందిపుచ్చుకొనేందుకు స్పైస్ జెట్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. దాంతో దాని శీతాకాల షెడ్యూల్లోకి అదనంగా 100 సర్వీసులు చేర్చనున్నట్లు ప్రకటించింది.

టారిఫ్‌లకు వ్యతిరేకంగా రూలింగ్ ఇస్తే..

# అమెరికా భద్రతకే ముప్పు

- సుప్రీం విచారణ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్య





అమెరికా దూకుడు టారిఫ్‌లపై ఆ దేశ సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో.. అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. పెన్సిల్వేనియాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. టారిఫ్‌లకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానివల్ల అమెరికా భద్రతకే ముప్పువాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సుంకాలను వ్యతిరేకిస్తూ కొందరు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేస్తుండడాన్ని విమర్శించారు. తాను విధించిన టారిఫ్‌ల ద్వారా వందల బిలియన్ డాలర్లు సృష్టించినట్లు చెప్పుకున్నారు. భవిష్యత్తులో తాను చేసే మరిన్ని అద్భుతాలను చూస్తారనీ వెల్లడించారు. తనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఏదైనా నిర్ణయం తీసుకుంటే అమెరికాకు ఆర్థిక రక్షణ లేకుండా పోతుందని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర దేశాలు తమ దేశం విషయంలో ఎలా అయితే ప్రవర్తిస్తున్నాయో.. తామూ అలాగే బదులు చెబుతామని.. ఆ విధంగా ప్రవర్తించవద్దని తమను ఎవరూ అడ్డుకోవద్దని వ్యాఖ్యానించారు. తమతో వాణిజ్య సంబంధాలు కొనసాగించే దేశాలపై సుంకాలు అమలు చేయడంవల్ల అమెరికా జాతీయ భద్రత మెరుగుపడిందన్నారు. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు రావడంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ విషయంపై విచారణ కొనసాగుతోంది.


# చైనా ప్రత్యామ్నాయ మార్కెట్ భారత్

- ఆ దేశంనుంచి అత్యుత్తమ ట్రేడ్ ఆఫర్లు
- అమెరికా వాణిజ్య ప్రతినిధి జెమీసన్ గ్రీర్

భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ చర్చల్లో భాగంగా తమకు భారత్‌నుంచి అత్యుత్తమ ట్రేడ్ ఆఫర్స్ అందాయని అమెరికా వాణిజ్య ప్రతినిధి జెమీసన్ గ్రీర్ వెల్లడించారు. భారత వ్యవసాయ మార్కెట్లోకి విస్తరించే దిశగా, అడ్డంకులను అధిగమించేలా చర్చలున్నాయన్నారు. ఈ మేరకు సెనెట్ కేటాయింపుల సబ్‌కమిటీ విచారణలో పేర్కొన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే తాము ఈ వాణిజ్య ఒప్పంద విషయంలో పురోగతి సాధిస్తున్నామన్నారు. ప్రస్తుతం అమెరికా వాణిజ్య ప్రతినిధుల బృందం న్యూఢిల్లీలో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. అలాగే అమెరికా వస్తువులకు చైనా మార్కెట్‌లో ఇబ్బందులు




ఎదురవుతోన్న సమయంలో ఇప్పుడు భారత్ ప్రత్యామ్నాయ మార్కెట్‌గా ఉంటుందని సూచించారు. దిల్లీలో జరుగుతోన్న చర్చలకు యూఎస్ తరపున డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విట్జర్ పాల్గొంటున్నారు. భారత ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అగ్రరాజ్య ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. అనంతరం సెప్టెంబరు 22న వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని బృందం అమెరికాకు వెళ్లింది. ఈ క్యాలెండర్ ఏడాదిలోనే అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఇటీవల వాణిజ్యశాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. అందులో భారత ఎగుమతిదారులకు లబ్ధి చేకూరేలా సుంకాల అంశాన్ని కూడా ప్రస్తావిస్తామని తెలిపారు. అలాగే టారిఫ్ సమస్య పరిష్కారానికి ఓసారి.. పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరోసారి చర్చలు జరుపుతామని చెప్పారు. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 191 బిలియన్ డాలర్లుగా ఉంది. 2030నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



## కారును గుద్దిన విమానం!

రోడ్డుపై ప్రయాణిస్తున్న కారును ఓ విమానం వెనక నుంచి ఢీకొన్న ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకొంది. సోమవారం రాత్రి బ్రెవర్డ్ కౌంటీ వద్ద ఇంటర్ స్టేట్-95 జాతీయరహదారిపై హఠాత్తుగా ఓ చిన్న విమానం నేలపై వాలిపోయింది. ఈ క్రమంలో అది వేగాన్ని అదుపు చేసుకోలేక ఎదురుగా ప్రయాణిస్తున్న కారును ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న మహిళ స్వల్ప గాయాలతో బయటపడింది. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో పైలట్, ప్రయాణికుడు ఉన్నట్లు అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు. వీరు సురక్షితంగా బయటపడినట్లు తెలిపారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగుకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## మా భూభాగం ఇవ్వం!

అలా ఇచ్చే హక్కు మాకు లేదు: జెలెన్ స్కీ



రష్యాకు తమ భూభాగాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అప్పగించబోమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ తేల్చిచెప్పారు. అలా అప్పగించేందుకు తమకు అధికారాలు లేవని కూడా స్పష్టం చేశారు. "మేం మా భూభాగాలను వదులుకోవాలని రష్యా ఒత్తిడి చేస్తోంది. కానీ మేంవాటిని వదులుకోబోం. పోరాటం కొనసాగిస్తాం. భూభాగాల అప్పగింత హక్కు మాకు లేదు. ఉక్రెయిన్ చట్టాలు, రాజ్యాంగం, అంతర్జాతీయ చట్టాల ప్రకారం చూసుకున్నా అంతే" అని జెలెన్ స్కీ సోమవారం రాత్రి మీడియా ప్రతినిధులతో వాట్సప్ చాట్‌లో పేర్కొన్నారు. మరోవైపు- శాంతి ప్రణాళికకు అంగీకారం తెలపాలంటూ అమెరికా నుంచి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో.. ఉక్రెయిన్‌కు అనుకూలంగా ఐరోపా దేశాల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలను జెలెన్స్కీ ముమ్మరం చేశారు. తాజాగా ఆయన పోప్ లియో-14తోనూ భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో సుడిగాలి పర్యటనలతో తీరికలేకుండా గడుపుతుండటంతో... జెలెన్ స్కీ సంప్రదాయ విధానాల్లో జరిగే విలేకర్ల సమావేశాలకు దాదాపు దూరంగా ఉంటున్నారు. విమాన ప్రయాణంలో ఉండగా మీడియా ప్రతినిధులతో వాట్సప్ చాట్ ద్వారా పలు వివరాలు పంచుకుంటున్నారు.

**ఉక్రెయిన్ సర్కారు సహకరించాలి: ట్రంప్**

ఉక్రెయిన్- రష్యా యుద్ధం ముగింపునకు తాము ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు అంగీకారం తెలపాలంటూ జెలెన్ స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి పెంచుతూనే ఉన్నారు. రష్యాకు భూభాగాలను అప్పగించేందుకు ఉక్రెయిన్ సమ్మతించాలని తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన సూచించారు. ప్రస్తుతం మాస్కోది పైచేయిగా ఉందని, కాబట్టి జెలెన్ స్కీ సర్కారు సహకరించాలని వ్యాఖ్యానించారు.

# నోబెల్ స్వీకరణకు మరియా గైర్హాజరు

- వెనెజువెలా రాజకీయ పరిస్థితులే కారణం
- పురస్కారాన్ని స్వీకరించనున్న మరియా కుమార్తె



ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. నేడు నార్వే రాజధాని ఓస్లోలో నోబెల్ పురస్కార ప్రదానోత్సవం జరుగుతోంది. అయితే కార్యక్రమానికి ముందు నార్వే రాజధాని ఓస్లోలో నిర్వహించే మీడియా సమావేశానికి శాంతి బహుమతి గ్రహీత మరియా కొరీనా గైర్హాజరయ్యారు. దీంతో నిర్వాహకులు మీడియా సమావేశాన్ని రద్దు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి కూడా ఆమె హాజరు కావట్లేదని నోబెల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బెర్గ్ హార్ప్‌వికెన్ వెల్లడించారు. మరియా తరపున ఆమె కుమార్తె నోబెల్ బహుమతిని స్వీకరించనున్నట్లు తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న ఆమె నోబెల్ బహుమతి స్వీకరించడానికి దేశందాటి బయటకు వెళ్తే పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని ఇప్పటికే వెనెజువెలా అటార్నీ జనరల్ వెల్లడించిన నేపథ్యంలో.. మరియా నోబెల్ ప్రదానోత్సవానికి గైర్హాజరయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నార్వే రాజధాని ఓస్లోలోని ఓస్లో సిటీ హాల్లో జరుగుతున్న నోబెల్ ప్రదానోత్సవ కార్యక్రమానికి మరియా కుటుంబసభ్యులు, వివిధ దేశాల ప్రముఖులు హాజరయ్యారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకుగాను మరియా కొరీనాకు నోబెల్ శాంతి పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు నార్వే కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతిమార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది నుంచి అజ్ఞాతంలోనే ఉంటున్నారని పేర్కొంది.

బెలారస్ బెలూన్లు..

# లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ?



బెలారస్ ప్రయోగిస్తున్న వాతావరణ బెలూన్లవల్ల లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ విధించాల్సి వచ్చింది. బెలారస్ ప్రయోగిస్తున్న బెలూన్లతో తరచూ లిథువేనియా గగనతల మార్గాల్లో సమస్యలు తలెత్తుతుండడంతో ఆ దేశ ప్రభుత్వం నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఇందులోభాగంగా పోలీసులు, భద్రతా బలగాలతోపాటు సైన్యం కూడా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుందని ఆ దేశాధ్యక్షుడు తెలిపారు. ఈ సమయంలో పార్లమెంట్ నుంచి వచ్చే అదనపు హక్కుల ద్వారా సైన్యం అనుమానాస్పద ప్రదేశాల్లో సోదాలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతుంది. పౌరులపై దీని ప్రభావం పరిమితంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇరుదేశాల సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లిథువేనియా అధ్యక్షుడు గిటానస్ ప్రకటించారు. బెలూన్లతో తమపై బెలారస్ చేస్తున్న హైబ్రిడ్ దాడిని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని ఇంగా రుగినియెక్ పేర్కొన్నారు. బెలూన్లపై ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారని.. వీటి వెనక ఉన్న కుట్ర త్వరలోనే బయటపడనుందని అంతర్గత మంత్రి వ్లాడిస్లావ్ కొండ్రాటోవిచ్ అన్నారు.

వాతావరణ పరిస్థితులు అంచనా వేసేందుకు బెలారస్ వెదర్ బెలూన్లను ప్రయోగిస్తోంది. అయితే అవి అదుపుతప్పి లిథువేనియాలో గగనతలంలోకి వెళ్లిపోతున్నాయి. దాంతో లిథువేనియాలో విమాన కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. బెలారస్‌లోని అటవీ ప్రాంతంవైపు నుంచి ఇటీవల అనేక బెలూన్లు దూసుకువస్తున్నాయని లిథువేనియా ప్రభుత్వం ఆరోపించింది. ఇది తమ ఆర్థిక వ్యవస్థ, వైమానిక భద్రతను లక్ష్యంగా చేస్తోన్న హైబ్రిడ్ దాడి అని లిథువేనియా విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలితే క్షమాపణలు చెప్పడానికి కూడా సిద్ధమేనని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో ఇప్పటికే స్పష్టం చేశారు.

# ఐపీఎల్ మినీ వేలానికి 350 మంది

- ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసిన బీసీసీఐ
- ఐపీఎల్‌లో మళ్లీ డికాక్ ఆడే అవకాశం



ముంబై: ఐపీఎల్ మినీ వేలం కోసం 350 మంది ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ సిద్ధం చేసింది. ఈ నెల 16న దుబాయ్‌లో ఈ వేలం జరగనుంది. మొత్తం 1390 మంది క్రికెటర్లు వేలం కోసం పేర్లు నమోదు చేసుకోగా.. 1005 మందికి తగ్గించిన బీసీసీఐ మరింతగా వడపోసి 350కి కుదించింది. వీరిలో 240 మంది భారతీయులు కాగా.. 110 మంది విదేశీ ఆటగాళ్లు. అయితే, రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుని వన్డేలు, టీ20లు ఆడుతున్న దక్షిణాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ క్వింటన్ డికాక్ పేరు కూడా వేలానికి రానుండడం విశేషం. తొలుత జాబితాలో అతడి పేరు లేకపోయినా.. ఓ ఫ్రాంచైజీ ఒత్తిడితో చేర్చినట్టు తెలుస్తోంది. డికాక్ కనీసధర రూ.కోటి కాగా.. 2021లో ఐపీఎల్ ఆడిన ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ పేరు రూ. 2 కోట్ల కేటగిరీలో ఉండడం అందరినీ ఆశ్చర్యపర్చింది. ఈ వేలంద్వారా ఖాళీగా ఉన్న 77 స్థానాలను భర్తీ చేయనుండగా.. అందులో 31 విదేశీ ప్లేయర్ల కోసం ఉద్దేశించినవి. కాగా, కనీస ధర రూ.2 కోట్ల కేటగిరీలో 40 మంది పేర్లు నమోదు చేసుకోగా.. కోల్‌కతా వదిలేసిన వెంకటేష్ అయ్యర్, రవి బిష్ణోయ్ మాత్రమే ఈ జాబితాలో ఉన్న భారత ప్లేయర్లు. కామెరూన్ గ్రీన్ భారీ ధర పలికే అవకాశం ఉంది. కాగా పృథ్వీ షా మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనుం డగా.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకట్టుకొంటున్న దేశవాళీ ప్లేయర్లు కునాల్ చందేలా, అశోక్ కుమార్‌పై ఫ్రాంచైజీలు ఆసక్తి ప్రదర్శించే అవకాశం ఉంది. లివింగ్ స్టోన్, జేమీ స్మిత్, అట్కిన్సన్, బెన్ డకెట్ ఇలా 21 మంది ఇంగ్లండ్ ఆటగాళ్లు వేలంలో పాల్గొన నున్నారు. మాథ్యూ షార్ట్, జోష్ ఇంగ్లిస్, నోకియా, ఎన్‌గిడి, షాయ్ హోప్, రోస్టన్ చేజ్, అల్జరీ జోసెఫ్, హసరంగ, రచిన్ రవీంద్ర లాంటి విదేశీ పేయర్లకు డిమాండ్ నెలకొనే అవకాశం ఉంది. వేలంలో పాల్గొనే ఫ్రాంచైజీల్లో అత్యధికంగా కోల్‌కతా రూ. 64.3 కోట్లు, చెన్నై రూ.43.4 కోట్లు, సన్‌రైజర్స్ రూ.25.5 కోట్ల పర్స్ కలిగి ఉన్నాయి.







## సచిన్ సెంచరీ కోసం..

## విరిగిన చెయ్యితో బ్యాటింగ్!

అది 1989-90 దేశీ క్రికెట్ సీజన్. ముంబై లోని వాంఖడే స్టేడియం వేదికగా ఇరానీ కప్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా-ఢిల్లీ జట్లు తలపడుతు న్నాయి. ఇండియా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సచిన్ సెంచరీకి చేరువలో ఉన్నాడు. ఇంతలో తొమ్మిదో వికెట్ పడింది. అప్పటికి బ్యాటింగ్‌కి రావాల్సిన టీమిండియా మాజీ క్రికెటర్ గురుశరణ్ సింగ్ గాయపడ్డాడు. అతడు బ్యాటింగ్ చేస్తేనే సచిన్ సెంచరీ చేయగలడు. సచిన్ శతకం కోసం గురుశరణ్ విరిగిన చేతితోనే బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమయ్యాడు. అతడి అసాధారణ సహకారంతో సచిన్ 103 పరుగులు చేశాడు. ఆఖరి వికెట్‌కు గురుశరణ్, సచిన్ కలిసి 36 పరుగులు భాగస్వా మ్యాన్ని నెలకొల్పాడు. ఆ మ్యాచ్ ద్వారానే టీమిండి యా సెలక్టర్ల దృష్టిని ఆకర్షించి జాతీయ జట్టు తరఫున అరంగేట్రానికి బాటలు వేసుకున్నాడు. తాజాగా ఈ విషయం గురించి సచిన్ గుర్తు చేసుకున్నాడు.

## టీమిండియాలోకి కమలిని, వైష్ణవిశర్మ





న్యూఢిల్లీ: యువ క్రికెటర్లు కమలిని, వైష్ణవి శర్మలకు టీమిండి యాలో స్థానం లభించింది. వచ్చే నెలలో శ్రీలంకతో జరిగే ఐదు టీ20ల సిరీస్‌కు మంగళవారం ప్రకటించిన భారత జట్టులో వీరికి చోటు దక్కింది.

జట్టు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, జెమీమా, షఫాలీ, హర్లీన్, అమన్‌జోత్, అరుంధతి రెడ్డి, క్రాంతి, రేణుక సింగ్, రిచా ఘోష్, కమలిని, శ్రీచరణి, వైష్?వి.

## చెస్ చాంపియన్ ప్రణీత్



హైదరాబాద్: రోమ్ సిటీ ఇంటర్నే షనల్ చెస్ ఫెస్టివల్ మాస్టర్స్ టైటిల్‌ను తెలుగు గ్రాండ్‌మాస్టర్ ప్రణీత్ కైవసం చేసుకున్నాడు. ఇటలీలోని రోమ్‌లో జరిగిన ఈ పోటీల్లో తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి ప్రణీత్ ఏడు విజయాలు, రెండు డ్రాలతో 8 పాయింట్లు సాధించి టాప్‌లో నిలిచాడు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ కోహ్లీ రెండో ప్లేస్



టాప్ ఫామ్‌లో ఉన్న కింగ్ కోహ్లీ మరో అద్భుతం చేశాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో ఏకంగా రెండో స్థానంలోకి దూసుకొచ్చాడు. రెండు ర్యాంకుల మేర తన స్థానాన్ని మెరుగుపరుచుకుని నెం.2గా నిలిచాడు. దీంతో అభిమానుల్లో ఆనందం ఉప్పొంగుతోంది. వన్డేల్లో ప్రస్తుత టాప్ బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ.. కోహ్లీ కంటే కేవలం 8 పాయింట్స్ ముందున్నాడు. ఇక కోహ్లీ ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే త్వరలో నెం.1 స్థానం పక్కా అంటూ అభిమానులు సంబరపడిపోతున్నారు. నెట్టింట కోహ్లీకి జైకొడుతున్నారు. కొద్ది నెలల క్రితం తన ఫామ్‌పై వ్యక్తమైన సందేహాలను పటాపంచలు చేస్తూ విరాట్ కోహ్లీ దక్షిణాఫ్రికా టోర్నీలో విజృంభించిన విషయం తెలిసిందే. రోహిత్‌తో కలిసి కోహ్లీ పరుగుల వరద పారించడంతో దక్షిణాఫ్రికాపై భారత్‌కు అద్భుత విజయం లభించింది. టెస్టుల్లో ఓటమితో నిరాశలో పడ్డ భారతీయ అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డే మ్యాచుల సిరీస్‌లో కోహ్లీ ఏకంగా 302 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. రాంచీలో జరిగిన మ్యాచ్‌లో 135 పరుగులు, గువా హాటీలో 102 పరుగులు, చివరగా వైజాగ్‌లో అర్ధ సెంచరీతో ప్రత్యర్థులపై సునామీలా విరుచుకుపడిన విషయం తెలిసిందే.

### తాజా ర్యాంకింగ్స్ ఇవీ

1. రోహిత్ శర్మ (భారత్) - 781 పాయింట్స్
2. విరాట్ కోహ్లీ (భారత్) - 773
3. డారిల్ మిచెల్ (న్యూజిలాండ్) - 766
4. ఇబ్రహీం జద్రాన్ (ఆఫ్ఘనిస్థాన్) - 764
5. శుభ్‌మన్ గిల్ (భారత్) - 723
6. బాబర్ ఆజమ్ (పాకిస్థాన్) - 722
7. హ్యారీ టెక్టర్ (ఐర్లాండ్) - 708
8. షాయ్ హోప్ (వెస్టిండీస్) - 701
9. చరిత్ అసలంక (శ్రీలంక) - 690
10. శ్రేయస్ అయ్యర్ (భారత్) - 679

**టాప్ - 5లో ముగ్గురు మనోళ్లే**

ప్రస్తుతం వన్డే ర్యాంకింగ్‌లో టాప్‌లో ఉన్న రోహిత్ ఈ సిరీస్‌లో 146 పరుగులు చేశాడు. కోహ్లీతో పోలిస్తే కాస్త దూకుడు తగ్గినా కూడా కొంతకాలంగా నిలకడ అయిన రన్ రేట్ సాధిస్తున్నందుకు రోహిత్ తన నెం.1 స్పాట్‌ను నిలబెట్టుకోగలిగాడు. ఇలా రో-కో టాప్ 2 స్థానాలను కైవసం చేసుకోవడంతో భారత క్రికెట్ అభిమానుల సంబరానికి అంతేలేకుండా పోయింది. పాత రోజులు తిరిగొచ్చాయంటూ తెగ మురిసిపో తున్నారు. మెడకు గాయం కారణంగా మరో స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ దక్షిణాఫ్రికా సిరీస్‌ను మిస్సయిన విషయం తెలిసిందే. అయినా వన్డేల్లో నిలకడగా ఆడే శుభ్‌మన్ గిల్ ఐదో ర్యాంక్‌లో ఉన్నాడు. దీంతో, ప్రస్తుతం టాప్-5 బ్యాట్స్‌మెన్‌లో ముగ్గురు భారతీయులే ఉండటంతో టీమిండియా డామినేషన్ కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

# భారత్ పర్యటనకు ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ

- 14 నుంచి మూడురోజులు
- పాల్గొననున్న నటులు, క్రికెటర్లు





కోల్‌కతా: భారత పర్యటనలో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ ఓ ఫ్యాషన్ షోలో పాల్గొననున్నాడు. స్వచ్ఛంద సంస్థ కోసం విరాళాల సేకరణలో భాగంగా ఆదివారం ముంబైలో ఈ ర్యాంప్ వాక్‌ను ఏర్పాటు చేసినట్టు ప్రమోటర్ దత్తా మంగళవారమిక్కడ తెలిపాడు. ముంబై లెగ్‌ను వాంఖడే స్టేడియంలో 14వ తేదీ సాయంత్రం 5 నుంచి షెడ్యూల్ చేశారు. 45 నిమిషాల పాటు సాగే ఫ్యాషన్ షోలో ఉరుగ్వే మాజీ స్ట్రయికర్ లూయిస్ సువారెజ్, అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ రోడ్రిగో డి పాల్‌తో కలిసి మెస్సీ ర్యాంప్ వాక్ చేయనున్నట్టు దత్తా చెప్పాడు. ప్రముఖ క్రికెటర్లు, మోడల్స్‌తో పాటు బాలీవుడ్ నటులు టైగర్, జాకీ ష్రాఫ్, జాన్ అబ్రహాం కూడా ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. అంతేకాకుండా స్పానిష్ మ్యూజిక్ షోలో కూడా సువారెజ్ భాగం కానున్నాడు. 2022 వరల్డ్‌కప్‌నకు సంబంధించిన మెస్సీ జ్ఞాపికలను వేలానికి ఉంచే చాన్సుంది.

**కోల్‌కతాలో 70 అడుగుల విగ్రహావిష్కరణ**

వాస్తవంగా మెస్సీ మూడురోజుల పర్యటన కోల్‌కతా నుంచి ఆరంభం కానుంది. శుక్రవారం అర్ధరాత్రి అతడు ఇక్కడకు చేరుకోనున్నాడు. శ్రీ భూమిలో ఏర్పాటు చేసిన 70 అడుగుల తన విగ్రహాన్ని మెస్సీ ఆవిష్కరించాల్సి ఉంది. కానీ, భద్రతాపరమైన కారణాల రీత్యా హోటల్ నుంచే వర్చువల్‌గా మెగా విగ్రహాన్ని మెస్సీ ఆవిష్కరించనున్నాడు. ఫైబర్ గ్లాస్‌తో నిర్మిస్తున్న ఈ విగ్రహం కోసం దాదాపు రెండు నెలలుగా కార్మికులు శ్రమిస్తున్నారు. శనివారం ఉదయం 9.30 నుంచి 10.30 వరకు అతిథుల మీట్ అండ్ గ్రీట్ జరగనుండగా.. అర్జెంటీనా-భారత్ ఫుడ్‌ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. తర్వాత మెస్సీ సాల్ట్ లేక్ స్టేడియం చేరుకోనున్నాడు. ఇక్కడ భారీ చిత్రాన్ని కూడా మెస్సీకి బహూకరించే అవకాశం ఉందని దత్తా చెప్పాడు. ఆ తర్వాత 2 గంటలకు హైదరాబాద్ పయన మవుతాడని తెలిపాడు. సౌత్ టూర్‌లో భాగంగా రాత్రి 7 గంటలకు ఉప్పల్‌లో జరిగే 'గోట్‌కప్'లో మెస్సీ పాల్గొననున్నాడు. 7-7 సెలబ్రిటీ మ్యాచ్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మెస్సీ ఆడనున్నాడు. మెస్సీ రాకను పురస్కరించుకొని సంగీత విభావరిని కూడా ఏర్పాటు చేశారు.

**ప్రధాని మోదీని కలుస్తారు**

టూర్ ముగింపులో భాగంగా సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మెస్సీ కలుసుకోనున్నాడు. మినెర్వా అకాడమీ యూత్ టీమ్‌ను కూడా లియోనెల్ సన్మానించనున్నాడు. 9 మంది సభ్యుల సెలబ్రిటీ మ్యాచ్‌లో కూడా పాల్గొనే చాన్సుంది.

# మొదలైంది.. తాండవం!

బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కించిన 'అఖండ 2' శుక్రవారం విడుదలకు సిద్ధమైంది. ప్రీమియర్స్‌తో గురువారం నుంచే తాండవం మొదలైన వాతావరణం కనిపిస్తోంది. అనివార్య కారణాలతో విడుదల వారం వాయిదా పడిన నేపథ్యంలో.. ప్రమోషన్స్ హీట్‌వేవ్‌ను మరింత పెంచేందుకు తాజాగా మరో టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. గూస్‌బంప్స్‌నిచ్చే షాట్స్‌తో టీజర్ కట్ చేయడంతో.. బాలయ్య సినిమా స్టామినాపై పెద్ద చర్చే మొదలైంది. ఇదిలావుంటే అఖండ-2 విడుదల నేపథ్యంలో సినిమా టికెట్ ధరల పెంపునకు సంబంధించి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మరోసారి ఉత్తర్వులిచ్చాయి. తొలుత ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేయగా.. తరువాత తెలంగాణ ప్రభుత్వం టికెట్ ధరల పెంపునకు అనుమతి నిచ్చింది. ఈనెల 11న ప్రీమియర్ షోకూ ప్రభుత్వాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. రెగ్యులర్ షోలకు సంబంధించి ఆన్‌లైన్‌లో బుకింగ్స్ కూడా ఓపెనయ్యాయి. ప్రీమియర్ షో బుకింగ్స్ గురువారం ఓపెన్ కానున్నాయి. టికెట్ ధరల వివరాలు తెలంగాణలో ఇలా ఉన్నాయి. సింగిల్ స్క్రీన్స్‌పై రూ.50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 (జీఎస్టీతో కలిపి) చొప్పున పెంచుకొనేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈనెల 12నుంచి 14 వరకూ ధరలు అమల్లో ఉంటాయి. డిసెంబరు 11న రాత్రి 8 గంటలకు ప్రీమియర్ షో, టికెట్ ధర: రూ.600 (జీఎస్టీతో కలిపి). పెంచిన ధరల ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వెళ్లనుంది.

ఇక ఏపీలో.. సింగిల్ స్క్రీన్స్‌పై రూ.75 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి). ఈనెల 12నుంచి పది రోజులపాటు పెంచిన ధరలు అమల్లో ఉంటాయి. డిసెంబరు 11న రాత్రి ప్రీమియర్ షో టికెట్ ధర: రూ.600 (జీఎస్టీతో కలిపి).




# అభిమానం భక్తిగా మారితే.. 'అన్నగారు వస్తారు'లా ఉంటుంది!



అభిమానం భక్తిగా మారితే ఎలా ఉంటుందో 'అన్నగారు వస్తారు' ప్రతిబింబిస్తుందని నటుడు కార్తి తెలిపారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని నలన్ కుమారస్వామి తెరకెక్కించారు. ఇది తెలుగులో డిసెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కార్తి మాట్లాడారు. "సినిమాలు, రాజకీయాల్లో ఎన్టీఆర్, ఎంజీఆర్ సూపర్ హీరోస్. వాళ్లు స్క్రీన్పై ఏది చేసినా మనం స్వీకరిస్తాం. వాళ్లు ప్రజల జీవితాల్ని మార్చారు. అలాంటి వారి జ్ఞాపకార్థంగా ఈ సినిమా తీసుకొస్తున్నాం" అని కార్తి పేర్కొన్నారు. సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్‌లేవని కార్తి పేర్కొన్నారు. "సినిమాను ఇలానే తీయాలనే రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్టు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్టు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయి" అని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్టు కార్తి తెలిపారు. "నేను అమెరికాలో మూడేళ్లు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైం ఉద్యోగం చేసి ఇక్కడికొచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తానని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి. సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు, కెరీర్ పాడైపోతుందనీ హెచ్చరించారు. కాని, నేను ఇండస్ట్రీకి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది" అని వెల్లడించారు కార్తి.

## జెట్లీ కోసం రంగంలోకి రియా

అందాల కిరీటం గెలిచి సినిమాల్లోకి అడుగుపెట్టి ప్రేక్షకులను అలరించిన వారెందరో. ఇప్పుడు మరో బ్యూటీ చిత్ర పరిశ్రమకు పరిచయమవుతోంది. తెలుగు సినిమాతోనే నట ప్రయాణం మొదలుపెట్టడం విశేషం. ఆమే.. రియా సింఘా. కమెడియన్ సత్య హీరోగా 'మత్తు వదలరా' ఫేమ్ రితేశ్ రాణా తెరకెక్కిస్తున్న 'జెట్లీ'లో హీరోయిన్‌గా నటిస్తోంది. రియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. యాక్షన్‌కు ప్రాధాన్యమున్న పాత్ర పోషిస్తున్నట్టు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. ఈ సినిమాలో శివానీ రాయ్‌గా సందడి చేయనుంది. గుజరాత్‌కు చెందిన రియా.. 18 ఏళ్ల వయసులోనే మిస్ యూనివర్స్ ఇండియా- 2024 టైటిల్ గెలుచుకుంది. అంతకుముందు ఏడాదిలో 'మిస్ టీన్ గుజరాత్', 'మిస్ టీన్ ఎర్త్' కిరీటాలు దక్కించుకుంది. మిస్ టీన్ గుజరాత్ గెలిచిన తొలి గుజరాతీ అమ్మాయి రియానే.. 'మిస్ యూనివర్స్-2024' టాప్ 30లో నిలిచింది. చిన్నతనం నుంచే చదువులో చురుగ్గా ఉండే ఆమె.. పాఠశాల దశనుంచే మోడలింగ్ చేస్తోంది. టెడెక్స్ స్పీకర్ కూడా. పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో రియా డిగ్రీ చేసింది.





## నా చిన్నప్పటినుంచీ ఆయన్ని అలాగే చూస్తున్నా

నాగార్జునను తాను ఎన్నో ఏళ్లుగా గమనిస్తున్నానని ఆయన వయసులో ఏమాత్రం తేడా రాలేదని విజయ్ సేతుపతి అన్నారు. తాజాగా జియో హాట్‌స్టార్ నిర్వహించిన 'సౌత్ అన్‌బాండ్' కార్యక్రమంలో నాగార్జున, మోహన్‌లాల్, విజయ్ సేతుపతి సందడి చేశారు. ఆ వేదికపై విజయ్ సేతుపతి మాట్లాడుతూ నాగార్జునపై సరదా కామెంట్స్ చేశారు. "నా చిన్నప్పుడు నాగార్జున ఎలా ఉన్నారో, ఇప్పటికీ అలానేఉన్నారు. ఆయనకు వయసు ఎందుకు పెరగడం లేదో నాకు అర్థంకావట్లేదు. 'యాంటీ ఏజింగ్‌పై పరిశోధనలు చేసేవారు ఆయన్ని తీసుకెళ్లి కొన్ని రోజులు పరీక్షించాలి. ఆయన జుట్టు కూడా అప్పటి నుంచి ఇప్పటి వరకూ అలానే ఉంది. ఎనర్జీ కూడా ఏమాత్రం తగ్గలేదు. నాకు మనవళ్లు పుట్టి వాళ్లు పెద్దవాళ్లు అయినా కూడా నాగార్జున మాత్రం ఇలానే ఉంటారు" అని సరదాగా అన్నారు. ఇక తాను బిగ్‌బాస్‌కు వ్యాఖ్యాతగా వ్యవహరించడంపై విజయ్ సేతుపతి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలకు వ్యాఖ్యతగా ఉండడం చాలా సులభమన్నారు. అలాగే ప్రజలు ఎప్పుడు, ఎలా ప్రవర్తిస్తారో తెలుసుకొనే అవకాశం వచ్చిందన్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి తమిళ బిగ్‌బాస్ సీజన్ 8కు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే.

## జనవరి 1కి.. సైక్ సిద్దార్థ

బాలకృష్ణ బోయపాటి కాంబోలో తెరకెక్కిన అఖండ-2 విడుదల తేదీ ఖరారవ్వడంతో.. చిన్న సినిమాలన్నీ దారి మార్చుకుంటున్నాయి. డిసెంబర్ 5న విడుదల కావాల్సిన పాన్ ఇండియా ప్రాజెక్టు.. అనివార్య కారణాల వల్ల డిసెంబర్ 12న పోస్ట్‌పోన్ అయిన విషయం తెలిసిందే. దీంతో.. ఆ డేట్‌లో రావాల్సిన చాలా చిన్న సినిమాలు అఖండకు దారిచ్చేసి.. కొత్త తేదీలను ప్రకటించుకుంటున్నాయి. ఆ తేదీకి రావాల్సిన మరికొన్ని సినిమాలు వాయిదా పడ్డాయి. ఇప్పటికే 'మోగ్లీ' ఒకరోజు వెనక్కి (డిసెంబర్ 13) వెళ్లగా.. తాజాగా శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న 'సైక్ సిద్దార్థ కూడా విడుదల తేదీని మార్చుకుంది. జనవరి 1న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు టీమ్ వెల్లడించింది. ఈ విషయాన్ని రానాతో ఉన్న ఓ ఫన్నీ వీడియోను నందు పోస్టు చేస్తూ.. పంచుకున్నారు.

## వెంకీ, త్రివిక్రమ్‌ల 'ఆదర్శ కుటుంబం'

త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా ఓ మూవీ రూపొందుతున్న సంగతి తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్ రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం 47' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ నేడు ఈ టైటిల్న్ అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ నేటినుంచి ప్రారంభమైనట్టు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్టు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్ లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్ అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం-3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.



## రవితేజ.. బ్యూటిఫుల్ మెలోడీ

'ఖిలాడి'లో కలిసి నటించిన రవితేజ, డింపుల్ హయాతి మరోసారి జోడీగా కనిపించనున్నారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న కొత్త చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిశోర్ తిరుమల దర్శకుడు. సినిమా 2026 సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రచారాన్ని వేగవంతం చేసింది. తాజాగా 'అద్దంముందు' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను విడుదల చేసింది. చంద్రబోస్ రాసిన గీతాన్ని శ్రేయా ఘోషల్, కపిల్ కపిలన్ పాడారు. బీమ్స్ సంగీతం అందించారు. ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్.

